

చైతన్యరథం

# CONGRATULATIONS
# CM SIR





స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేతల్లో
చూపిన దార్శనికుడు...
22నెలల్లో 20 లక్షల కోట్ల పెట్టుబడుల
వరద పారించిన విజనరీ లీడర్...
భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని
గూగుల్, ఏఎంఎన్ఎస్ వంటి బడా
సంస్థలను ఆకర్షించిన బ్రాండ్ ఏపీ...
దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో
నాలుగో వంతు (25.3%) రాష్ట్రానికి
రప్పించిన  డైనమిక్ చీఫ్ మినిస్టర్...
ఆంధ్రప్రదేశ్ ను పరిశ్రమదారులకు
స్వర్గధామంగా మార్చిన పాలనాదక్షుడు...
ప్రజల ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు...
నేడు ముంబయిలో ఎకనమిక్ టైమ్స్ వారి
ప్రతిష్టాత్మక  బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ -
2025  అవార్డు  అందుకుంటున్న
సందర్భంగా మా శుభాభినందనలు...

## తెలుగుదేశం పార్టీ కుటుంబం

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# సాగుకు భద్రత..
# అధిక ఆదాయమే లక్ష్యం

- ఏడాదంతా పొలం పచ్చగా ఉండాలి -రైతన్న పంట పండాలి
- ఎల్‌నినో ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు -పీఎండీఎస్ అమలు
- 50 లక్షల ఎకరాల్లో హార్టీకల్చర్ సాగుకు యాక్షన్ ప్లాన్
- హెక్టారుకు తగిన సగటు యూరియా వినియోగం
- ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు
- 250 ఎకరాల్లో కోకో సిటీ -ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- వ్యవసాయం, అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## గొడ్డలిపార్టీ అరాచకాలను
## ప్రజల్లోకి తీసుకెళ్లండి

క్లస్టర్ ఇన్‌ఛార్జి శిక్షణ తరగతుల్లో చంద్రబాబు
కిల్లర్ పార్టీతో అప్రమత్తంగా ఉండాలని పిలుపు



3

## సింగపూర్ మోడల్‌పై ఏపీ దృష్టి

- పర్యావరణం, నీటి నిర్వహణ, సాంకేతికత...
- ప్రపంచస్థాయి విధానాలపై మంత్రుల బృందం అధ్యయనం
- అమరావతి అభివృద్ధికి అంతర్జాతీయ అనుభవాల అన్వయం
- కృష్ణాతీరం అభివృద్ధికి మెరీనా బ్యారేజ్ మోడల్ పరిశీలన

4



## గొడ్డలి రాజకీయాలే
## జగన్ నైజం!



- సొంత మనుషుల్నే మింగేసే "రాక్షస" క్రీడ వైసీపీది
- పార్టీకోసం శ్రమించిన పెద్ద దస్తగిరినే అడ్డుతొలగించుకున్నారు
- వివేకా హత్యను 'గుండెపోటు'గా చిత్రించారు
- దస్తగిరి హత్యను 'గంజాయి' గొడవగా మార్చేశారు
- విచారణకు ముందే సాక్షిలో విష కథనాలు అందుకే..
- రూ.500కోట్ల విలువైన ఆస్తుల లావాదేవీలు..
- విలువైన దస్తావేజులే హత్యకు కారణం కాదా?
- న్యాయం చేయమని దస్తగిరి భార్య వేడుకుంటుంటే..
- పార్టీకి క్లీన్ చిట్ ఇచ్చిందంటూ వైసీపీ తప్పుడు ప్రచారం
- మైనార్టీ ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ధ్వజం

5

## పాలనా సంస్కర్తకు ప్రతిష్ఠాత్మక అవార్డు

- ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించనున్న సీఎం
- రేపు ముంబయికి సీఎం చంద్రబాబునాయుడు

- వివరాలు 2 లో..



## పల్లె సీమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

- గ్రామాలు అభివృద్ధి చెందితేనే సమాజం బాగుంటుంది
- జాతీయస్థాయిలో గుండుమలకు అవార్డు శుభపరిమాణం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

- వివరాలు 10 లో..



## విద్యుత్ సంస్కరణలతో అభివృద్ధి కేంద్రంగా ఏపీ

- సంప్రదాయ విద్యుత్ స్థానంలో సోలార్ వినియోగం పెరగాలి
- పీఎం సూర్యఘర్‌ను విజయవంతం చేద్దాం
- వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు
- సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

- వివరాలు 10 లో..



## సేవాస్ఫూర్తికే ఆదర్శం జస్టిస్ ఠాకూర్

హైకోర్టు చీఫ్ జస్టిస్ లిసా గిల్ ప్రసంశ

- వివరాలు 9 లో..



## ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే హక్కు సభ్యులకు ఉంది

- జయమంగళ వెంకటరమణ రాజీనామాను తిరస్కరించడం పూర్తిగా అప్రజాస్వామికం
- ఎవరి ప్రయోజనాల కోసం సభ్యుల రాజీనామాలను తిరస్కరిస్తున్నారో చైర్మన్ చెప్పాలి
- చైర్మన్ తిరస్కరణలోనే సహేతుక లేదు: ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ధ్వజం

- వివరాలు 7 లో..



# సాగుకు భద్రత..

# అధిక ఆదాయమే లక్ష్యం

- ఏడాదంతా పొలం పచ్చగా ఉండాలి -రైతన్న పంట పండాలి
- ఎల్‌నినో ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు -పీఎండీఎస్ అమలు
- 50 లక్షల ఎకరాల్లో హార్టీకల్చర్ సాగుకు యాక్షన్ ప్లాన్
- హెక్టారుకు తగిన సగటు యూరియా వినియోగం
- ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు
- 250 ఎకరాల్లో కోకో సిటీ - ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- వ్యవసాయం, అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా... రైతులకు భద్రత, అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటల్ని సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని... ఏది లాభదాయకమో దాని గురించి వివరించి చెప్పాలని సీఎం అన్నారు. అలాగే 365 రోజులు పంటలు పండించేలా చూడాలని, భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు వివిధ రకాల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రైతులు ప్రకృతి సాగు కింద చేసే ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విక్రయించేలా చర్యలు చేపట్టాలని, దీంతో ఆయా ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని అధికారులతో సీఎం చెప్పారు. రాష్ట్రంలో గతేడాది రబీలో హెక్టారుకు యూరియా వినియోగం తగ్గడం శుభపరిణామమని అన్నారు. రైతు బజార్ల నుంచి డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని, దీని కోసం ఏదైనా ఏజెన్సీ సేవలు వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా చేసేందుకు క్లస్టర్ల వారీగా అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రపంచంలోనే తొలిసారిగా కోకో పంటకు సంబంధించి 'కోకో సిటీ' ఏర్పాటు చేస్తున్నామని... కోకో సిటీ ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు. 250 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేసేందుకు సరైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని ఆదేశించారు.

### ఏపీ మష్రూమ్ మిషన్ 2026-31

అరకు ఏజెన్సీలో కుంకుమ పువ్వు సాగును మరింత విస్తరించేలా, మంచి నాణ్యమైన దిగుబడులు వచ్చేలా అధ్యయనం జరపాలన్నారు. ఏపీ మష్రూమ్ మిషన్ 2026-2031 కింద ఏడాదికి లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అనంతపురంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న ఆపిల్ పండ్లు రుచికరంగా ఉన్నాయని, వాతావరణం కూడా అనుకూలించిందని అధికారులు చెప్పగా, మరింత విస్తీర్ణంలో సాగు జరిపేలా అక్కడ వాతావరణాన్ని అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే అవకాడో, అంజీర్, పనస, జామ, మిరియాల సాగును పెంచేలా దృష్టి పెట్టాలని నిర్దేశించారు. అంజీర్‌వంటి పండ్లను డ్రైఫ్రూట్‌గా మార్చి వాటి విలువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. బీపీఎల్‌కు దిగువన ఉన్న రైతు కుటుంబాలకు అనుబంధంగా డెయిరీ, లైవ్ స్టాక్ ద్వారా అదనపు ఆదాయం పొందేలా సహకారం అందిచాల్సి ఉందని సీఎం అన్నారు. దీనికి ప్రభుత్వంనుంచి సాయం అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

### 8 లక్షలు దాటిన ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు

రాష్ట్రమంతా క్రాప్ సర్వే చేస్తున్నామని... సాగవుతున్న పంటలు, అక్కడ జలవనరుల వివరాలు నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఫార్మర్ యాప్‌తో రాష్ట్రంలో రైతులు, భూ విస్తీర్ణం, భూసార పరీక్షలు, యూరియా-పురుగుమందులు-విత్తనాల వినియోగం వివరాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు వంటి సమాచారం అంతా యాప్‌లో పొందుపరిచామని అధికారులు వివరించారు. ఆ ఏరియాలో భూగర్భ జలాలు, సమీప జలవనరుల వివరాలు ఉంటాయని, ఏ పంటలు రైతులు వేసుకుంటారనే దానిబట్టి అక్కడ వాతావరణ సమాచారం, యూరియా, విత్తనాలు అవసరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు ఇప్పటివరకు 8 లక్షల మంది రైతులు చేసుకున్నారని అధికారులు వివరించగా, రిజిస్ట్రేషన్‌తో పాటు దానిని ఎంతమంది రైతులు వినియోగించి లబ్ది పొందుతున్నారనేది ముఖ్యమని సీఎం అన్నారు. రైతన్నా మీకోసం ఫేజ్ 1లో 48.73 లక్షల కుటుంబాలు, ఫేజ్ 2లో 46.21 లక్షల రైతు కుటుంబాలకు పంచ సూత్రాలపై అవగాహన కల్పించామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు.

### ఏపీపై ఎల్‌నినో ఎఫెక్ట్- ముందస్తు చర్యలు

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలతో సగటు వర్షపాతం తక్కువగా, 92 శాతమే నమోదు కావొచ్చని అధికారులు అంచనాలు వివరించారు. ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని వర్షాధారిత ప్రాంతాలపై తీవ్రంగా పడే అవకాశం ఉందని, ముఖ్యంగా అనంతపురం, సత్యసాయి, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో వానలు తగ్గొచ్చన్నారు. ఇది పప్పుధాన్యాలు, నూనెగింజలు, నీటి ఆధారిత ఉద్యాన పంటలపై ప్రభావం చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో నివారణ చర్యల్లో భాగంగా పీఎండీఎస్ (ప్రీ-మాన్‌సూన్ డ్రై సూయింగ్) విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షాలకు ముందే విత్తనాలు వేసే పీఎండీఎస్ విధానంతో రైతులకు అధిక దిగుబడి రావడంతోపాటు ఖర్చు, ఎరువులు, నీటి వనరులు వినియోగం తగ్గుతుందన్నారు. దీంతో ఎకరాకు రూ.5,000 నుంచి రూ.7,000 వరకు రైతులు అదనపు ఆదాయం పొందుతారని చెప్పారు. ఈ ఏడాది 20 లక్షల ఎకరాల్లో దీనిని అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు. దీనిని వీబీ జీ రామ్ జీతో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలన్నారు.

### అన్ని గ్రామాల్లో ప్రకృతి సాగుకు ప్రణాళికలు

2025-26లో 4,116 గ్రామ పంచాయతీల్లో 17.74 లక్షల రైతులు 9.26 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు చేశారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అయితే 2026-27లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమంత్రి భారీగా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ఏడాది మొత్తం 13,300 గ్రామ పంచాయతీలకూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని... 25 లక్షల రైతులు, 11 లక్షల హెక్టార్లలో సాగు చేసేలా చూడాలన్నారు.

### ఆర్ఎస్కే ఇంటిలిజెన్స్ హబ్ డ్యాష్ బోర్డ్

రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాల పనితీరును, వ్యవసాయ రంగ సమాచారాన్ని పర్యవేక్షించేలా రూపొందించిన ఆర్ఎస్కే ఇంటిలిజెన్స్ హబ్ డ్యాష్ బోర్డ్ గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది ముఖ్యంగా రైతులకు సేవలను మెరుగుపరచడమే కాకుండా, విత్తనాలు-ఎరువుల సరఫరా, పంటల వివరాలను, ఇ క్రాంపింగ్, పంటల బీమా తదితర వివరాలను డిజిటల్‌గా ట్రాక్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రైతులు తమ ఆర్డర్లు, స్టాక్ వివరాలను లైవ్ డ్యాష్‌బోర్డ్‌లో చూసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ డ్యాష్ బోర్డులో కచ్చితమైన సమాచారం రియల్ టైమ్‌లో అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

# పాలనా సంస్కర్తకు ప్రతిష్ఠాత్మక అవార్డు

- ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించనున్న సీఎం
- రేపు ముంబయికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకోనున్నారు. ముంబయిలో శనివారం సాయంత్రం జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం అమరావతినుంచి బయల్దేరి వెళ్లనున్నారు. శనివారం మధ్యాహ్నం 12.50 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీసునుంచి బయలుదేరి వెళ్తారు. 2.40 గంటలకు ముంబై విమానాశ్రయం చేరుకుంటారు. అనంతరం సాయంత్రం 5.25 గంటలకు జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. రాత్రి 9.30 వరకు ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే అవార్డుల కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 9.50 గంటలకు ముంబైనుంచి తిరుగు ప్రయాణం అవుతారు.

### విప్లవాత్మక విధానాల అమలుకు దక్కిన గుర్తింపు

నేడు సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల వరకూ జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకోనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా దిగ్గజ పారిశ్రామిక దిగ్గజాల సమక్షంలో ఎకనమిక్ టైమ్స్ సంస్థ ఈ అవార్డును ముఖ్యమంత్రికి ప్రదానం చేయనుంది. ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులాంటి విప్లవాత్మక విధానాలు అమలుకుగాను ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డుకు సీఎం చంద్రబాబును ఎంపిక చేసింది. గతంలో అరుణ్ జైట్లీ, పీయూష్ గోయల్, నితీష్ కుమార్, అశ్వినీ వైష్ణవ్, జై శంకర్ తదితర ప్రముఖులకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది.

### సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి పెట్టుబడులు


రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, పారిశ్రామిక విధానాల్లో విప్లవాత్మక మార్పులు-పారిశ్రామిక అనుకూల పాలసీలు తీసుకురావడంలో చంద్రబాబు పోషిస్తున్న పాత్రను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ కొనియాడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ఏపీకి రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు రావడంలో విజయవంతం కావడం, పారిశ్రామిక అనుమతుల ప్రక్రియను సరళతరం చేస్తూ అమలు చేస్తున్న సంస్కరణలు, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషికిగాను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన అనుభవంతోపాటు, ప్రస్తుతం అమరావతి, విశాఖపట్నంవంటి నగరాలను ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు.



# గొడ్డలిపార్టీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## క్లస్టర్ ఇన్‌ఛార్జి శిక్షణ తరగతుల్లో చంద్రబాబు - కిల్లర్ పార్టీతో అప్రమత్తంగా ఉండాలని పిలుపు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలను నిత్యం ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి శిక్షణా తరగతులకు చంద్రబాబు హాజరయ్యారు. సమకాలీన రాజకీయాలపై అవగాహన కల్పించారు. వైకాపా చేస్తున్న అరాచకాలను వివరించారు. రాజకీయాల్లో నేరగాళ్లతో పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కిల్లర్ పార్టీతో అందరూ జాగ్రత్తగా ఉండాలని.. పెద్దదస్తగిరి హత్య, అనంతబాబు బరితెగింపు అంశాలను సీఎం ప్రస్తావించారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించిన ముఖ్యమంత్రి.. పార్టీ సిద్ధాంతాలు, పార్టీ సంస్థాగత బలోపేతం... ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై ఇంటరాక్ట్ అయ్యారు. ప్రతీ కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతామని... క్యాడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరించిన సీఎం చంద్రబాబు, ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి వచ్చిందనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలన్నారు. కాఫీ కబుర్లు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "అవకాశాలను ఉపయోగించుకుని కార్యకర్తలు నాయకులుగా ఎదగాలి. ప్రజలకు మంచి చేస్తే ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం. 2019లో వైసీపీ గెలిచింది... రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కివెళ్లింది. నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. రాజకీయాలను దాటి... సామాన్య ప్రజల్ని నాటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసింది. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తు చేయాలి. మనం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడంతోపాటు... కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం పడే కష్టాన్ని ప్రజలకు తెలియచేయాలి. టీడీపీలో కార్యకర్తలే అధినేతలు... రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ కూడా కార్యకర్తలను అంతే గౌరవిస్తుంది. కిల్లర్ పార్టీతో అందరూ జాగ్రత్తగా ఉండాలి. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలి. రోడ్ల మీదకు వస్తారు... రెచ్చగొడతారు... రప్పా రప్పా అంటారు... ప్రజలను ఇబ్బందులు పెడతారు... చర్యలు తీసుకుంటే రాజకీయమంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్తారు. కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపేస్తారు... కానీ తన కారు కింద పడిపోయిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. కడపలో సొంత పార్టీ కార్యకర్తనే హత్య చేశారు. కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి కలిసి ప్రభుత్వ భూముల్ని దోపిడీ చేశారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే కార్యకర్తను చంపేశారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని నేరం మనపై నెట్టేస్తారు. నా జీవితంలో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ఇది నాకు కొత్తగానే ఉంది. ఎన్నిలయ్యేదాకా వివేకా హత్యను వాడుకున్నారు. అధికారంలోకి వచ్చాక న్యాయం చేయండని సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా ఉండమని ఆమెను బెదిరించారు. ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా.? సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను గొడ్డలి పార్టీ ఎమ్మెల్సీ హత్య చేశాడు. కోర్టులో సాక్ష్యం చెప్పినవారిని బెదిరించారు. గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు వివరిస్తూనే ఉండాలి" అని సీఎం చంద్రబాబు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.











చైతన్యరథం




సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.





# సింగపూర్ మోడల్‌పై ఏపీ దృష్టి

- పర్యావరణం, నీటి నిర్వహణ, సాంకేతికత...
- ప్రపంచస్థాయి విధానాలపై మంత్రుల బృందం అధ్యయనం
- అమరావతి అభివృద్ధికి అంతర్జాతీయ అనుభవాల అన్వయం
- కృష్ణాతీరం అభివృద్ధికి మెరీనా బ్యారేజ్ మోడల్ పరిశీలన

సింగపూర్/ అమరావతి (చైతన్య రథం): ఏపీని సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో సింగపూర్‌లో పర్యటిస్తున్న మంత్రుల బృందం శిక్షణ కార్యక్రమం నాల్గవరోజూ కీలకంగా సాగింది. ప్రపంచంలో అత్యుత్తమ నగర పాలన, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, సాంకేతిక వినియోగంవంటి రంగాల్లో సింగపూర్ సాధించిన విజయాలను లోతుగా అధ్యయనం చేస్తూ, వాటిని రాష్ట్రంలో అమలుచేసే మార్గాలను మంత్రులు పరిశీలిస్తున్నారు. సింగపూర్ ప్రభుత్వ విధానాలపై పీఎంవో మాజీ మంత్రి మిస్టర్ లిమ్ స్వీ సే మంత్రుల బృందానికి సమగ్రంగా వివరించారు. దేశ ప్రయోజనాలను ప్రధానంగా ఉంచుకుంటూనే సమాజంలోని ప్రతివర్గాన్ని భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగే 'నేషన్ ఫస్ట్ నుంచి వియ్ ఫస్ట్" దృక్పథం సింగపూర్ అభివృద్ధికి పునాది అయిందని వివరించారు. ప్రజలు, ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగాలు సమన్వయంతో పనిచేయడం ద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందని, దీర్ఘకాలిక



ప్రణాళికలు, పారదర్శక పరిపాలన, నిబద్ధత మరియు నిజాయితీవంటి విలువలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాయని వివరించారు.

### ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, సమర్థమైన గవర్నెన్స్‌కు మోడల్

నియోజకవర్గస్థాయిలో ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే వ్యవస్థలు, స్థానిక సమస్యలను ముందుగానే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకునే విధానాలు సింగపూర్‌లో ఎలా అమలవుతున్నాయో మంత్రులు విశ్లేషించారు. ఈ విధానాలు ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కూడా ఇలాంటి వ్యవస్థలను బలోపేతం చేస్తే ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందని మంత్రులు అభిప్రాయపడ్డారు.

### మెరీనా బ్యారేజ్ సందర్శన, నీటి నిర్వహణలో ప్రపంచానికి ఆదర్శం

సింగపూర్ పర్యటనలో భాగంగా మంత్రుల బృందం ప్రముఖ మెరీనా బ్యారేజ్‌ను సందర్శించింది. తాగునీటి సరఫరా, వరద నియంత్రణ, పర్యాటక అభివృద్ధి ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ రూపొందించిన ఈ ప్రాజెక్ట్ సింగపూర్ నీటి నిర్వహణలో కీలక భాగంగా నిలిచింది. ఈ సందర్భంగా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌కు చెందిన 'ఎన్‌యుఎస్ సిటీస్' డైరెక్టర్ ఖూ టెంగ్ చై, పర్యావరణ అనుకూల విధానాల ద్వారా సింగపూర్ నీటి సమస్యలను ఎలా అధిగమించిందో వివరించారు. గ్రీన్ రూఫ్ సాంకేతికత, పర్యావరణానికి అనుకూలమైన నిర్మాణాలు, ఆధునిక నగర ప్రణాళికలు సింగపూర్‌ను ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెట్టాయని మంత్రులు గమనించారు. మెరీనా బ్యారేజ్ పరిసరాలు, మెరీనా బే సాండ్స్‌వంటి నిర్మాణాల వీక్షణ స్థలంగా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పడుతున్నట్లు గుర్తించారు.

### అమరావతి అభివృద్ధికి సింగపూర్ మోడల్, కృష్ణా నదితీరంపై కొత్త ఆలోచనలు

సింగపూర్‌లో చూసిన అభివృద్ధి నమూనాలను కృష్ణా నదితీరం, అమరావతి రాజధాని ప్రాంతాల్లో అమలు చేసే అవకాశాలపై మంత్రులు చర్చించారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూనే నీటి వనరులను సమర్థంగా వినియోగించడం, వరద నియంత్రణ చర్యలు, ప్రజలకు వినోదం మరియు జీవన ప్రమాణాలు పెంచే విధానాలను అమలు చేయాలనే దిశగా ఆలోచనలు కొనసాగుతున్నాయి. ఈ పర్యటన ద్వారా పొందిన అనుభవాలు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని మంత్రులు భావిస్తున్నారు. సింగపూర్ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం ప్రపంచ స్థాయి పరిపాలన, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ మరియు నగర అభివృద్ధి రంగాల్లో విలువైన అనుభవాన్ని సొంతం చేసుకుంటోంది. ఈ అనుభవాలను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ఈ పర్యటన స్పష్టం చేస్తోంది. ఈ శిక్షణ మరియు అధ్యయన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బి.సి. జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.




చైతన్యరథం

# గొడ్డలి రాజకీయాలే జగన్ నైజం!

- సొంత మనుషుల్నే మింగేసే "రాక్షస" క్రీడ వైసీపీది
- పార్టీకోసం శ్రమించిన పెద్ద దస్తగిరినే అడ్డుతొలగించుకున్నారు
- వివేకా హత్యను 'గుండెపోటు'గా చిత్రించారు
- దస్తగిరి హత్యను 'గంజాయి' గొడవగా మార్చేశారు
- విచారణకు ముందే సాక్షిలో విష కథనాలు అందుకే..
- రూ.500 కోట్ల విలువైన ఆస్తుల లావాదేవీలు..
- విలువైన దస్తావేజులే హత్యకు కారణం కాదా?
- న్యాయం చేయమని దస్తగిరి భార్య వేడుకుంటుంటే..
- పార్టీకి క్లీన్ చిట్ ఇచ్చిందంటూ వైసీపీ తప్పుడు ప్రచారం
- మైనార్టీ ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ధ్వజం



మంగళగిరి (చైతన్య రథం): 'వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య కేవలం వ్యక్తి హత్య కాదు. ఇది వైసీపీ అనుసరిస్తున్న హత్యా రాజకీయాలకు పరాకాష్ట' అని మైనార్టీ ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ విమర్శించారు. పార్టీకోసం పనిచేసిన వ్యక్తిని, తమ అక్రమాలకు సహకరించిన వ్యక్తినే ప్రాణాలుతీసే స్థాయికి రాక్షస రాజకీయం వెళ్ళిందంటే రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏంటని మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "పెద్ద దస్తగిరి హత్య జరిగిన మరుసటి రోజే (ఏప్రిల్ 7) వైసీపీ పాంప్లెట్ సాక్షి పత్రికలో 'గంజాయి ముఠా దారుణ హత్య' అని బ్యానర్ వేశారు. అసలు పోలీసు విచారణ జరగకముందే, నిజానిజాలు తెలియకముందే దీన్ని గంజాయి ముఠా గొడవగా చిత్రీకరించడం వెనుక ఉన్న కుట్ర ఏంటి? ఆనాడు వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపితే, 'గుండెపోటు' అని రాసి ప్రజలను తప్పుదారి పట్టించారు. చంద్రబాబు చేతికి గొడ్డలి ఇచ్చి నారాసుర రక్తచరిత్ర అని చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు అదే పద్ధతిలో పెద్ద దస్తగిరి హత్యను 'డ్రగ్స్ ముఠా' గొడవగా మార్చి అసలు హంతకులను కాపాడాలని చూస్తున్నారు. ఈ హత్యలో ప్రధాన నిందితుడిగా ఉన్న నిత్యానంద రెడ్డి (కడప మాజీ డిప్యూటీ మేయర్), దస్తగిరి శవం దగ్గర కన్నీళ్లు పెట్టుకోవడం చూస్తుంటే ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చు అనిపిస్తుంది. ఆనాడు వివేకా మరణం తర్వాత అవినాష్ రెడ్డి చేసిన నటననే ఇది గుర్తు చేస్తోంది. హత్య చేసిన వారే నివాళులు అర్పించడం, కన్నీళ్లు కార్చడం వీరి కుటుంబ సంప్రదాయంగా మారింది. పోలీసుల ప్రాథమిక విచారణలోనే ఇది గంజాయి ముఠా గొడవ కాదు, కేవలం భూవివాదాల్లో వైసీపీ ముఠాల మధ్య జరిగిన అంతర్గత హత్య అని తేలింది. దస్తగిరి ఇంట్లో దొరికిన 150కి పైగా దస్తావేజులు, సుమారు రూ.500 కోట్ల విలువైన ఆస్తుల లావాదేవీలే ఆయన ప్రాణాలు తీశాయి" అని పేర్కొన్నారు.

మైనార్టీ ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ.. "రప్పా రప్పా ఆడిస్తాం.. గంగమ్మ జాతరలో పొట్టేళ్లను బలిచ్చినట్టు బలిస్తాం" అని వైఎస్ఆర్సీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగానే హత్యలు జరుగుతున్నాయి. అధికారం ఉన్నా లేకపోయినా వీరి హంతక ప్రవృత్తి మారదు. పార్టీ కోసం రక్తం ధారపోసిన వ్యక్తినే బలి తీసుకున్న వీరు, సామాన్య ప్రజల మాన ప్రాణాలను ఏ రకంగా రక్షిస్తారు? పోలీసు విచారణ పూర్తికాకముందే, సాక్షి పత్రికలో ఇది "గంజాయి ముఠా గొడవ" అని బ్యానర్ వార్తలు రాయడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం హంతకులను కాపాడటమే. వివేకా కేసులో 'గుండెపోటు' అని ఎలాగైతే అబద్ధం ప్రచారం చేశారో, ఇప్పుడు 'గంజాయి మత్తు' అని దస్తగిరి హత్యను తప్పుదారి పట్టిస్తున్నారు. రైతులకు నీరందించే ఖజ కెనాల్ ప్రభుత్వ భూములను (సర్వే నెం. 492) అక్రమంగా వెంచర్లు చేసి అమ్మడంలో దస్తగిరి ప్రధాన పాత్ర పోషించారు. ఆ వెంచర్లలోనే మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తన కోసం విలాసవంతమైన భవనాన్ని నిర్మించుకున్నారంటే, వీరి భూదందాలు ఏ స్థాయిలో సాగాయో అర్థమవుతోంది. వైఎస్ఆర్సీపీ నైజం ఏంటో ఈ ఉదాంతంతో మరోసారి రుజువైంది. తమకు అడ్డం వస్తే సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డిని కూడా వదలని వీరు, పార్టీ కార్యకర్తలను, నేతలను బలి తీసుకోరా? అధికారం, ధనం కోసం సొంత పార్టీ వారినే చంపేసే ఈ 'మర్డర్ పాలిటిక్స్' రాష్ట్రానికి ప్రమాదకరం.

పెద్ద దస్తగిరి భార్య వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలోనే ప్రెస్ మీట్ పెట్టి, కన్నీరు మున్నీరుగా విలపిస్తూ "మాకు న్యాయం చేయండి, నిందితులను శిక్షించండి" అని వేడుకున్నారు. కానీ, ఆ పార్టీ సోషల్ మీడియా ముఠా మాత్రం ఆమె పార్టీకి 'క్లీన్ చిట్' ఇచ్చిందని అబద్ధపు ప్రచారం చేస్తోంది. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఒక మహిళ మాటలను తమ రాజకీయ స్వార్థం కోసం వక్రీకరించడం వీరి దిగజారుడుతనానికి నిదర్శనం. ఈ కేసులో అందరూ దొరికారు కానీ, ప్రధాన నిందితుడైన కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి మాత్రం ఇంకా పరారీలోనే ఉన్నారు. వందలాది కోట్ల రూపాయల ఆస్తుల వ్యవహారంలో అడ్డు వస్తున్నాడనే కారణంతోనే దస్తగిరిని పక్కా ప్లాన్ ప్రకారం హతమార్చారని స్పష్టమవుతోంది. నిందితుడు పరారీలో ఉన్నాడంటేనే దీని వెనుక ఎంతటి పెద్ద తలకాయల హస్తం ఉందో అర్థం చేసుకోవచ్చు. గత ఐదు ఏళ్ల అరాచక పాలనను చూసి ప్రజలు వారిని 11 స్థానాలకే పరిమితం చేసి మూలన కూర్చోబెట్టారు. అయినా సరే, వీరి నైజం అస్సలు మారలేదు. ప్రజల ఆస్తులను కైవసం చేసుకోవడం, భూకబ్జాలు చేయడం. అడ్డు వస్తే సొంత పార్టీ నాయకులనే హతమార్చడం. శాంతి భద్రతలను అపహాస్యం చేస్తూ అత్యాచారాలకు, దౌర్జన్యాలకు పాల్పడటం. సొంత పార్టీ కోసం రక్తం చెమట ధారపోసిన నాయకులనే చంపేసే ప్రవృత్తి ఉన్న వైఎస్ఆర్సీపీ, రేపు ప్రజల మాన ప్రాణాలను, ఆస్తులను ఏ రకంగా రక్షించగలుగుతుంది? అధికారం ఉన్నా లేకపోయినా వీరి హంతక రాజకీయాల పరంపర కొనసాగుతూనే ఉంది. సామాన్య ప్రజలు వీరి అరాచక విధానాలను గమనించాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే వైఎస్ఆర్సీపీ నైజం ఏంటో మరోసారి స్పష్టమవుతోంది. ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం పార్టీని, ఎన్డీయే కూటమిని, చివరకు ప్రజలను కూడా భయపెట్టాలని చూడటం వీరి దుష్ట విధానానికి నిదర్శనం. "మళ్ళీ వస్తాం.. రప్పా రప్పా ఆడిస్తాం.. గంగమ్మ జాతరలో పొట్టేళ్లను బలిచ్చినట్టు నరుకుతాం" అంటూ వీరు చేస్తున్న వ్యాఖ్యలు వింటుంటే, ప్రజాస్వామ్యం మీద వీరికి ఎంత గౌరవం ఉందో అర్థమవుతోంది. దస్తగిరి ఎవరి కోసం పనిచేశాడు? ఎవరి కోసం భూకబ్జాలు చేసి, అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించి పెట్టాడు? ఎవరి కోసం తన జీవితాన్ని పణంగా పెట్టాడు? తన నాయకుల కోసమే కదా. అలాంటి వ్యక్తిని, తమ అక్రమాలకు అడ్డు వస్తున్నాడని ఈలోకం నుండి పంపించేశారంటే.. ఇక సామాన్య ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఈ వైఎస్ఆర్సీపీ ఇచ్చే గ్యారెంటీ ఏంటి? ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి. రాష్ట్రం శాంతియుతంగా ఉండాలి, ప్రతి ఒక్కరి మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ ఉండాలి అంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ఈ రౌడీయిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో లాగి పడేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రాణాలతో ఆడుకునే ఇటువంటి శక్తులకు స్వస్తి పలకడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోంది. రాబోయే రోజుల్లో ఇటువంటి శక్తులు ఎక్కడా ఎదగకుండా, చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకున్నాం. దౌర్జన్యమే ఊపిరిగా బతికే పార్టీలకు కాలం చెల్లింది. అరాచక శక్తులను చట్టం తన పని తాను చేసుకోని పోతుంది. రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని షరీఫ్ స్పష్టం చేశారు.

# క్షేత్రస్థాయికి పథకాలు

- ఆ బాధ్యత పంచాయితీరాజ్ వ్యవస్థదే
- పల్లెలను తీర్చిదిద్దగలిగేది పంచాయితీ సిబ్బందే
- పంచాయతీరాజ్ దినోత్సవంలో మంత్రి కొల్లు




మచిలీపట్నం (చైతన్య రథం): పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమైనదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పథకాలు క్షేత్రస్థాయిలో అన్ని విధాల సక్రమంగా అమలయ్యేందుకు అందరూ సహకారం అందించాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నగరం లోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి కొల్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో 1993లో పంచాయతీరాజ్ చట్టం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా వ్యవస్థని ఏర్పాటు చేసుకొని 1994 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. ఈ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీల్లో చక్కటి ఫలితాలు చూపించిన వారికి అవార్డు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అవార్డులు వచ్చిన వారందరినీ మనస్పూర్తిగా అభినందించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకురావడానికి ఒక కార్యక్రమాన్ని తయారు చేసుకుని, ఇవాళ బడ్జెట్లో కూడా నిధులు కేటాయింపు చేశామన్నారు. ఆదినుంచీ ముఖ్యమంత్రికి పంచాయతీ వ్యవస్థమీద ప్రత్యేకమైన శ్రద్ధఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ బడ్జెట్లో 22,942కోట్ల రూపాయలు 2026-27 సంవత్సరానికి కేటాయించారన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ కూడా మనం తీసుకొచ్చామని, దేశంలోనే అత్యధికంగా రోడ్లు వేసిన ఘనత ఆనాడు చంద్రబాబు నాయుడుదన్నారు. గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా నారా లోకేష్ సైతం వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి, మళ్ళీ పెయింట్ వేయించి, ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెయింటెనెన్స్ చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామాల్లో ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ప్రజలు మొట్టమొదట ప్రశ్నించేది అక్కడ పనిచేస్తున్నటువంటి పంచాయతీరాజ్ సిబ్బందిని అని గ్రహించి, అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. వాస్తవానికి వేరే పనులున్నా.. పంచాయతీరాజ్ దినోత్సవ ప్రాధాన్యత రీత్యా మీతో భాగస్వామినయ్యానని మంత్రి కొల్లు స్పష్టం చేశారు. 2019-24లో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఉద్యోగులూ ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం – ఏ సమస్య ఉన్నా పరిష్కారం చేయడానికి ముందుంటుందన్నారు. ఆంధ్రరాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణలో దూసుకుపోతోందని, భారతకు వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం ఒక్క ఆంధ్ర రాష్ట్రమే సాధించిందంటే.. ఒక విజనరీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వుంటే ఎలాంటి అభివృద్ధి సాధించవచ్చో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రానికి వస్తోన్న పెట్టుబడులతో యువతకు మరిన్నిఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి కొల్లు వివరించారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇది సాధిస్తే ప్రజల జీవన స్థితిగతులు పూర్తిగా మారిపోతాయన్నారు. ప్రభుత్వ పాలసీలు, తీసుకొచ్చినటువంటి సవరణలతోనే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.4000 కోట్లు మంజూరయ్యాయని, కృష్ణా జిల్లాను ప్రత్యేక దృష్టితో చూడాలని సీఎం, డిప్యూటీ సీఎంలను కోరామన్నారు. దీంతో ఉప్పునీటి బెడద తగ్గుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ.. రెండేళ్ల కృషితో జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలు ప్రస్తుతం స్వచ్ఛ పంచాయతీలుగా కనిపిస్తున్నాయన్నారు. ఉద్యోగులందరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం చేపట్టే అన్నికార్యక్రమాల్లో కృష్ణాజిల్లాను అగ్రస్థానంలో నిలుపుతున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖలో విశేష ప్రతిభ చూపిన ఉద్యోగులకు మంత్రి కొల్లు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, ఇన్చార్జి డిపిఓ జె అరుణ, డివిల్పిఓలు రజావుల్లా, సంపత్‌కుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, పలువురు ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# ఏపీ ఆస్పత్రుల్లో ఏఐ వైద్యం!

## చంద్రబాబు విజన్‌తో దేశానికి ఆదర్శంగా 'పైలెట్ ప్రాజెక్టు'

ఆరోగ్యరంగంలో సాంకేతికతను సమర్థంగా ప్రయోగిస్తే.. అనారోగ్యాన్ని ఎంత దూరం తరిమేయొచ్చో ఏపీ సర్కారు నిరూపిస్తోంది. దేశానికి ఆదర్శంగానూ నిలుస్తోంది. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఏఐ ఆధారిత వైద్యసేవలు కేవలం ప్రాజెక్టే కాదు.. ప్రజారోగ్యానికి కొత్త గమనాన్ని చూపే సాంకేతిక విప్లవం!

**సాంకేతిక పరుగులో దేశానికే టార్చ్‌బేరర్‌లా నిలుస్తోన్న ఏపీలో - తాజాగా ఆస్పత్రుల్లోకి 'కృత్రిమ మేథ' సేవలు దూసుకొచ్చాయి. ఆధునిక వైద్య సేవకు సాంకేతిక శక్తి ముఖ్య చోదకమవుతుందన్న సారథి చంద్రబాబు విజన్ -పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అనారోగ్యంతో భారమైన గుండెలకు బైట్ల వైద్యాన్ని అందించే 'కృత్రిమ మేథ'ను ఏపీ సర్కార్ అందుబాటులోకి తెచ్చింది. స్టెతస్కోప్ లేదు. తెల్ల కోటు లేదు - అయినా అనారోగ్యపు అలికిడిని పసిగట్టే అల్గారిథమ్ ఆంధ్ర దవాఖానాల్లో అందుబాటు లోకి రావడం... దేశానికి ఆదర్శమే. వేల మైళ్ల దూరపు నిపుణుడి అనుభవాన్ని ఒక స్క్రీన్‌లో ఒదిగించిన ఈ వ్యవస్థ -బతుకుమీద బెంగగా మారిన ప్రతి క్షణానికీ - ఒక ఆశావాదమైన సమాధానం!**



వైద్యరంగంలో దేశంలోనే తొలిసారి భారీస్థాయిలో ఏఐ సేవలను అమలుచేస్తూ.. అనుభవంలోకి తేవడం సాధారణ విషయం కాదు. అందుకు ముఖ్య చోదకం -సీఎం చంద్రబాబు దూరదృష్టి. సాంకేతికతపై ఆయనకున్న అపార నమ్మకం. భవిష్యత్ వైద్యం సాంకేతికతతో ముడిపడి ఉంటుందని ముందుగానే అంచనా వేసిన నాయకత్వం. అదే -శక్తి ప్రాజెక్టు శ్రీకారమైంది. రాష్ట్రంలోని 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ-సేవలను ప్రారంభించడం ద్వారా పేదలకూ అత్యాధునిక వైద్యం అందుబాటులోకి రావడం గొప్ప ముందడుగు. సాధారణంగా పెద్ద నగరాలు, ప్రయివేట్ ఆసుపత్రులకు మాత్రమే పరిమితమయ్యే సదుపాయాలు ఇప్పుడు గ్రామీణ ప్రజలకు చేరడం ఆరోగ్య సమానత్వానికి సంకేతం. ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడ్‌టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ఈ ప్రాజెక్ట్‌కు బలమైన పునాది వేసింది. దేశవ్యాప్తంగా 297 స్టార్టప్‌లు దరఖాస్తు చేయగా, కఠినమైన మూడు దశల పరిశీలన తర్వాత 18 ఉత్తమ సంస్థలను ఎంపిక చేయడం ద్వారా నాణ్యతకు ప్రాధాన్యమిచ్చారు. ఈ సంస్థలు డయాగ్నోస్టిక్ టూల్స్‌నుంచి టెలిమెడిసిన్ వరకు విభిన్నరంగాల్లో సేవలు అందిస్తూ వైద్యరంగాన్ని ఆధునికీకరిస్తున్నాయి.



### వేగం, సమర్థతతో ఆరోగ్య సేవల్లో విప్లవం

ఈ పథకం ప్రభావం ఇప్పుడిప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం 37 రోజుల్లోనే 12,677 మంది రోగులకు సేవలు అందించడం చిన్న విషయం కాదు. వైద్యసేవల్లో వేగం, సమర్థత ఎంతగా పెరిగిందో ఇది చూపిస్తుంది. ముఖ్యంగా ఏఐ ద్వారా డాక్టర్లు 2,100మంది రోగులతో నేరుగా సంభాషించడం ద్వారా సుమారు 70శాతం సమయం ఆదా కావడం ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించే కీలక అంశం. ఇంకా ముఖ్యంగా, టిబి, కాటరాక్ట్, సర్వైకల్ క్యాన్సర్, నవజాత శిశువుల శ్వాస సమస్యలువంటి తీవ్రమైన వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడగలగడం ఈ సాంకేతికతయొక్క అసలు శక్తి. ముందస్తు నిర్ధారణ ద్వారా చికిత్స సులభమవుతుంది, ఖర్చు తగ్గుతుంది, ప్రాణాలు నిలుస్తాయి. విశాఖపట్నం, అనంతపురం, గుంటూరు, కర్నూలు, కాకినాడ, విజయవాడ, తిరుపతివంటి ప్రధాన ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులో ఉండటంవల్ల గ్రామీణ-పట్టణ అంతరాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇది కేవలం ఆరోగ్య సేవల విస్తరణ కాదు.. సమాన అవకాశాల నిర్మాణం. స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ఆవిష్కరణలకు కూడా బలమైన మద్దతు ఇస్తోంది. ఉత్తమ సంస్థలకు నగదు బహుమతులు, వర్క్ ఆర్డర్లు ఇవ్వడం ద్వారా కొత్త ఆలోచనలకు అవకాశాలు కల్పించడం దీర్ఘకాలికంగా దేశ ఆరోగ్య రంగానికే లాభదాయకం. ఇక త్వరలో అమరావతిలో నిర్వహించనున్న సదస్సుకు జాతీయస్థాయి ప్రముఖ సంస్థలను ఆహ్వానించడం ద్వారా ఈ ప్రాజెక్ట్‌ను మరింత విస్తరించాలన్న లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది రాష్ట్రాన్ని మాత్రమే కాదు, దేశాన్నీ ప్రభావితం చేసే స్థాయికి కార్యక్రమం తీసుకెళ్లే ప్రయత్నం. మొత్తంగా చూస్తే, ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమం కంటే ఎక్కువ.. పరిపాలనలో మార్పు, ఆలోచనలో విప్లవం. సాంకేతికతను ప్రజా ఆరోగ్యానికి అనుసంధానిస్తూ.. "స్మార్ట్ హెల్త్ కేర్"లో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న ఈ అడుగు.. భవిష్యత్తులో భారత ఆరోగ్య రంగానికి కొత్త ప్రమాణాలు నిర్ధారిస్తుందనడంలో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు.

*ఆంధ్రప్రదేశ్‌లో వైద్య సేవల్లో కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో పైలట్ ప్రాజెక్ట్ రూపంలో ఏఐ సేవలను ప్రయోగాత్మకంగా ప్రారంభించింది.*

**ముఖ్య అంశాలు :**

- *ఏఐ సేవలు: 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో, సుమారు 40 రకాల ఏఐ పరికరాల ద్వారా రోగ నిర్ధారణ, చికిత్సలను వేగవంతం చేస్తున్నారు.*
- *ప్రయోజనాలు: టీబీ వ్యాధి, గుండె సమస్యలు, ఐసీయూలో రోగుల పరిస్థితిని పర్యవేక్షించడం, కంటి పరీక్షలువంటి వాటిలో ఏఐ సాయంతో వేగంగా, కచ్చితమైన ఫలితాలను సాధిస్తున్నారు.*
- *లక్ష్యం: వేగవంతమైన వ్యాధి నిర్ధారణ ద్వారా వేగవంతమైన చికిత్సను అందించడం.. మెరుగైన ఆరోగ్య సేవలను విస్తరించడం.*
- *భవిష్యత్ ప్రణాళిక: ఈ-సేవలను ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబీహెచ్‌ఏ) ఐడీలతో అనుసంధానించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం -ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏఐ-ఆధారిత వైద్య సేవలు పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు.*

**- శాంతి జలసూత్రం,**
**అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించం

- పోర్టు రోడ్డులో అభివృద్ధి పనులపై వైసీపీ రాద్ధాంతం సిగ్గుచేటు
- డ్రెయినేజీ సమస్య పరిష్కారం లక్ష్యంగా పనిచేస్తుంటే విమర్శలా?
- ఎవరెన్ని కుట్రలు చేసినా బందరుని అభివృద్ధి చేసి చూపిస్తా
- పేర్ని కిట్టుపై మంత్రి కొల్లు రవీంద్ర పరోక్ష విమర్శలు
- మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ జవాబుదారీగా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తుల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. మచిలీపట్నంలో 409 అర్జీలు వచ్చాయి. శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాం. 57 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా పెన్షన్లు, ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెలో జాబ్ మేళా నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ, ఫిషరీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం. రిజిస్టర్ చేసుకున్నవారికి ఉద్యోగ అవకాశాలతో పాటు శిక్షణ కూడా అందించేలా చర్యలు తీసుకుంటాం.

నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే.. కొంత మంది రాజకీయం కోసం ఏదో ఒక రాద్ధాంతం సృషించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. బందరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కూడా వెనుకాడకుండా వ్యవహరించడం దుర్మార్గం. పోర్టు రోడ్డులో ప్రధాన సమస్య మురుగు నీరు. అక్కడ గేదెలు ఎక్కువగా తిరుగుతుండడం, మురుగు పొలాల్లోకి వెళ్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ డ్రైనేజీ నీటి సమస్య పరిష్కారం కోసం రూ.50 కోట్ల వ్యయంతో రెండు ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. బందరు కోట నుండి పోర్టు రోడ్డు వైపు వెళ్లే మురుగు మొత్తాన్ని శుద్ధి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎంత పెద్ద వర్షం వచ్చినా మురుగు నీరు బందరులోకి రాకుండా చర్యలు తీసుకుంటే.. బందరు మునిగిపోతోందంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అభివృద్ధి చేయడం చేతకాదు, నిధులు తీసుకురావడం చేతకాదు. ఎవరైనా అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేయడం. ప్రజలకు మంచి చేస్తుంటే అండగా నిలవాల్సింది పోయి దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు. మా తాత ముత్తాతల నుండి ఉన్న పొలాల కోసం నేడు ముంచేస్తున్నామంటూ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి రైతులు, ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బందరు మొత్తం మొక్కలు పెట్టిస్తే.. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మీటింగుల పేరుతో చెట్లు మొత్తం నరికేశారు. రోడ్లు మొత్తం అభివృద్ధి చేస్తున్నాం.

కూటమి ప్రభుత్వానికి తెలిసిందంతా అభివృద్ధి చేయడమే. మీలా మాకు అభివృద్ధిని అడ్డుకోవడం, విధ్వంసం సృష్టించడం చేతకాదు. ఎన్ని విమర్శలు చేసినా, అధికారుల్ని బెదిరించినా, కులం పేరుతో కుట్రలకు పాల్పడినా.. మేం అభివృద్ధి వైపే అడుగులేస్తాం. అధికారుల్ని బెదిరించడం, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టి రచ్చ చేయడం తప్ప పేర్ని ముఠా సాధించిందేంటి?

డ్రైనేజీని పూర్తి చేస్తాం. రోడ్ల పనులు చేస్తాం. పంచాయతీలకు రోడ్డు సదుపాయాలు కల్పిస్తాం. రూ.20 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. పోలాటితిప్ప నుండి గరాలదిబ్బ రోడ్డు, నడమేరు-కొండేరు బ్రిడ్జికి రూ.18 కోట్లు మంజూరయ్యాయి. ఆ పనుల్ని కూడా ప్రారంభించుకుంటాం. మా లక్ష్యం బందరు నియోజకవర్గ అభివృద్ధి. ఇప్పటికే బందరులో పేదలకు జీ౩ ఇళ్లు నిర్మించి అందించాం. ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేసి చూపిస్తాం. ఇప్పటికే మచిలీపట్నంలోని శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు అందించేలా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశాం. బందరు పోర్టును పూర్తి చేసి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ గారు, మోటమర్రి బాబాప్రసాద్ గారు, కాగిత వెంకటరావు గారు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ కుటుంబానికి ఆర్థికసాయం

**- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత**



అమరావతి (చైతన్య రథం): రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన కడప జిల్లా తొండూరు బీసీ హాస్టల్ విద్యార్థి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్.సవిత తెలిపారు. బిడ్డ చనిపోతే కన్నతల్లి పడే వేదన వర్ణనాతీతమని, ఆ శోకంనుంచి కోలుకోవడం అసాధ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబానికి తాము ఉన్నామనే భరోసా కల్పించడానికే ఈ చిన్నపాటి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేంపల్లి మండల కేంద్రానికి చెందిన గురు ప్రణీత్ కుమార్(11) తొండూరు బీసీ హాస్టల్ ఉంటూ ఆరో తరగతి చదువుతున్నాడన్నారు. వేసవి సెలవులు ఇవ్వడంతో, అదే హాస్టల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్నయ్య, తల్లితో కలిసి ఆటోలో సొంతూరు పయనమయ్యాడన్నారు. వాటర్ బాటిల్‌కొని తిరిగి వస్తుండగా, టిప్పర్ లారీ ఢీకొట్టిన ప్రమాదంలో గురు ప్రణీత్‌కుమార్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పసి ప్రాయంలోనే విద్యార్థి విగతజీవిగా మారడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగానే, బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారన్నారు. త్వరలోనే ఈ ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేస్తామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## మలేరియాపై వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

మంగళగిరి (చైతన్య రథం): ప్రపంచ మలేరియా దినోత్సవం (శనివారం) సందర్భంగా ప్రచార, అవగాహన వాల్‌పోస్టర్లు, కరపత్రాల్ని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి వీరపాండియన్ శుక్రవారం మంగళగిరిలోని ఏపిఐఐసి టవర్స్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద రాష్ట్రంలో మలేరియా నిర్మూలనకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి వివరించారు. మలేరియాపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. 'డ్రివెన్ టు ఎండ్ మలేరియా-నౌ వియ్ కెన్, నౌ వియ్ మస్ట్' అనే నినాదంతో ముందుకెళ్లాలన్నారు. డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే హక్కు సభ్యులకు ఉంది

- జయమంగళ వెంకటరమణ రాజీనామాను తిరస్కరించడం పూర్తిగా అప్రజాస్వామికం
- ఎవరి ప్రయోజనాల కోసం సభ్యుల రాజీనామాలను తిరస్కరిస్తున్నారో చైర్మన్ చెప్పాలి
- చైర్మన్ తిరస్కరణలోనే సహేతుక లేదు: ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ధ్వజం



అమరావతి (చైతన్య రథం): ఎమ్మెల్సీ రాజీనామాను చైర్మన్ తిరస్కరించడం అప్రజాస్వామికమని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి దుయ్యబట్టారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన చైర్మన్‌తీరులో సహేతుకత లేదన్నారు. "ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికై పదవిలోకి వచ్చిన ప్రతి ప్రజాప్రతినిధికి, తాను స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేసే హక్కును రాజ్యాంగం కల్పించింది. అయితే శాసన మండలి సభ్యుడు జయమంగళం వెంకటరమణ రాజీనామాను తిరస్కరించిన సంఘటన ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధంగా కనిపిస్తోంది. జయమంగళం వెంకటరమణతోపాటు కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్, చక్రవర్తి, పోతుల సునీత, జాకియా ఖానం సభ్యులు వైసీపీకి రాజీనామా చేయడంతోపాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. 2024 నవంబర్‌లో రాజీనామా సమర్పించినప్పటికీ, దాదాపు ఏడాది గడిచినా వాటిపై నిర్ణయం తీసుకోలేదు. సభ్యులు లిఖితపూర్వకంగా మాత్రమే కాదు, సభలో నిలబడి కూడా తమ రాజీనామాలను ఆమోదించాలంటూ కోరినా చైర్మన్ స్పందించకపోవడం గమనార్హం" అని అన్నారు.

### చైర్మన్‌కు కోర్టు జరిమానా విధించిన సందర్భం ఎక్కడా లేదు!

"ఎమ్మెల్సీ జయమంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించగా, కోర్టు చైర్మన్‌ను కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని ఆదేశించింది. అయినప్పటికీ చైర్మన్ స్పందించకపోవడంతో 2025 సెప్టెంబర్‌లో కోర్టు రూ.10,000 జరిమానా విధించడం మాత్రమే కాకుండా, 30 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. ఒక చైర్మన్‌పై కోర్టు జరిమానా విధించడం అత్యంత అరుదైన విషయం" అని వేపాడ స్పష్టం చేశారు.

### సభ్యుల రాజీనామాలను తిరస్కరించడానికి కారణమేంటి?

"ఏపీ శాసనమండలి రూల్ నెం.190 ప్రకారం సభ్యుడు ఎవరిద్వారా అయినా రాజీనామా లేఖను చైర్మన్‌కు పంపవచ్చు. అలాగే చైర్మన్ సభ్యుడిని వ్యక్తిగతంగా పిలిచి, అది స్వచ్ఛంద రాజీనామా కాదా? అని నిర్ధారించవచ్చు. నేడు చైర్మన్ కూడా వ్యక్తిగతంగా పిలిచి సభ్యులను విచారించారు. స్వచ్ఛందంగానే మేము రాజీనామా చేశామని వారు చెప్పినా కూడా నిర్ణయం తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సభ్యులు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామని, మా రాజీనామాలను ఆమోదించండని సభలోనే ప్రకటించినా, చైర్మన్ వాటిని ఆమోదించకపోవడం వెనుక అసలు కారణమేంటి? ఎవరి ప్రయోజనాలను కాపాడటానికి ఈ ఆలస్యం? కోర్టు డైరెక్షన్‌ను పట్టించుకోకుండా జయమంగళం రాజీనామాను తిరస్కరించి, "సహేతుక కారణం లేదు" అని చెప్పడం సరిపోదు. అసలు చైర్మన్ తీరు, తిరస్కరణలోనే సహేతుక లేదు" అని దుయ్యబట్టారు.

### చైర్మన్ తీరు ప్రజాస్వామ్య సంస్థలపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది

"భారత రాజకీయ చరిత్రలో సోమనాథ్ ఛటర్జీ స్పీకర్‌గా వ్యవహరించిన తీరు ఒక ఆదర్శం. రాజకీయ ఒత్తిడులను పక్కనపెట్టి, స్పీకర్ పదవికి గౌరవం తీసుకువచ్చారు. అదే ప్రమాణాన్ని ఈరోజు శాసన మండలి చైర్మన్ దగ్గర ప్రజలు ఆశిస్తున్నారు. ప్రస్తుతం చైర్మన్ వైఖరి చూస్తుంటే, ఆయన తటస్థంగా కాకుండా ఒక పార్టీకి విధేయుడిగా వ్యవహరిస్తున్నారనే భావన కలుగుతోంది. చైర్మన్ పదవి రాజకీయాలకు అతీతమైనది. ఆ పదవిలో కూర్చున్న వ్యక్తి ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉంటాడు. ఒక సభ్యుడు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే, దానిని ఆమోదించడం సహజ ప్రక్రియ. దాన్ని అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే. కోర్టు తీర్పును కూడా గౌరవించకపోవడం మరింత ఆందోళనకరం. చైర్మన్‌కు ఒక విజ్ఞప్తి. మీకు పార్టీ కోసం పనిచేయాలనే ఆసక్తి ఉంటే, ఆ పదవిని వదిలి బహిరంగంగా రాజకీయాల్లో పాల్గొనండి. కానీ చైర్మన్ స్థానంలో ఉండి పక్షపాతంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య సంస్థలపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని వేపాడ వ్యాఖ్యానించారు.

మహాభారతంలో కర్ణుడు గొప్ప వీరుడు అయినప్పటికీ, అధర్మంవైపు నిలబడటంతో అతని కీర్తి మసకబారిందని, అదే విధంగా ఒక గౌరవనీయమైన పదవిలో ఉన్న వ్యక్తి తీసుకునే నిర్ణయాలు అతని వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తాయని, అందుకే, చైర్మన్ రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి, శాసన మండలి గౌరవాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని చిరంజీవి కోరారు.

## సింగపూర్ వర్సిటీ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్

# డైరెక్టర్ టియోతో మంత్రి సత్యకుమార్ భేటీ!



**ఆరోగ్యరంగం పటిష్టతపై ఇరువురి మధ్య చర్చ**

సింగపూర్ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లోని ఆరోగ్య వ్యవస్థను ప్రపంచస్థాయి ప్రమాణాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా "నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్" పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వైవై టియోతో సత్యకుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ పటిష్టం చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను టియోకు వివరించారు. ముఖ్యంగా వైద్య సేవలను మెరుగుపరిచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం, ఇందుకుతగ్గట్టు తీసుకుంటున్న చర్యల గురించి టియోకు మంత్రి తెలిపారు. పేద రోగులకు అందించే వైద్యసేవల్లో క్రత్రిమ మేదస్సు (ఏఐ)ను వినియోగిస్తున్నామని, ఎన్సీడీ-04 ద్వారా ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు స్క్రీనింగ్ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రోగుల ఆరోగ్య వివరాలతో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 'స్టెమీ' ప్రోగ్రాం ద్వారా గోల్డెన్ అవర్లో గుండెపోటు బారినపడిన వారికి ఖరీదైన ఇంజక్షన్ను ఉచితం గా అందిస్తున్న విషయాన్ని టియో దృష్టికి మంత్రి తీసుకువెళ్లారు. వైద్య సేవల్లో ఉత్తమ విధానాలు (బెస్ట్ ప్రాక్టీస్) అవలంబించేందుకు సిద్ధంగా ఉన్నామని, తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి టియోను కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపట్ల టియో సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటన జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగం పటిష్టతకు అత్యున్నత స్థాయిలో ఏర్పాటుచేసిన సలహా బృందంలో టియో సభ్యులుగా ఉన్నారు. వీరివురి సమావేశం భవిష్యత్తులో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి దోహదం చేస్తుంది.

# రాజకీయ స్వార్థంతోనే 'బిల్లు'లను అడ్డుకున్నారు

- **ఎన్డీయేకు చిత్తశుద్ధి ఉంది కనుకే.. లోక్‌సభలో బిల్లులు**
- **నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగితేనే మహిళా రిజర్వేషన్లకు న్యాయం**
- **డీలిమిటేషన్‌కు చట్టబద్ధత వల్ల దక్షిణాదికి అన్యాయం జరగదు**
- **అవగాహన ఉంది కనుకే.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మద్దతు**
- **విలేకరుల సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు (చైతన్య రథం): రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాలు మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను అడ్డుకున్నాయనీ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వ్యాఖ్యానించారు. ఎన్డీయే సర్కారుకు చిత్తశుద్ధి ఉంది కనుకే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, చట్టబద్ధత కోసం లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టాయని తెలిపారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగితేనే మహిళా రిజర్వేషన్‌కు న్యాయం చేయగలమని దగ్గుమళ్ల పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు చట్టబద్ధత కల్పించడంవల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకమైన బిల్లులపై అవగాహన ఉంది కాబట్టే సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యామంత్రి లోకేష్‌బాబు మద్దతు తెలిపారన్నారు. చిత్తూరు ఎంపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దగ్గుమళ్ళ ప్రసాదరావు మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంపై ప్రతిపక్షాల తీరును తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలు రాజకీయ కక్షతోనే, స్వార్థ ప్రయోజనాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఈ బిల్లుల పై విపక్షాలకు అవగాహన లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందినపుడు, అందులో ఒక క్లాజ్ను రూపొందించారని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., జనాభా లెక్కల సేకరణ పూర్తయ్యాక డీ లిమిటేషన్ ప్రాతిపదికన నూతన రిజర్వేషన్ బిల్లు రూపొందించి అమలు చేయడమే క్లాజ్ ఉద్దేశమన్నారు.ఆ మేరకు,డీ లిమిటేషన్ బిల్లుతో పాటు,మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 1971 నుండి పార్లమెంట్ సభ్యుల సంఖ్య పెరగ లేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని ప్రయత్నిస్తే, ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాలకు మోకాలడ్డుతోందన్నారు. ఈ ప్రక్రియ ముందుకు సాగడానికి, ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...

నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ జరిగితేనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి న్యాయం జరుగుతుందని స్పష్టం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ ద్వారానే మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు సాధికారత కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లును ప్రతిపక్షాలు రాజకీయ దురుద్దేశంతో అడ్డుకున్నాయని, మహిళా సాధికారత క్రెడిట్ ప్రధాని నరేంద్ర మోదీకి వెళ్తుందనే అసూయతోనే ఇలా వ్యవహరించాయని ఆయన విమర్శించారు. మహిళలకు రాజకీయ సమానత్వం కల్పించడంలో ఎన్డీయే ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ఉందని, కానీ ప్రతిపక్షాలు దీనికి రాజకీయ రంగు పులిమి వీగిపోయ్యేటట్లు చేయడం సరికాదని తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం తప్పదని ఆయన అధికార పక్షం నేతలు హెచ్చరిస్తున్నారు. విలేకరుల సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, మొదలయార్ సంఘం ప్రతినిధి త్యాగరాజన్, టిడిపి సీనియర్ నేతలు సురేంద్రకుమార్, కోదండ యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ హెచ్‌సీ దుర్మరణం



విజయనగరం/విశాఖపట్నం, ఏప్రిల్ 24: విశాఖపట్నంలోని సీతమ్మధార ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎల్ సింహాచలం నాయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గురువారం అర్ధరాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా తాటిచెట్లపాలెం-కప్పరాడ రహదారిపై, ఎన్ఏడి జంక్షన్ సమీపంలో వెనుకనుంచి మరో బైక్ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన ఆయనను వెంటనే అంబులెన్స్ ద్వారా కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఉదయం 4 గంటల ప్రాంతంలో మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎక్సైజ్ అండ్ మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్‌కుమార్ మీనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి రూ.50,000 వ్యక్తిగత సహాయం ప్రకటించారు. అలాగే అంత్యక్రియలు, కాంపాషనేట్ ఉద్యోగం, పెన్షన్ ప్రయోజనాలు త్వరితగతిన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ కూడా సంతాపం వ్యక్తం చేస్తూ తలో రూ.30,000 చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. అదనంగా ఉద్యోగుల సంఘాలు కూడా స్వచ్ఛందంగా సహాయం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. బీమా పథకాలు, ఎస్బీఐ జీత ప్యాకేజీ ద్వారా లభించే ప్రయోజనాలను త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా హెల్మెట్‌ను సరిగ్గా ఉపయోగించాలని అధికారులు సూచించారు. హెల్మెట్ ధరించినప్పటికీ ఈ ప్రమాదం ప్రాణాంతకమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సింహాచలం నాయుడు కర్తవ్యనిరతితో పనిచేసే అధికారి అని సహచరులు గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో శాఖ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు.

## భోజనాన్ని రోడ్డుపై పారబోసిన వ్యక్తికి రాజకీయాల్లో ఉండే హక్కు లేదు

**- జగన్‌పై మంత్రి నిమ్మల రామానాయుడు ఫైర్**



పాలకొల్లు (చైతన్యరథం): పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేసి అన్నదానం చేసే దాతలపై కేసులు పెట్టిన గత పాలకులకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం పాలకొల్లులోని అన్న క్యాంటీన్ వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు తన కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ దంపతుల పుట్టినరోజును పురస్కరించుకుని పేదలు, వృద్ధులకు ఉచిత భోజన వితరణ చేపట్టారు. వందలాది మంది పేదలకు స్వయంగా భోజనాలు వడ్డించిన మంత్రి అనంతరం వృద్ధులకు, నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "నాడు జగన్ అధికారంలోకి రాగానే పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసివేసి పాపం మూటగట్టుకున్నాడు. కాశీ అన్నపూర్ణ లాంటి భోజనాన్ని రోడ్డుపై పారబోసిన వ్యక్తికి రాజకీయాల్లో ఉండే హక్కు లేదు. ఆనాడు డొక్కా సీతమ్మ లాంటి మహనీయులు ఉన్నా జగన్‌లాంటి వారు ఉంటే వారిని కూడా అన్నం పెట్టనిచ్చేవారు కాదేమో" అని ఎద్దేవా చేశారు. అన్న క్యాంటీన్లను నిలిపివేసినప్పుడు దాతలు ముందుకొచ్చి అన్నం పెడితే, వారిపై కేసులు పెట్టి వేధించారని, పరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని నేలపాలు చేసిన దుర్మార్గుడు జగన్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్ల ద్వారా ప్రతిరోజూ ఐదు లక్షల మందికి కేవలం 5 రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. పేదవాడి నోటి కాడ కూడు లాక్కున్న గొడ్డలి పార్టీ రాష్ట్రానికి ఏ విధంగానూ మేలు చేయలేదని, మానవత్వం లేని నాయకత్వాన్ని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని రామానాయుడు స్పష్టం చేశారు.

## విచ్ఛిన్నశక్తులపట్ల అప్రమత్తం

- **కూటమి శ్రేణులకు అమూల్య పిలుపు**
- **అంతర్వేది ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు సీఎంకు ధన్యవాదాలు**



రాజోలు (చైతన్య రథం): కూటమి ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు యత్నించే దుష్టశక్తులపట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య సూచించారు. తాటిపాకలో నిర్వహించిన 'క్యాడర్ విత్ లీడర్' కార్యక్రమంలో అమూల్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య విభేదాలు సృష్టించాలని, ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నించే చీడ పురుగులను త్రిప్పి కొట్టాలని అమూల్య పిలుపునిచ్చారు. పార్టీల మధ్య, కార్యకర్తల మధ్య ఈగోలను పక్కనపెట్టి కూటమి కోసం కట్టుబడి పనిచేయాలని అమూల్య కోరారు. "రాజోలు నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపీలు ఐక్యమత్యంగా ఉన్నాము, ఉంటాము, ఉండబోతున్నాం" అని అమూల్య ఉద్ఘాటించారు. రాజోలు నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించే అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్‌లకు అమూల్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఇచ్చిన వినతులను అమూల్య స్వీకరించారు. కార్యక్రమంలో ఏపీఆర్డీసీ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, మండల పార్టీ అధ్యక్షులు అనుసూరి సునీత, అడబాల సాయిబాబా, బోనం బాబు, అప్పారి రాజేష్, మాజీ సర్పంచులు కోటిపల్లి రత్నమాల, కదలి దుర్గాదేవి, మద్దాల పెదకాపు, మొల్లేటి శ్రీనివాస్, లంకే శ్రీనివాస్, గోనిపాటి రాజు పలువురు పాల్గొన్నారు.

# సేవాస్ఫూర్తికే ఆదర్శం జస్టిస్ ఠాకూర్

### హైకోర్టు చీఫ్ జస్టిస్ లిసా గిల్ ప్రసంశ

అమరావతి (చైతన్య రథం): న్యాయ సేవలో చిరస్మరణీయ సేవాస్ఫూర్తికి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆదర్శంగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా నియమితులై శనివారం బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లిసా గిల్ ప్రసంశించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలులో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లిసా గిల్ మాట్లాడుతూ ప్రతిభావంతమైన న్యాయవేత్తగా, దూరదృష్టి కలిగిన పరిపాలకుడిగా, వినయం.. మానవీయ విలువల ప్రతిరూపంగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నిలిచారని కొనియాడారు. ఆయన సేవలు ఆంధ్రప్రదేశ్ న్యాయ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని ప్రశంసించారు.

1964 ఏప్రిల్ 25న జన్మించిన జస్టిస్ ఠాకూర్ 1989లో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. న్యాయరంగంలో విశేష ప్రతిభ కనబరిచి 2011లో సీనియర్ అడ్వకేట్ హోదా పొందారన్నారు. అనంతరం 2013లో జమ్మూ కాశ్మీర్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారన్నారు. 2022లో బొంబాయి హైకోర్టుకు బదిలీ అయ్యి అక్కడ కూడా విశిష్ట సేవలు అందించారన్నారు. తదుపరి 2023 జూలై 28న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి న్యాయ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన పదవీకాలంలో న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 38 కోర్టు భవనాల ప్రారంభోత్సవాలు జరిగాయని, 47 కొత్త న్యాయస్థాన భవనాలకు శంకుస్థాపనలు చేపట్టారన్నారు. జడ్జిల నివాస సముదాయాలు, జ్యుడీషియల్ అకాడమీ, అమరావతి, విశాఖపట్నంలో అతిథి గృహాలువంటి పలు ముఖ్య నిర్మాణాలు ఆయన చొరవతో ప్రారంభమయ్యాయన్నారు. కోర్టు హాళ్లలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా న్యాయసేవల నిర్వహణకు మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించారని జస్టిస్ లిసా గిల్ అన్నారు. నియామకాలు మరియు పరిపాలనా సంస్కరణల విషయంలో కూడా వీరి పదవీకాలం విశేషంగా నిలిచిందన్నారు. 13మంది జిల్లా న్యాయమూర్తులు, 73మంది సివిల్ జడ్జీలు, 3,432 మంది జిల్లా న్యాయవ్యవస్థ సిబ్బంది నియమితులయ్యారన్నారు. హైకోర్టులో 245 కొత్త పోస్టులు మంజూరైతే, అర్హులైనవారికి పదోన్నతులు కల్పించారన్నారు. 64మంది లా క్లర్కులు నియమించబడి, అదనంగా 332 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించబడిందన్నారు.

సాంకేతికత ఆధునికీకరణలో జస్టిస్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి నిలిపారని జస్టిస్ లిసా గిల్ పేర్కొన్నారు. పేపర్‌లెస్ కోర్టులు, జడ్జెస్ డ్యాష్‌బోర్డ్, డిజిటల్ కాజ్ లిస్ట్ వ్యవస్థ, ఈ–షెడ్యూలింగ్, ఆన్‌లైన్ ఆర్టీఐ పోర్టల్, వర్చువల్ జస్టిస్ క్లాక్, ఆధునిక మొబైల్ యాప్, సౌకర్యవంతమైన అధికారిక వెబ్‌సైట్‌వంటి అనేక సంస్కరణలు అమలు చేశారన్నారు.



సుప్రీంకోర్టు మరియు హైకోర్టు తీర్పులను అనువాద రూపంలో ప్రజలకు అందుబాటులోకి తేవడం ద్వారా న్యాయ అవగాహన పెంపుకు కృషి చేశారన్నారు. జస్టిస్ ఠాకూర్ పదవీ విరమణ చేయడం హైకోర్టుకు తీరని లోటని, కాని ఆయన ఏర్పాటు చేసిన పరిపాలనా ప్రమాణాలు, చేపట్టిన సంస్కరణలు, చూపిన నాయకత్వం చిరకాలం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆయన సమాజానికి, దేశానికి మరిన్ని ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండిన జీవితాన్ని కోరుతూ జస్టిస్ లిసా గిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

### న్యాయ స్వాతంత్ర్యం ప్రజల హక్కు: చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్

న్యాయ స్వాతంత్ర్యం ప్రజల హక్కు అని, ఆ హక్కును పరిరక్షించే బాధ్యత న్యాయాన్ని నిష్పాక్షికంగా అందజేసే బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతల నుండి పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. తన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తి బాధ్యతలు అత్యంత క్లిష్టమైనవని, వినడంలో ఓర్పు, వ్యవహారంలో నిష్పాక్షికత, నిర్ణయాలలో ధైర్యం, ప్రవర్తనలో మర్యాద అవసరమని తెలిపారు. ప్రతి తీర్పు ప్రజల జీవితాలు స్వేచ్ఛలు భవిష్యత్తులను ప్రభావితం చేస్తుందనే అవగాహనతో పనిచేయడం న్యాయమూర్తి కర్తవ్యమన్నారు. పెరుగుతున్న కేసుల సంఖ్య న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, అయితే అదే సమయంలో కోర్టులపై భారాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. న్యాయం ఆలస్యం కాకుండా చూడటంలో న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులకూ సమాన బాధ్యత ఉందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

హైకోర్టు భవిష్యత్తు కోసం మౌలిక వసతులు అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతిపాదిత "జస్టిస్ సిటీ" ఎంతో అవసరమనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కొత్త హైకోర్టు భవనం, అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం, జ్యుడీషియల్ అకాడమీ, న్యాయవాదుల చాంబర్లు, న్యాయమూర్తుల నివాస సముదాయాలు వంటి సమగ్ర సదుపాయాలతో ఈ ప్రణాళిక న్యాయరంగానికి గొప్ప ముందడుగని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.

వ్యక్తిగత విజయాలు అన్నీ వ్యక్తిగత కృషి ఫలితమే కాకుండా, సంస్థాగత సహకారం, సహచరుల మద్దతు, న్యాయవ్యవస్థ కల్పించిన అవకాశాల సమ్మిళిత ఫలితమని వినయపూర్వకంగా పేర్కొన్నారు. న్యాయాన్ని వృత్తిగా మాత్రమే కాకుండా జీవన విధానంగా భావించే కుటుంబంలో జన్మించడం తన అదృష్టమని చెప్పారు. తన తండ్రి స్వర్గీయ డి.డి. ఠాకూర్ నుంచి నిజాయితీ విలువను, తన అన్నయ్య మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టిఎస్ ఠాకూర్‌నుంచి క్రమశిక్షణ, సిద్ధత, బాధ్యతవంటి గుణాలను నేర్చుకున్నానని గుర్తు చేసుకున్నారు.

జమ్మూ కాశ్మీర్ హైకోర్టు, బొంబాయి హైకోర్టు, అనంతరం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సేవలందించే అవకాశం తనకు లభించడం గౌరవంగా భావిస్తున్నానని జస్టిస్ ఠాకూర్ పేర్కొన్నారు. ప్రతి హైకోర్టుకు ప్రత్యేక సంప్రదాయాలు ఉన్నప్పటికీ, ప్రజలు న్యాయం కోసం చూపే విశ్వాసమే ప్రతి న్యాయస్థానానికి మూలాధారమని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గొప్ప వారసత్వం కలిగిన సంస్థగా నిలిచిందని, ఇక్కడి బార్ సభ్యులు చూపిన ఆత్మీయత, సహకారం, మర్యాద తన బాధ్యతల నిర్వహణను సులభతరం చేశాయని కొనియాడారు. బార్ అనేది బెంచ్‌కు తల్లి మాత్రమే కాదు, న్యాయమూర్తులను అంచనా వేసే శక్తి కూడా అని వ్యాఖ్యానించారు. తన పదవీకాలంలో సహకరించిన న్యాయమూర్తులు, అధికారులు, సిబ్బంది అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బార్ సభ్యులు, న్యాయ కుటుంబానికి విజయవంతమైన భవిష్యత్తును ఆకాంక్షిస్తూ, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం ప్రతి పౌరుడి హక్కు అని స్పష్టం చేశారు. నిష్పాక్షికతను నిలబెట్టి, సంస్థాగత విలువలను బలోపేతం చేసి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించగలిగితే తన సేవాకాలం సార్థకమైందిగా భావిస్తానని పేర్కొన్నారు.

అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ప్రభునాథ్, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ ద్వారకానాథ్ మాట్లాడుతూ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. వీరి వ్యక్తిత్వంలో వినయం, సమతుల్యత, మర్యాద, దృఢ నిర్ణయశక్తి ప్రత్యేకంగా ప్రతిఫలించాయని పేర్కొన్నారు. మృదుస్వభావంతో వ్యవహరించినప్పటికీ పరిపాలనలో ఆయన చూపిన క్రమశిక్షణ, న్యాయపాలనలో చూపిన నిష్పాక్షికత అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

అత్యంత నిరాడంబరంగా జరిగిన వీడ్కోలులో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, రిజిస్ట్రీ అధికారులు మరియు హైకోర్టు ఉద్యోగులు, ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఏపీ జ్యుడీషియల్ అకాడమీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా

## చదివితేనే విద్యార్థులకు భవిష్యత్

- **దాతల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు**
- **నాణ్యమైన మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం బాధ్యత అధికారులదే**
- **ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి: మంత్రి గొట్టిపాటి**

అద్దంకి: ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా చదివితేనే.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ముక్తేశ్వరం, చెన్నుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 96 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన... కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలో పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు, బ్యాగు, షూస్ కూడా అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా చదువుకునే విద్యార్థులు ఒక్కొక్కరికీ సంవత్సరానికి రూ.15,000 జమ చేసినట్లు చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు దాతల సహకారంతో సుమారు 11,200పైగా సైకిళ్లను విద్యార్థులకు అందించామన్నారు. గతంలో ఒక్కో పాఠశాలకు ఒక్క టీచర్ ఉండేవారని దాని వలన విద్యార్థులు ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డిఎస్సీ ద్వారా



ఒకేసారి 16,400 టీచర్ పోస్టులను భర్తీ చేశారని, దీనితో అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులందరికీ తల్లికి వందనం అందేలా చూడాల్సిన బాధ్యత ఎంఈవోదే అని ఆయన స్పష్టం చేశారు. గ్రామ పెద్దలు కూడా అప్పుడప్పుడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత పరీక్షించాలని కోరారు. అదే విధంగా అందరికీ రైతు భరోసా అందుతుందా., ఉపాధి హామీ సరిగా అమలవుతుందా అనే విషయాల్లో సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి అని పిలుపునిచ్చిన మంత్రి గొట్టిపాటి, దీనికి అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.

### రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు...

అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవలో శ్రీసీతారామ ఆంజనేయ స్వామి ఆలయానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., గ్రామ ప్రజల రూ.50 లక్షల విరాళాలకు తోడుగా ఆలయ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.1 కోటి సీజీఎఫ్ నిధులను మంజూరు చేసిందన్నారు. అనంతరం బల్లికురవ ఎస్సీ కాలనీకి చేరుకున్న మంత్రి గొట్టిపాటి., 30 ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల సోలార్ కనెక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 2కేవీ సామర్థ్యం కలిగిన రూ.1.25 లక్షల విలువైన సోలార్ యూనిట్లను ఉచితంగానే అందిస్తున్నామని తెలిపారు. 3 కేవీ సామర్థ్యం కలిగిన సోలార్ కనెక్షన్ తీసుకునే బీసీలకు రూ.98 వేలు, ఓసీలకు రూ.78 వేలు సబ్సిడీ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోలార్ రూఫ్ టాప్ యూనిట్ల కోసం ముందుకు వచ్చే అందరికీ కనెక్షన్లు మంజూరు చేస్తామని చెప్పారు. అదే విధంగా రూ.8 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తి అయితే గ్రామాల్లోనూ 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, రైతులకు పగటి పూటే 9 గంటల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్కరణలతో అభివృద్ధి కేంద్రంగా ఏపీ

- సంప్రదాయ విద్యుత్ స్థానంలో సోలార్ వినియోగం పెరగాలి
- పీఎం సూర్యఘర్‌ను విజయవంతం చేద్దాం
- వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు
- సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని మార్చిన ఘనత నారా చంద్రబాబుదేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం 23వ డివిజన్లో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్, డొమెస్టిక్ యూనిట్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సోలార్ ప్యానెళ్లను ఏర్పాటుకు ముందుకొచ్చిన వారిని అభినందించారు. మచిలీపట్నం ఉల్లింగిపాలెం హరిజన కాలనీలో 2 కిలోవాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసుకున్న యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. "మార్పులకు అనుగునంగా అడుగులు వేసినపుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇప్పటి వరకు థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడ్డాం. గతంలో జల విద్యుత్, విండ్ పవర్ వ్యవస్థలను అందిపుచ్చుకున్నాం. ఇప్పుడు సోలార్ యుగం మొదలైంది. దేశంలో సంప్రదాయ విద్యుత్ వినియోగానికి బదులుగా ప్రత్యామ్నాయ విద్యుత్ వ్యవస్థపై ఆధారపడడంతో పాటుగా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చాం. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ప్రకటించింది. రూ.1.20 లక్షలకే 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించారు. అందులోనూ బడుగు బలహీన వర్గాలకు మరింతగా తోడ్పాటు అందిస్తున్నారు. ఇంటిపై ఏర్పాటు చేసుకున్న ప్యానెల్స్‌కు అద్దె కూడా చెల్లిస్తున్నారు. 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్‌కు సబ్సిడీ అందిస్తున్నారు. గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయం పొందే అవకాశం కలుగుతుంది" అన్నారు.

"2014-19లో రాష్ట్ర విభజన సమయానికి 24 మిలియన్ యూనిట్ల లోటులో ఉంటే 2019 నాటికి ఏపీని మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా మార్చాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవస్థ మొత్తాన్ని అస్తవ్యస్థంగా తయారు చేశాడు. పీపీఏలు రద్దు చేసి, అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి కమిషన్లతో జేబులు నింపుకున్నాడు. చంద్రబాబు నాయుడుగారు పీపీఏల ద్వారా రూ.4కే యూనిట్ కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకుంటే.. జగన్ రెడ్డి వాటిని రద్దు చేసి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపాడు. కూటమి అధికారంలోకి రాగానే సోలార్, విండ్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సారించాం. పంప్డ్ పవర్పై కూడా దృష్టి పెట్టాం. రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నా"మని మంత్రి కొల్లు వివరించారు.

"కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల కారణంగానే పెట్టుబడులు ఏపీకి క్యూ కడుతున్నాయి. అనకాపల్లిలో 6 గిగావాట్ల సోలార్ వాట్ల పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశాం. దేశంలో ఇప్పటి వరకు 1 గిగవాట్ మాత్రమే ఉంటే.. గూగుల్ మూడు గిగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. మరో మూడు గిగావాట్ల డేటా సెంటర్లు కూడా రాబోతున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చింది చంద్రబాబు నాయుడు గారే. చంద్రబాబు నాయుడు గారి పాలనా దక్షత కారణంగా దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వచ్చాయి. ఏపీలో అపారమైన అవకాశాలున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యం" అని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. "ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. సంక్షేమ పథకాలకు తోడుగా.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ వంటి పథకాలు కూటమి ప్రభుత్వ నిబద్దతకు నిదర్శనం. గుంతలు లేని రోడ్లు సాకారం చేసి చూపించాం. ప్రతి పేద వాడికి సొంతిళ్లు సాకారం చేసి చూపించాం. పేదలకు ప్రయోజనం చేకూర్చే సూర్య ఘర్ పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే మచిలీపట్నంలో 975 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేశాం. నియోజకవర్గం మొత్తాన్ని సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు లక్ష్యం నిర్దేశించారు. దాన్ని సాధించేందుకు అవసరమైన మేరకు తోడ్పాటు అందిస్తా'మని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్



రాజమహేంద్రవరం (చైతన్య రథం): వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబును పోలీసులు అరెస్టు చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ ఇవాళ రాజమహేంద్రవరం కోర్టుకు వచ్చారు. కోర్టునుంచి బయటకి రాగానే ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన కేసులో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడ లోని సర్పవరం పీఎస్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో కోర్టు సముదాయం చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు.

## ఏపీ మద్యం కేసు

*నిందితుల ఇళ్లలో ఈడీ సోదాలు*



విజయవాడ: ఏపీ మద్యం కేసు నిందితుల ఇళ్లల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్, ధనుంజయరెడ్డి ఇళ్లల్లో శుక్రవారం ఉదయంనుంచి సోదాలు కొనసాగుతున్నాయి. సిట్ నివేదిక ఆధారంగా హైదరాబాద్, తిరుపతి, విజయవాడల్లోనూ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. మద్యం ద్వారా వచ్చిన ముడుపులను షెల్ కంపెనీలకు మళ్లించి లబ్ధి పొందినట్టు ఈడీ గుర్తించింది. దాదాపు రూ.1000 కోట్ల మేర ముడుపులు అందినట్టు గతంలో చేసిన దర్యాప్తుల్లో ఈడీ ప్రాథమికంగా గుర్తించింది.

# పల్లె సీమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

- గ్రామాలు అభివృద్ధి చెందితేనే సమాజం బాగుంటుంది
- జాతీయస్థాయిలో గుండుమలకు అవార్డు శుభపరిమాణం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం /తూర్పు నాయుడుపాలెం (చైతన్య రథం): పంచాయతీ రాజ్ వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పని చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, బిఎన్ విజయకుమార్లతో కలసి పాల్గొన్నారు. మంత్రి డోలా మాట్లాడుతూ మహాత్మాగాంధీ పల్లె సీమలు అభివృద్ధి చెందాలి, గ్రామ స్వరాజం రావాలని నినాదం తీసుకురాగా, డా. బిఆర్ అంబేద్కర్ గ్రామసీమలు ప్రత్యేకంగా అభివృద్ధి చెందాలని రాజ్యాంగంలో పొందపర్చడం జరిగిదన్నారు.

స్థానిక పాలనా వ్యవహారాలను సమర్ధవంతంగా నిర్వహించడంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రాధాన్యతను గుర్తించి ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థకు చట్టబద్దత తీసుకురాగా, ఆనాటి నుండి ప్రతి ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాలు ప్రగతి పథంలో నడిచినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, నిధుల వినియోగం లాంటి అంశాలను సమన్వయం చేయడం కోసమే పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటైనట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద తీసుకోవడంతో పాటు పంచాయతీ వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. స్వర్ణ గ్రామంలో ప్రత్యేక సిబ్బందిని నియమించడంతోపాటు వారి పర్యవేక్షణకు మండల, జిల్లాస్థాయి అధికారులను కూడా నియమిచి పూర్తిస్థాయిలో అభివృద్ధి సంక్షేమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. గుండమాల పంచాయతీకి జాతీయస్థాయిలో అవార్డు రావడంపట్ల సంబంధిత పంచాయతీ కార్యదర్శి లావణ్యను ప్రత్యేకంగా మంత్రి అభినందించారు. గ్రామీణస్థాయిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు పూర్తిస్థాయిలో అర్హులైన గ్రామీణ ప్రజలకు అందేలా పంచాయత్ వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

## వివేకా నుంచి దస్తగిరి వరకు

# గొడ్డలి పార్టీకి బలైనవారెందరో

- శవాల దగ్గర సానుభూతి డ్రామాలు ఆడటం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య
- పెద్ద దస్తగిరిది గంజాయి హత్య కాదు... అక్రమ ఆస్తుల పంపకాల్లో జరిగిన వైసీపీ నాయకుల అంతర్గత హత్యే
- పోలీసులు విచారణ చేయకముందే 'సాక్షి' పత్రికలో గంజాయి కథనాలు రాయడం వెనుక మర్మమేంటి?
- కబ్జా చేసిన భూములతో మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి ప్యాలెస్‌లు నిర్మించి ఇచ్చింది వాస్తవం కాదా?
- వైసీపీ నాయకుల నటన ముందు ఆస్కార్ అవార్డులైనా దిగదుడుపే
- గిరగిరా తిరుగుతున్నది ఫ్యాన్ కాదు.. తాడేపల్లి ప్యాలెస్ రిమోట్‌తో నడిచే రక్తపు గొడ్డలి
- రాత్రి 'రప్పా రప్పా' నరకడం.. పొద్దునే పరామర్శలు.. ఇదేనా వైసీపీ రాజనీతి?
- టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్

మంగళగిరి (చైతన్యరథం): పులికనుమ అనే ఊరిలో ఒక ఉన్మాది తన తండ్రిని తానే చంపి, రచ్చబండ దగ్గర కూర్చుని "నాకు తండ్రి లేడు" అని ఏడ్చినట్టుగా వైసీపీ తీరు ఉందని టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ అన్నారు. సొంత బాబాయ్‌ని చంపేసి పదవి కోసం సానుభూతి డ్రామాలు ఆడిన చరిత్ర ఆ పార్టీ నాయకుడిదని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఇలాంటి క్యారెక్టర్లు ఎన్నో చూశాం కాబట్టే ప్రజలు ఎన్నికల్లో ఆ 'గొడ్డలి పార్టీ'కి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారన్నారు. అయినా సరే ఆ ముఠా ఆగడాలు ఏమాత్రం ఆగట్లేదని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్యను గమనిస్తే వైసీపీ ఆపరేషన్ ఎలా ఉంటుందో అర్థమవుతుంది. పోలీసులు విచారణ మొదలుపెట్టకముందే 'సాక్షి' పేపర్లో వార్త వచ్చేస్తుంది. "గంజాయి మత్తులో దారుణ హత్య", "డ్రగ్స్‌కు బానిసైన యువత" అంటూ కథనాలు వండి వార్చుతారు. అసలు నిజానిజాలతో సంబంధం లేకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి గంజాయి గ్యాంగ్ మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ హత్య కేసులో ఎ-13గా ఉన్న నిత్యానందరెడ్డి పాత్ర అత్యంత కీలకం. హంతకులకు డబ్బులు, వాహనాలు సమకూర్చి వారిని తప్పించింది ఇతనే అని వార్తలు వస్తుంటే అదే నిత్యానందరెడ్డి మృతదేహాన్ని చూడ్డానికి వెళ్లడం విడ్డూరం. హత్యలో భాగస్వామి అయి ఉండి, మళ్లీ ఆ కుటుంబానికి సానుభూతి తెలపడం వైసీపీ నాయకులకే చెల్లింది. ఆ నాయకులతో వీరికి ఉన్న ఫొటోలు, సంబంధాలు వారి క్రిమినల్ నెట్‌వర్క్‌ను స్పష్టం చేస్తున్నాయి.' అన్నారు.

సర్వే నెం.492లో కాలువ పొరంబోకు భూమిని ఒక ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పుల్లయ్య 1.50 ఎకరాల భూమిని దస్తగిరి తండ్రి ఆక్రమించుకున్నారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నా లెక్కచేయకుండా గత ప్రభుత్వ అండతో డాక్యుమెంట్లు మార్చేసి వెంచర్లు వేసి అమ్మేశారు. ఆ కబ్జా సొమ్ముతో కడపలో రవీంద్రనాథ్‌రెడ్డికి ఒక అద్భుతమైన ప్యాలెస్‌ను బహుమతిగా నిర్మించి ఇచ్చారు. ఇంతటి భూ కబ్జాలకు పాల్పడి అక్రమ సంపాదనతో ఇల్లు కట్టించి ఇచ్చిన వ్యక్తి గురించి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. "అతనికి పదవులు లేకపోయినా మా





పార్టీ కార్యకర్త" అని వెనకేసుకొస్తున్నారు. అంటే కబ్జాలు చేసి మీకు ప్యాలెస్‌లు కట్టే వారే మీకు అసలైన కార్యకర్తలా? పెద్ద దస్తగిరి హత్య దగ్గర నుంచి గతంలో జరిగిన వివేకానందరెడ్డి హత్య వరకు... వైసీపీ అనుసరిస్తున్న ఒకే రకమైన 'క్రిమినల్ ఆపరేషన్'ను ప్రజలంతా గమనించాలి. తప్పు చేయడం, ఆ తప్పును ఇతరులపైకి నెట్టడం, సానుభూతి కోసం అబద్ధాల కోటలు కట్టడం ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య.

### సాక్షిలో అన్నీ అబద్ధ కథనాలు

పెద్ద దస్తగిరి, నిత్యానందరెడ్డి కలిసి ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జా చేసి రవీంద్రనాథ్ రెడ్డి కోసం పనిచేశారు. తీరా ఆస్తుల పంపకాల్లో వివాదం వచ్చి హత్య జరిగితే.. పోలీసులు విచారణ పూర్తి చేయకముందే 'సాక్షి' పత్రికలో ఇది "గంజాయి గ్యాంగ్ పని" అని కథనాలు రాశారు. వందలాది అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. దస్తగిరి సతీమణి ప్రెస్‌మీట్ పెట్టి ఇది ఎవరి వల్ల జరిగిందో తెలియదు, కనిపెట్టి నిందితులను శిక్షించి తమకు న్యాయం చేయమని అని చెబితే.. వైసీపీ సోషల్ మీడియా మాత్రం ఆమె పార్టీకి క్లీన్ చిట్ ఇచ్చేసిందని, తెలుగుదేశం వారు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని బురదజల్లే పోస్టులు చేస్తోంది. బాధితురాలు న్యాయం అడుగుతుంటే, మీరు రాజకీయ లబ్ధి కోసం ఆమె మాటలను వక్రీకరిస్తారా? నాడు వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు కూడా ఇదే తీరు. ఉదయం 7.15కు గుండెపోటు అని ప్రచారం. 9.15కు అనుమానాలు ఉన్నాయంటూ కలరింగ్. 10 గంటలకు విజయసాయిరెడ్డి వచ్చి గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం. చివరికి గొడ్డలిపోటు అని తేలిన తర్వాత, ఆ గొడ్డలిని చంద్రబాబు చేతిలో పెట్టి 'నారాసుర రక్తచరిత్ర' అని అబద్ధపు కథనాలు అల్లారు. నాడు సిట్ వద్దు సీబీఐ కావాలని కోర్టుకు వెళ్లి ఎన్నికలు అవ్వగానే సీబీఐ విచారణ అవసరం లేదని అఫిడవిట్ వెనక్కి తీసుకున్న దౌర్భాగ్యం మీది కాదా? సీబీఐ విచారణలో అవినాష్ రెడ్డి దోషి అని తేలుతున్నా ఆయన్ను కాపాడ్డానికి సొంత చెల్లెలు సునీత గారిపైనే అభాండాలు వేస్తున్నారు. సునీత, రాజశేఖర్ రెడ్డి, చివరికి మీ సన్నిహితుడైన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాల్లో ఏం చెప్పారో మీకు తెలియదా? మీ కుటుంబ సభ్యుల సాక్ష్యాలకే దిక్కు లేదు కానీ... ఎదురుదాడి చేసి రాజకీయ పబ్బం గడుపుకుందామనుకుంటున్నారు.

### మూడు హత్యల వెనుక ఒకటే స్కెచ్

రాజకీయాల్లో రక్తం చిందకుండా పాలించడం 'రాజధర్మం'. కానీ అధికారం కోసం, ఆస్తుల కోసం శవాల మీద పేలాలు ఏరుకోవడం 'రాక్షస ధర్మం'. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ చూసింది రాజధర్మం కాదు.. పక్కా రాక్షస పాలన. ఈ విషయాన్ని ప్రజలు 2024లోనే గుర్తించి ఆ పార్టీని పాతాళానికి తొక్కేసినా వీరి రక్తదాహం మాత్రం తగ్గడం లేదు. అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం, వైఎస్ వివేకానందరెడ్డి, ఇప్పుడు పెద్ద దస్తగిరి.. ఈ మూడు హత్యల వెనుక ఉన్న స్కెచ్ ఒక్కటే. అనంతబాబు తన డ్రైవర్‌ను చంపి బాడీని డోర్ డెలివరీ చేస్తే.. 'సాక్షి' పత్రికలో "మాజీ డ్రైవర్ అనుమానాస్పద మృతి" అని హెడ్డింగ్ పెట్టి నిందితుడిని కాపాడే ప్రయత్నం చేశారు. గొడ్డలితో వేటు వేసి చంపేసి, ఉదయమంతా 'గుండెపోటు' అని డ్రామాలు ఆడి, సాయంత్రానికి ఆ గొడ్డలిని చంద్రబాబు ఎరుతో నారాసుర రక్తచరిత్ర అంటూ ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా అదే కథ. హత్య వీరే చేస్తారు.. పోలీసుల కంటే ముందే సాక్షి పత్రికలో "గంజాయి గ్యాంగ్" అని కథనాలు రాస్తారు.. మళ్లీ నిందితులే మార్చురీకి వెళ్లి శవాల దగ్గర మొసలికన్నీరు కారుస్తారు. నిజం నిలకడ మీద తెలుస్తుందని పెద్దలు అంటారు. కానీ ఆ నిజం బయటకు రాకుండా సాక్షులను మాయం చేయడంలో వైసీపీ ఆరితేరింది. వివేకా హత్య కేసులో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉన్న ఆరుగురు సాక్షులు వివిధ కారణాలతో మరణించడం యాదృచ్ఛికమా? లేక పక్కా ప్లానా? హత్య జరిగిన రోజు ఉదయం హైదరాబాద్‌లోనే ఉన్న జగన్మోహన్ రెడ్డి గంటలో కడప చేరుకునే అవకాశం ఉన్నా సాయంత్రం వరకు ఎందుకు వెళ్లలేదు? ఈ గ్యాప్‌లో ఏఏ సాక్ష్యాలు తారుమారయ్యాయో ప్రజలకు తెలియదా? వైసీపీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని స్వయంగా చెప్పారు.. "రాత్రి రప్పా రప్పా నరికేయాలి.. తెల్లారి పరామర్శకు వెళ్లాలి" అని.

ఇప్పుడు దస్తగిరి కేసులో కూడా అదే జరుగుతోంది. రాత్రికి రాత్రే అంతం చేయడం, పొద్దునే వెళ్లి పరామర్శలు చేయడం.. ఇదేనా మీరు నేర్చుకున్న రాజకీయం? పెద్ద దస్తగిరి ఇంట్లో పోలీసులు జరిపిన సోదాల్లో విస్తుపోయే నిజాలు బయటపడుతు న్నాయి. స్వాధీనం చేసుకున్న భూమి డాక్యుమెంట్లలో సింహభాగం కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆయన కుమారుడు, ఆయన భార్య పేరు మీదనే ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఆ పత్రాల గుట్టు బయటపడిన రోజున ఈ రోజు సాక్షిలో అబద్ధాలు రాసేవారు, సోషల్ మీడియాలో రెచ్చిపోయేవారు ఎక్కడ దాక్కుంటారు?

### వైసీపీ నాయకులవి 'ఆస్కార్' అవార్డుల స్థాయి నటన

మొన్నటి వరకు మన దేశానికి ఆస్కార్ అవార్డులు వచ్చాయని సంతోషపడ్డాం. కానీ నేను ఒక మాట చెబుతున్నాను.. ఈ ప్రపంచంలోని గొప్ప నటులందరికీ ఆస్కార్ అవార్డులు వచ్చి ఉండవచ్చు కానీ, ఆంధ్రప్రదేశ్‌లోని వైసీపీ నాయకులు సినిమాల్లోకి వెళ్లి ఉంటే మాత్రం ఆ అవార్డులన్నీ వీరికే వచ్చేవి. సాటి నటులు ఎవ్వరూ వీరి ముందు సరిపోరు. వీరు చేసే నటన, ఆడే అబద్ధాలు, వేసే వేషాల ముందు ప్రపంచ స్థాయి నటులైనా దిగదుడుపే. రాజకీయాల్లో ఉన్నారు కాబట్టి సరిపోయింది కానీ, లేదంటే ఆస్కార్ అవార్డులన్నీ తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఉండేవి. గతంలో ఎన్నికల ముందు "గిరగిరా తిరుగుతోంది ఫ్యాన్" అని ఒక పాట పాడేవారు. కానీ ఇప్పుడు అర్థమవుతోంది.. అది గిరగిరా తిరిగే ఫ్యాన్ కాదు, గిరగిరా తిరుగుతున్న 'రక్తపు గొడ్డలి'. ఆ గొడ్డలి రిమోట్ కంట్రోల్ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటుంది. ఆ గొడ్డలి ఎప్పుడు ఎవరి మీద పడుతుందో ఎవరికీ తెలియదు. రాజ్యాధికారం కోసం, ఆర్థిక అవసరాల కోసం ఆ గొడ్డలికి పార్టీ లేదు, బంధుత్వం లేదు, చివరికి సొంత కుటుంబ సభ్యులనే మినహాయింపు లేదు. అవసరం తీరాక ఎవరినైనా బలి తీసుకోవడానికి ఆ గొడ్డలి సిద్ధంగా ఉంటుంది. బైరటీస్ గనుల విషయంలో నమ్మి ఆదరించిన వెంకటనర్సయ్యని చంపి రాజకీయ ప్రవేశం చేసిన చరిత్ర వీరిది. ఆ అక్రమ సంపాదనతో రాజకీయాలు మొదలుపెట్టి.. అవసరానికి ఒక ఎస్సీని, ఒక బీసీని, లేకపోతే సొంత కుటుంబ సభ్యుడినో చంపి, వారి శవాల మీద రాజకీయ పదవులు తెచ్చుకోవడం వైసీపీకి అలవాటుగా మారింది.

### అడ్డొచ్చిన వారిని నరికేయడమే మీ నైజం

రాజకీయ ఎదుగుదల కోసం, ఆర్థిక అవసరాల కోసం అడ్డొచ్చిన వారిని అడ్డంగా నరికేయడమే పునాదిగా వైసీపీ రాజకీయం చేస్తోంది. ఈ క్రమంలో సొంత పార్టీ కార్యకర్తలను కూడా బలిపీఠం ఎక్కించడానికి వీరు వెనుకాడరని చెప్పడానికి 'పెద్ద దస్తగిరి' హత్యే నిదర్శనం. మాచర్ల నియోజకవర్గంలో మా పార్టీ కార్యకర్త తోట చంద్రయ్యను వైసీపీ కిరాతకులు చుట్టుముట్టి, "చచ్చేముందైనా మీ నాయకుడి పేరు చెప్పొద్దు" అని బెదిరిస్తే.. "చంపినా సరే జై చంద్రబాబు" అని గర్జించిన సింహం మా చంద్రయ్య. మా కార్యకర్తను నడిరోడ్డుపై గొంతుకోసి చంపితే, మా అధినేత స్వయంగా వెళ్లి ఆయన పాడె మోసి, ఆ కుటుంబానికి అండగా నిలబడ్డారు. అది తెలుగుదేశం పార్టీ సంస్కృతి. కానీ ఇక్కడ చూడండి.. మీ పార్టీ కోసం కష్టపడి, మీ ఎంపీ అవినాష్ రెడ్డి గెలుపు కోసం రాత్రింబవళ్లు పనిచేసిన బీసీ నేత పెద్ద దస్తగిరి హత్యకు గురైతే, మీరు ఎందుకు పరామర్శించలేదు? హత్య జరిగిన మూడు రోజులు మీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి పులివెందులలోనే ఉన్నారు, మీ ఎంపీ అక్కడే ఉన్నారు. నిజంగా ఇది గంజాయి బ్యాచ్ చేసిన పనే అయితే.. ఒక బీసీ కార్యకర్త చనిపోతే పరామర్శించడానికి మీకు మనసు రాలేదా? లేక "మా వాళ్లే చంపుకున్నారు.. ఇప్పుడు వెళ్తే సమాధానం చెప్పలేం" అని భయపడి ఆగిపోయారా? ఒక ఎస్సీనో, బీసీనో చనిపోతే మాకేం సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం మీ నైజం కాదా? వివేకా హత్య కేసులో ఎవరి పాత్ర ఉందో సీబీఐ ఛార్జ్‌షీట్లలో స్పష్టంగా చెప్పింది. పెద్ద దస్తగిరి హత్య వెనుక ఉన్న భూ కబ్జాల బాగోతం, నిందితుల వివరాలు పోలీసులు త్వరలోనే బయటపెడతారు. అనంతబాబు డ్రైవర్ హత్య దారుణం గురించి యావత్ సమాజానికి తెలుసు. నేను మళ్ళీ చెబుతున్నాను.. ప్రపంచంలో ఉన్న నటులందరూ ఊపిరి పీల్చుకోవాలి. ఎందుకంటే ఈ వైసీపీ నాయకులు రాజకీయాల్లో ఉన్నారు కాబట్టి మీకు ఆస్కార్ అవార్డులు దక్కుతున్నాయి. వీళ్లు కనుక సినిమాల్లోకి వస్తే మీ ఉనికి ఉండేది కాదు. అంతటి ఘోరమైన నటన వీరిది. వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఒకటే హెచ్చరిక.. మీ పార్టీకి తన, పర అనే భేదం లేదు. రాజకీయ, ఆర్థిక అవసరాలు వస్తే మిమ్మల్ని కూడా లేపేయడానికి వారు వెనుకాడరు. రక్తపు పునాదుల మీద నిర్మించిన ఇలాంటి పార్టీలు రాష్ట్ర రాజకీయాల్లో ఉంటే సామాన్యుల బతుకులకు గ్యారెంటీ ఉండదు. ప్రజలారా ఆలోచించండి.. అబద్ధాలను, హత్యలను అలవాటుగా మార్చుకున్న ఈ రాక్షస పార్టీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని విజ్ఞప్తి చేశారు.

## ‘దిశ’ లేని గతానికి...


# దశ చూపిన ‘శక్తి’

- మహిళా భద్రతలో సరికొత్త విప్లవం
- ‘శక్తి’ యాప్‌తో నేరగాళ్ల గుండెల్లో వణుకు
- ఏపీ పోలీసుల మెరుపు వేగం
- ఎనిమిది నిమిషాల్లోనే మృగాడి ఆట కట్టించిన ఖాకీలు




కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత కేవలం కాగితాలకో, ప్రకటనలకో పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ‘జీరో టాలరెన్స్’ విధానం నేడు మహిళలకు కొండంత అండగా నిలుస్తోంది. తాజాగా మంగళగిరిలో జరిగిన ఘటన ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ ఎంతటి అప్రమత్తతతో ఉందో ప్రపంచానికి చాటిచెప్పింది.


బెంగళూరు నుంచి రైలులో ప్రయాణించి తెల్లవారుజామున విజయవాడ చేరుకున్న ఒక యువతి అక్కడి నుంచి గుంటూరు వెళ్లేందుకు ఆటో ఎక్కినప్పుడు ఆ డ్రైవరే మృగమై ఆమెపై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. నిర్మానుష్య ప్రాంతంలో ఎదురైన ఆ భయంకర పరిస్థితిలో ఆ యువతి ఏమాత్రం అధైర్యపడకుండా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ‘శక్తి’ (SHAKTI) యాప్ ద్వారా పోలీసులను ఆశ్రయించింది. కేవలం ఎనిమిది నిమిషాల వ్యవధిలో మంగళగిరి రూరల్ పోలీసులు జీపీఎస్ ఆధారంగా ఆటోను వెంటాడి నిందితుడిని పట్టుకోవడంతో ఆ యువతి సురక్షితంగా బయటపడింది. సకాలంలో పోలీసులు స్పందించిన తీరు, వారికి సహకరించిన అత్యాధునిక సాంకేతికత నేడు రాష్ట్రంలోని ప్రతి మహిళలోనూ ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది.






### దశ లేని ‘దిశ’

గత ప్రభుత్వ హయాంలో మహిళల భద్రతను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకున్న తీరును చూస్తే సామాన్యులకు భయం వేస్తోంది. ‘దిశ’ యాప్ అంటూ వేల కోట్ల ప్రజాధనంతో భారీ ప్రచార ఆర్భాటాలు చేశారు. కానీ మహిళల రక్షణకు కనీసం ‘దిశ’, ‘దశ’ లేకుండా చేశారు. ఆ చట్టానికి కనీసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం తెచ్చుకోవడంలో విఫలమవడమే కాకుండా రాజ్యాంగబద్ధమైన అనుమతులు లేకపోయినా కేవలం ‘బ్రాండింగ్’ కోసం కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. మహిళల కోసం క్షేత్రస్థాయిలో ఏమీ చేయకపోయినా అద్భుతాలు చేసినట్టు రంగురంగుల ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టించారు.




### చట్టబద్ధత లేని ‘దిశ’ చట్టం

గత ప్రభుత్వం తీసుకువచ్చిన ‘దిశ’ చట్టం అనేది ఒక రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ కంటే రాజకీయ ప్రచారానికే ఎక్కువగా ఉపయోగపడింది. రాష్ట్రపతి ఆమోదం లేని చట్టాన్ని అమలు చేస్తున్నట్టు నమ్మించి రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లకు రంగులు వేయడం, బోర్డులు మార్చడం మీద పెట్టిన శ్రద్ధ.. నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయడంలో చూపలేదు. కేవలం 21 రోజుల్లోనే శిక్షలు పడతాయని ఊదరగొట్టిన మాటలు బాధితుల ఆశలపై నీళ్లు చల్లడమే కాకుండా నేరగాళ్లకు వ్యవస్థలపై భయం లేకుండా చేశాయి.

### నిర్వీర్యమైన రక్షణ వ్యవస్థలు...

ఆపదలో ఉన్నప్పుడు స్పందించే వ్యవస్థలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఫోన్ చేస్తే గంటల తరబడి పోలీసులు రాని పరిస్థితి, పెట్రోలింగ్ వాహనాలకు డీజిల్ లేని దుస్థితి నాటి పాలనలో కనిపించాయి. రక్షణ కోసం కేటాయించిన నిధులను సైతం ప్రచార చిత్రాలకు, ఫొటో షూట్‌లకు మళ్లించడంతో మహిళలు ఆపదలో ఉన్నప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక అన్యాయానికి గురయ్యారు. ఒక రకంగా చెప్పాలంటే... మహిళల భద్రతను గాలికి వదిలేసి ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లదీశారు.

### మభ్యపెట్టే బ్రాండింగ్

కోట్ల రూపాయల ప్రజాధనాన్ని యాప్ డౌన్‌లోడ్‌ల కోసం ప్రచారాల కోసం ఖర్చు చేశారు కానీ, ఒక్క బాధితురాలికి కూడా ఆ యాప్ ద్వారా సకాలంలో సహాయం అందిన దాఖలాలు చాలా తక్కువ. రాజ్యాంగబద్ధమైన అనుమతులు లేవని తెలిసి కూడా, ప్రజలను మభ్యపెట్టడం కోసం కేవలం ‘దిశ’ అనే పేరును వాడుకున్నారు. భద్రత కంటే భజనకే ప్రాధాన్యత ఇచ్చిన ఆ నాటి విధానాల వల్ల రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగాయే తప్ప తగ్గలేదు.

### కూటమి ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ

ప్రజలు కోరుకునేది ప్రచార ఆర్భాటాలు కాదు, ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలిచే ధైర్యం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అటువంటి తప్పుడు ప్రచారాలకు పోకుండా శాస్త్రీయంగా మరియు అత్యంత వేగంగా స్పందించే ‘శక్తి’ వంటి పటిష్టమైన వ్యవస్థలను క్షేత్రస్థాయిలోకి తీసుకువచ్చింది. నేరాలను నియంత్రించేందుకు కేవలం యాప్‌లకే పరిమితం కాకుండా బహుముఖ వ్యూహాలను అమలు చేస్తోంది. అధికారం చేపట్టిన నాటి నుంచి మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. మహిళలపై నేరాలు, గూజూరా కేసుల్లో ఏకంగా 343 శిక్షలు అమలయ్యేలా చర్యలు తీసుకుంది. వీటిలో 5 మరణదండనలు, 91 జీవిత ఖైదులు ఉండటం నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. డ్రోన్ పహారా ద్వారా నాలుగు వేలం మందికి పైగా ఈవ్‌టీజర్లను గుర్తించడం, అత్యవసర స్పందన సమయాన్ని (Response Time) కేవలం 8–10 నిమిషాల మధ్యకు తీసుకురావడం పోలీసుల సమర్ధతకు నిదర్శనం. 670 మంది తప్పిపోయిన బాలికలను, 1,053 మంది మహిళలను పోలీసులు క్షేమంగా గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించారంటే వ్యవస్థ ఎంత పటిష్టంగా పని చేస్తోందో అర్థం చేసుకోవచ్చు.

పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ మహిళలకు భరోసా కల్పిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,240 సెక్సువల్ ఆఫెండర్ షీట్స్ ఓపెన్ చేయడం వల్ల వేధింపులు తగ్గి మహిళల ఆత్మహత్యాయత్నాలు 59% మేర తగ్గాయి. అంతే కాకుండా 12.5 లక్షల మంది బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ ఇవ్వడం... పాఠశాలల్లో 17,576 మంది ‘శక్తి వారియర్లను’ సిద్ధం చేయడం ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకొస్తున్నారు. 24,265 పాఠశాలల్లో ‘గుడ్ టచ్–బ్యాడ్ టచ్’పై అవగాహన కల్పిస్తూ చిన్నారుల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఫోరెన్సిక్ ఆధారిత దర్యాప్తులు, సీసీ టీవీల నిఘా, సోషల్ మీడియా అనర్థాలపై అవగాహన కల్పిస్తూ కూటమి ప్రభుత్వం మహిళా రక్షణలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

మంగళగిరి ఘటనతో నిరూపితమైన ఈ రక్షణ వ్యవస్థను ప్రతి మహిళా వినియోగించుకోవాలని, ‘శక్తి’ యాప్ వంటి సాంకేతికతను ఆయుధంగా మలచుకోవాలని ప్రభుత్వం పిలుపునిస్తోంది.

**మీ వెంటే ‘శక్తి’... మీ వెంటే మీ రక్షణ...**

**- స్వరూప, అనలిస్ట్**
**నాలెడ్జ్ సెంటర్**

## మలేరియా రహిత జిల్లాలుగా

# బాపట్ల, పశ్చిమగోదావరి, కోనసీమ

- త్వరలో కేంద్రానికి ప్రతిపాదనలు
- 2024-25 నుంచి తగ్గుముఖం పట్టిన కేసులు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- నేడు ప్రపంచ మలేరియా దినోత్సవం

విజయవాడ (చైతన్య రథం): రాష్ట్రంలో మలేరియా జ్వరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా బాపట్ల, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాలను మలేరియారహిత జిల్లాలుగా ప్రకటించేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపబోతున్నామని ప్రకటించారు. 2024-25 నుంచి మలేరియా జ్వరాల కేసులు రాష్ట్రంలో తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు. 2024-25లో 7,871 మలేరియ కేసులు రాగా, 2025-26లో 7,199 కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు (16 వారాలు) 899 కేసులు నమోదైనట్లు చెప్పారు. కిందటేడాది ఇదే సమయంలో 1,783 కేసులు వచ్చాయన్నారు. 2030 నాటికి మలేరియా కేసులు గణనీయంగా తగ్గించేందుకు పకడ్బందీగా రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా చర్యలు చేదుతున్నామని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని మంత్రి ఒక ప్రకటన జారీచేశారు.

**వర్షాలు పురస్కరించుకుని దోమల వ్యాప్తి నిరోధక 'స్ప్రే' కార్యక్రమాలు**

రాబోయే వర్షాలు దృష్టిలో ఉంచుకుని 'ఇండోర్ రెసిడ్యువల్ (స్ప్రే)' కార్యక్రమాన్ని చేబట్టబోతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇళ్లల్లోని గోడలు, పైకప్పు భాగంలో క్రిమి సంహర క మందును (స్ప్రే చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వీలవుతుందని వెల్లడించారు. క్రిమిసంహారక మందు కొనుగోలు, పిచికారీ, ఇతర ఖర్చుల కింద కలిపి ఏడాదికి రూ.10 కోట్ల వరకు వ్యయం చేస్తున్నామని తెలిపారు. మలేరియా జ్వరాల కేసులు అధికంగా ఉండే ముఖ్యంగా గిరిజన ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం జిల్లాల్లో '(స్ప్రే' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సదరు ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా '(స్ప్రే' కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి చేపట్టామని తెలిపారు. ఇవి కాకుండా ఎంపికచేసిన మరో



13 జిల్లాల్లోనూ మే 15 నుంచి దశల వారీగా ప్రారంభించి, ఆగస్టు 30 నాటికి '(స్ప్రే' కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ 13 జిల్లాల్లో శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, మర్కాపురం, నంద్యాల, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, ఏలూరు, మన్యం, ఎన్టీఆర్, తిరుపతి, చిత్తూరు జిల్లాలున్నాయి. ఈ (స్ప్రే కార్యక్రమ నిర్వహణకు రూ.4.5 కోట్లు, పిచికారి మందు కొనుగోలు కోసం రూ.4.80 కోట్ల వరకు (అల్ఫా సైపర్ మెత్రిన్, మలాథియాన్ మందు) ఖర్చు పెడుతున్నామన్నారు. ఇతర ఖర్చుల కింద కలిపి మొత్తం రూ. 10 కోట్ల వరకు వ్యయం చేస్తున్నామని మంత్రి వివరించారు.

**ప్రతి వెయ్యి జనాభాలో రెండు కేసులు నమోదైన గ్రామాల్లో 'స్ప్రే'**

ప్రతి వెయ్యి జనాభాలో రెండు కేసులు నమోదైన గ్రామాల్లో ఈ (స్ప్రే కార్యక్రమాన్ని చేబడుతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే బాపట్ల, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలను మలేరియా రహిత జిల్లాలుగా ప్రకటించేందుకు అవసరమైన ప్రతిపాదనలను కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ జిల్లాల్లో వరుసగా మూడేళ్ల నుంచి కేసులు నమోదుకాలేదని, బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారి ద్వారా మలేరియా కేసులు బయటపడ్డాయన్నారు. మలేరియా రహిత జిల్లాలుగా ప్రకటించేందుకు పంపాల్సిన ప్రతిపాదనలు ఎలా ఉండాలి? ఎటువంటి ఆధారాలు సమర్పించాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, అధికారులకు శిక్షణ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చేనెల వెళ్లే ప్రతిపాదనలు అనుసరించి, కేంద్ర బృందం ఈ మూడు జిల్లాల్లో పర్యటిస్తుందని తెలిపారు. నిశిత పరిశీలన అనంతరం కేంద్ర ప్రభుత్వం 'మలేరియా ఎలిమినేషన్'పై ప్రకటన చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మందిలో 0.15 చొప్పున కేసులు వస్తున్నాయి. ప్రతి వెయ్యి మంది జనాభాకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 3.46, పార్వతీపురం మన్యం జిల్లాలో 1.95 చొప్పున కేసులు ఉన్నాయి.

ఇప్పటికే రాష్ట్రంలో దోమల తెరల పంపిణీని ప్రారంభించామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇప్పటివరకు అల్లూరి సీతారామరాజు, పోలవరం, మన్యం జిల్లాల్లో పంపిణీ పూర్తయ్యే దశలో ఉందని పేర్కొన్నారు. మొత్తమ్మీద రాష్ట్ర వ్యాప్తంగా 1.95 లక్షల కుటుంబాలు, విద్యార్థుల వసతి గృ హాలకు అందచేసే 2.55 లక్షల దోమ తెరలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మలేరియా జ్వరాలు, దాని ప్రభావం, తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఆసుపత్రుల్లో ఉన్న వైద్య సేవల వినియోగం తెలియచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# మహిళల అక్రమ రవాణాను అరికట్టండి

- మహిళల రక్షణను బలోపేతం చేయండి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ



విజయవాడ (చైతన్య రథం): విజయవాడ స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాల్‌లో శుక్రవారం '(ట్రాఫికింగ్‌ను అరికట్టండి- రక్షణను బలోపేతం చేయండి' అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు, పిల్లలను లైంగిక దోపిడీ కోసం అక్రమ రవాణా (ట్రాఫికింగ్) చేయడం తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందన్నారు. యాంటీ-హ్యూమన్ ట్రాఫికింగ్ చర్యల ద్వారా ఈ సమస్యను అరికట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. బాధితులకు భరోసా కల్పించడం, వారికి రక్షణ కల్పించడం సమావేశం ముఖ్య లక్ష్యమని తెలిపారు. బాధితులతో, ముఖ్యంగా ట్రామాలో ఉన్న వారితో ఎలా మాట్లాడాలి? కేసులను ఎలా విచారించాలి? వారినుంచి కీలక సమాచారాన్ని ఎలా సేకరించాలి? వంటి అంశాలపై సమగ్రంగా కార్యక్రమంలో అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 126 ట్రాఫికింగ్ కేసులు నమోదయ్యాయని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పరిస్థితులు మెరుగ్గా ఉన్నప్పటికీ కేసుల సంఖ్యను తగ్గించడంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సాంకేతికతను ఎక్కువగా ఉపయోగించడంతోపాటు శక్తి యాప్, ఇతర డిజిటల్ సాధనాల ద్వారా నిందితులను త్వరగా గుర్తించడం, కేసుల విచారణను వేగవంతం చేయడంవంటి అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. నిందితులకు శిక్ష పడేలా చేయడంలో విభాగాల మధ్య సమన్వయం పెంచుకోవడం అవసరమని, ఉద్యోగాల పేరుతో, ప్రేమ పేరుతో జరిగే మోసాలు మరియు బలవంతపు కార్మికుల అక్రమ రవాణాను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు, అప్రమత్తత ద్వారా అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించవచ్చని, ఈ సమావేశం ద్వారా అధికారులకు ఉన్నతమైన దర్యాప్తు పద్ధతులు నేర్పడమే కాకుండా రాష్ట్రంలో కేసుల తీవ్రతను తగ్గించడంపై దృష్టి పెట్టామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.

ఆర్పీఎఫ్ ఎస్పీ షణ్ముఖం మాట్లాడుతూ... మాజీ ఐపీఎస్ అధికారి పిఎం నాయర్ శిక్షకుడిగా వ్యవహరించి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సమావేశంలో రైల్వే డివిజనల్ మేనేజర్, ఆర్పీఎఫ్, జీఆర్పీ, మహిళా అభివృద్ధి శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గంటా

## ● పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే




విశాఖపట్నం (చైతన్యరథం): భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ సమస్యలపై నియోజకవర్గం ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. మౌలిక సమస్యలు పరిష్కరించాలని పలువురు ఆయన్ను కోరారు. పీఎం పాలెంలో వైసీపీ నాయకుడొకరు తమ భూమి ఆక్రమించి బెదిరిస్తున్నారని ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ఫ్లాట్ విక్రయిస్తానని అడ్వాన్స్ తీసుకుని కానిస్టేబుల్ మోసం ఒక కుటుంబం ఎమ్మెల్యేకు మొర పెట్టుకుంది. ఈ రెండు విషయాలను సీరియస్‌గా తీసుకుని పరిష్కరించాలని పోలీస్ అధికారులకు చెప్పారు. కొండవాలు ప్రాంతంలో తల దాచుకోవడానికి 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న రేకుల షెడ్లు శిథిలమైపోయాయని.. మరమ్మత్తులకు సింహాచలం దేవస్థానం అనుమతి ఇవ్వని కారణంగా కూలిపోయే స్థితికి చేరుకున్నాయని వరాహగిరి కాలనీ వాసులు గంటా దృష్టికి తీసుకువచ్చారు. భీమిలి నియోజకవర్గంలో అనేక కంపెనీలు ఏర్పాటు కానున్న నేపథ్యంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇద్దరు యువకులు కోరారు. పరిష్కార వేదికలో చేసిన ఫిర్యాదులకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపించాలని సిబ్బందికి సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## ● ప్రతి అర్జీని పరిష్కరించాలన్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజాదర్బార్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామంలో శుక్రవారం AMC చైర్మన్ లోతా లక్ష్మణరావు సౌజన్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతీ దరఖాస్తుదారులు యొక్క సమస్యను క్షుణ్ణంగా విని సత్వర న్యాయం చేయాలని కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు మౌలిక సదుపాయాలు కల్పన కోసం వినతులు రాగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. భూ సంబంధ సమస్యలపై పలువురు విన్నవించారు. 516 జు రహదారి విస్తరణ పనుల్లో నష్టపరిహారం చెల్లించాలని పలువురు కోరగా స్పందించిన ఆమె పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలు ఆమె దృష్టిలో పెట్టగా వెంటనే సంబంధిత అధికారులు చరవాణీలో మాట్లాడి పరిష్కారం చేశారు. సామాజిక పింఛన్లు తదితర సమస్యలపై త్వరలోనే కూటమి ప్రభుత్వం మంచి శుభవార్త చెబుతోందని చెప్పారు. దరఖాస్తు దారులు వారి యొక్క దరఖాస్తులపై చరవాణి నంబర్, ఆధార్ కార్డు నంబర్ ఖచ్చితంగా వేయాలని సూచించారు. పలు సమస్యలను ఆయా శాఖాధికారులకు ఆమె సిఫార్సు చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.

### కార్యకర్తల కష్టాలు మరువలేను, అందరికీ సముచిత స్థానం ఇస్తాం

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు APIIC డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు చైర్మన్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్యకర్తల మనోభీష్టం ప్రకారం నడుచుకుంటానని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు, కష్టాలు నేరుగా చూసిన దానిని అని అందరినీ బాధ్యతగా చూస్తానని భరోసా ఇచ్చారు.

# వైసీపీ దళిత ద్రోహుల్ని కఠినంగా శిక్షించాలి

రంపచోడవరం (చైతన్యరథం): వైసీపీ, దళిత ద్రోహి అనంతబాబును వెంటనే అరెస్టు చేయాలని దళిత నాయకులు మరియు కూటమి పార్టీ శ్రేణులు భారీ నిరసన చేపట్టారు. దళిత ద్రోహి అనంత సత్య ఉదయ్ భాస్కర్, అతని భార్య, సహకారులను వెంటనే అరెస్ట్ చేయాలని రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ ఆధ్వర్యంలో రంపచోడవరం అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అడబాల బాపిరాజు, గోళ్ల చంటిబాబు తదితరులు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అనంత బాబు తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్ష్యాలను తారుమారు చేయడానికి తీవ్రమైన కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. కోర్టులో తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపేస్తామని, డబ్బులు తీసుకుని నోరు మూసుకుని ఉండాలని, లేని పక్షంలో శవాలు కూడా దొరక వని సాక్షులను అనంతబాబు అనుచరులు భయ పెడుతున్నారని వారు ఆక్షేపించారు.

# మా జీతాలు ఇప్పించండి... ప్రజాదర్బార్‌లో గిడ్డి ఈశ్వరికి విన్నవించిన అకా వర్కర్లు



పాడేరు (చైతన్యరథం): తమకు కొద్ది కాలంగా జీతాలు చెల్లించడం లేదని ప్రభుత్వంతో మాట్లాడి తమ బకాయిలను ఇప్పించాలని ఆశా కార్యకర్తలు గిడ్డి ఈశ్వరిని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పాడేరులోని ఈశ్వరి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. అనేకమంది ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు ఈ గ్రీవెన్స్‌కు హాజరయ్యారు. చాలా కాలంగా ప్రభుత్వం తమకు వేతనాలు చెల్లించడం లేదని గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య విషయంలో నిరంతరం సేవలందిస్తున్న తమకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆశ వర్కర్లుకి విన్నవించారు. ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన వేతనాలు ఖాతాల్లోకి జమాయేలా చూస్తామని ఈ సందర్భంగా ఈశ్వరి వారికి హామీ ఇచ్చారు. ఈ గ్రీవెన్స్‌కు మహిళలు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను విన్నవించారు. నూతన పెన్షన్లు మంజూరు చేయాలని తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఆదుకునే ప్రయత్నం చేయాలని మరి కొందరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించేలా కృషి చేయాలని ఇంకొకరు గ్రీవెన్స్‌లో విన్నవించారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ●ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే లక్ష్యంగా నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం వాడబాయి, చింతలపాడు, రేగిడి గ్రామాలకి చెందిన పత్తిక యమున, కిల్లక సుస్మిత, నిమ్మక సీతారాం అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారనే విషయం ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు దృష్టికి రావడంతో, వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయమందేలా కృషి చేసి, సహాయనిధి నుండి పత్తిక యమునకి 32,000, కిల్లక సుస్మితకి 33,191, నిమ్మక సీతారాంకి 61,400 రూపాయల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందించిన ఆర్థిక సహాయమే అందుకు నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, ఏఎంసీ చైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు, గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మాజీ మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, తోటపల్లి దైవస్థానం డైరెక్టర్ ఆరిక జానకి, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, నిమ్మక సింహాచలం, తాడంగి లక్ష్మణరావు, నాయకులు చిన్నా, దామోదర్ రావు, రాజేష్, కొండలరావు, సుదర్శన్ రావు, కామేష్, రాజేష్, మనోహర్, క్రాంతికుమార్, శాంతి, రవి, లక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన పసుపు జెండా ఎగిరేలా పనిచేయాలి

## ●అనంతగిరి మండల కేడర్ సమావేశంలో టీడీపీ సియ్యారి దొన్ను దొర సూచన



విజయనగరం (చైతన్యరథం): గ్రామ గ్రామాన పసుపు జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త పని చేయాలని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర సూచించారు. అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన కేడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దొన్ను దొర మాట్లాడుతూ... పార్టీ నిర్మాణంలో బూత్ ఇన్‌ఛార్జ్‌లు గ్రామ అధ్యక్షులు కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ ఇన్‌ఛార్జ్‌లు ఎంత క్రియాశీలక పాత్ర పోషిస్తే పార్టీ అంతా బలోపేతం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. క్యాడర్ సమావేశానికి ఎవరో దుమ్మా కొట్టొద్దని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో విజయావకాశాలపై ఇప్పటికే బూత్ ఇన్‌ఛార్జ్‌లు ఓ అంచనాకు రావాలని ఆ విధంగా పనిచేయాలని సూచించారు. లోకేష్‌తో భూత్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు, జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి, పి.లక్ష్మణ్, బిజెపి మండల అధ్యక్షుడు అడల్ సోమరాజు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు రవీంద్ర అధికార ప్రతినిధి రాధిక, గేమేలి బీమలమ్మ, లేబర్ బోర్డ్ డైరెక్టర్ జోగులు, క్లస్టర్ ఇంచార్జ్ సందీప్, బిడ్డ మహేష్, మండల ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు మాజీ సర్పంచ్ ఈశ్వరరావు, మండల ఆర్గనైజ్ సెక్రెటరీలు జె.చిట్టిబాబు భీమవరపు గంగులు తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధికి ముప్పు : సానా సతీష్ బాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముప్పుగా మారుతున్నాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఎన్ని అడ్డంకులు వచ్చినా రాష్ట్ర పురోగతిని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. దళితులపై జరుగుతున్న హింసకు బాధ్యులైన వారిని రక్షించే విధంగా వైఎస్ఆర్సిపి వ్యవహరిస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి కుల వివాదాలను రెచ్చగొట్టడం, హత్య రాజకీయాలను ప్రోత్సహించడం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలకు పాల్పడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేయడం ద్వారా తమ అభిప్రాయాన్ని ప్రజలు వెల్లడించారన్నారు. ఇటీవల వీళ్ళ కరపత్రిక ప్రచురించిన కథనాల ద్వారా కాపు, కమ్మ వంటి కులాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# గొడ్డలి పార్టీ అరాచకాలను అరికట్టాలంటూ కడియంలో మహాధర్నా

## ●సాక్షి యాజమాన్యంపై చర్యలు కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



కడియం (చైతన్యరథం): సాక్షి మీడియా అడ్డం పెట్టుకుని గొడ్డలి పార్టీ చేస్తున్న అరాచకాలను అరికట్టాలంటూ తూర్పుగోదావరి జిల్లా కడియంలో కూటమి నేతలు మహాధర్నా నిర్వహించారు. కడియం మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మహాధర్నా కు రాజమహేంద్రవరం రూరల్, కడియం, ధవలేశ్వరం, సిటీ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాటల వక్రీకరిస్తూ రాష్ట్రంలో కుల రాజకీయాలు ప్రేరేపించే విధంగా సాక్షిలో అడ్డగోలు రాతల రాయడంపై మండిపడ్డారు. కాపులకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే మాట్లాడినట్లు చిత్రీకరించారన్నారు. ఇలాంటి సంఘ వ్యతిరేకధోరణి మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. సీనియర్ ఎమ్మెల్యే గోరంట్లపై విషం కక్కడం మంచి పరిణామం కాదని ఎంపీపీ ప్రసాద్ పేర్కొన్నారు. వైసిపి పాలన లో పవన్ కళ్యాణ్ ను, కాపులను టార్గెట్ చేస్తూ అంబటి రాంబాబు పేర్ని నానిలతో ఆవాకులు, చవాకులు పేలించిన గొడ్డలి పార్టీ ఇప్పుడు కూడా అదే పందా అనుసరిస్తుందన్నారు. రాజకీయాల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొని ముందుకొచ్చిన గోరంట్లపై మీ ఎత్తులు చెల్లబాటు కావని రూరల్ మండల టిడిపి కాపు నేత పిన్నమనేని ఈశ్వరుడు పేర్కొన్నారు.అనంతరం కడియం టిడిపి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ప్ల కార్డులు ప్రదర్శించారు. బొబ్బిలి బ్రిడ్జి సెంటర్లో జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో పాటు విషపు రాతలు రాస్తున్నారంటూ సాక్షి పత్రికలను,ప్ల కార్డులను తగలబెట్టారు. సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కడియం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, కడియం రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, తూము శీనివాస్ తదితరులు ఉన్నారు.

# రాజకీయాల కోసం అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించం

## ● మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ జవాబుదారీగా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తుల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. మచిలీపట్నంలో 409 అర్జీలు వచ్చాయి. శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాం. 57 దరఖాస్తులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. ముఖ్యంగా పెన్షన్లు, ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేలో జాబ్ మేళా నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ, ఫిషరీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం. రిజిస్టర్ చేసుకున్నవారికి ఉద్యోగ అవకాశాలతో పాటు శిక్షణ కూడా అందించేలా చర్యలు తీసుకుంటాం.

**రాజకీయం కోసం ఏదోక రాద్ధాంతం**

నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే.. కొంత మంది రాజకీయం కోసం ఏదో ఒక రాద్ధాంతం సృషించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. బందరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కూడా వెనుకాడకుండా వ్యవహరించడం దుర్మార్గం. పోర్టు రోడ్డులో ప్రధాన సమస్య మురుగు నీరు. అక్కడ గేదెలు ఎక్కువగా తిరుగుతుండడం, మురుగు పొలాల్లోకి వెళ్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ డ్రైనేజీ నీటి సమస్య పరిష్కారం కోసం రూ.50 కోట్ల వ్యయంతో రెండు ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. బందరు కోట నుండి పోర్టు రోడ్డు వైపు వెళ్లే మురుగు మొత్తాన్ని శుద్ధి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎంత పెద్ద వర్షం వచ్చినా మురుగు నీరు బందరులోకి రాకుండా చర్యలు తీసుకుంటే.. బందరు మునిగిపోతోందంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అభివృద్ధి చేయడం చేతకాదు, నిధులు తీసుకురావడం చేతకాదు. ఎవరైనా అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేయడం. ప్రజలకు మంచి చేస్తుంటే అండగా నిలవాల్సింది పోయి దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు.

**ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేసి చూపిస్తాం**

మా తాత ముత్తాతల నుండి ఉన్న పొలాల కోసం నేడు ముంచేస్తున్నామంటూ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి రైతులు, ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బందరు మొత్తం మొక్కలు పెట్టిస్తే.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మీటింగుల పేరుతో చెట్లు మొత్తం నరికేశారు. రోడ్లు మొత్తం అభివృద్ధి చేస్తున్నాం. కూటమి ప్రభుత్వానికి తెలిసిందంతా అభివృద్ధి చేయడమే. మీలా మాకు అభివృద్ధిని అడ్డుకోవడం, విధ్వంసం సృష్టించడం చేతకాదు. ఎన్ని విమర్శలు చేసినా, అధికారుల్ని బెదిరించినా, కులం పేరుతో కుట్రలకు పాల్పడినా.. మేం అభివృద్ధి వైపే అడుగులేస్తాం. అధికారుల్ని బెదిరించడం, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టి రచ్చ చేయడం తప్ప పేర్ని ముఠా సాధించిందేంటి? డ్రైనేజీని పూర్తి చేస్తాం. రోడ్ల పనులు చేస్తాం. పంచాయతీలకు రోడ్డు సదుపాయాలు కల్పిస్తాం. రూ.20 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. పోలాటితిప్ప నుండి గరాలదిబ్బ రోడ్డు, నడమేరు-కొండేరు బ్రిడ్జికి రూ.18 కోట్లు మంజూరయ్యాయి. ఆ పనుల్ని కూడా ప్రారంభించుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని చేపట్టామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం చింతపల్లిలో, క్రోసూరు మండలం బాలమర్రులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని దానిని సరి చేసేందుకు కూటమి ప్రభుత్వానికి సంవత్సరం పెట్టిందన్నారు. అనంతరం గ్రామాలకు లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడి నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల వద్ధకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లను నిర్మించడంతో పాటు డొంక రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే చినరాజప్ప



పెద్దాపురం (చైతన్యరథం): నియోజకవర్గం, సామర్లకోట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని, వైసీపీ పాలనలో అస్థవ్యస్థంగా మారిన పాలనను 20 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టడం జరిగిందని, వైసీపీ పాలనలో అథపాతాళానికి పడిపోయిన రాష్ట్రం ఇప్పుడిప్పుడు అభివృద్ధి వైపు దూసుకుపోతుందని, రాబోయే రోజుల్లో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, సామర్లకోట పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, సామర్లకోట టీడీపీ మండల అధ్యక్షుడు మూసిరెడ్డి శ్రీరాములు, ఆడబాల కుమారస్వామి, కంటే బాబు, స్టేట్ వాణిజ్య విబాగం సెక్రెటరీ యార్లగడ్డ చిన్ని, సామర్లకోట మార్కెట్ కమిటీ చైర్మన్ అందుకుల జార్జ్ చక్రవర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు మొయిళ్ళ కృష్ణమూర్తి, నూనె రామారావు, కౌన్సిలర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి

## ●ఏలూరు పట్టణంలో పాదచారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ



ఏలూరు (చైతన్యరథం): స్ఫూర్తిదాయకమైన సేవలకు హేలాపురి ప్రజలు ఆదర్శవంతమైన అడుగులు వేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పాదచారులు, వాహనదారుల సౌకర్యార్థం ఏలూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తానిచ్చిన పిలుపును అందుకున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆదర్శనీయమని ప్రశంసించారు. ఎండలు మండుతోన్న తరుణంలో మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా సమిష్టిగా పాటుపడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి సూచించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో అందుకు తగ్గట్టుగానే చలివేంద్రాల సంఖ్య కూడా పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాసరావు, డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళి, డివిజన్ ప్రెసిడెంట్ మోహన్ బోస్లే తదితరులు పాల్గొన్నారు.

# రామవరప్పాడులో 'ప్రజాదర్బార్' కార్యక్రమం

## ● అధికారులతో కలిసి ప్రజల నుంచి భారీ సంఖ్యలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహించారు. అధికారులతో కలసి ప్రజల నుంచి భారీ సంఖ్యలో అర్జీలు స్వీకరించారు. కొంతమంది సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామవరప్పాడు వంటి గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తేనే తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం జనగణన ప్రక్రియ కారణంగా ఈ విలీనం ఆలస్యమవుతోందని, వచ్చే ఏడాది మార్చి తర్వాత ముఖ్యమంత్రితో చర్చించి విలీనం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి పటేల్ నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో సీసీ డ్రైన్ల నిర్మాణానికి రూ.2.50 కోట్లు కేటాయించామని తెలిపారు. అలాగే పటేల్ నగర్ రోడ్లకు రూ.65 లక్షలు, హనుమాన్ నగర్ అంతర్గత రోడ్లకు రూ.60 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు చెప్పారు. మొత్తం రూ.4.19 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో మెలిగి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో పార్టీ శ్రేణులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జీవీ పాల్గొని ప్రసంగించారు. పార్టీకి కార్యకర్తలే పునాది అని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకెళ్లాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నిరంతరం ప్రజల చెంతనే ఉండాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడలో ఆక్వా ఇండస్ట్రీ అభివృద్ధి బాధ్యత నాది : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## ●నందివాడ మండల ఆక్వా రైతుల సమావేశం



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గంలో ఆక్వా ఇండస్ట్రీ అభివృద్ధి బాధ్యత నాదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల అన్నారు. నియోజకవర్గానికి 49 శాతం ఆదాయం అందించే ఆక్వా అభివృద్ధికి రైతుల సూచనలు సలహాలు పాటిస్తానన్నారు. నందివాడ మండల ఆక్వా రైతుల సమావేశం గుడివాడ బంటుమిల్లి రోడ్డులోని తాళ్లూరి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు. 30 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరిగే నందివాడ మండలంలో దశాబ్దం తర్వాత ఏప్రిల్ నెలలో నీళ్లు అందించినందుకు ఆక్వా రైతులందరూ ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధాలు, టారిఫ్‌ల ప్రభావంతో నష్టాల్లో ఉండి, సాగు ఆందోళనగా ఉన్న సమయంలో, నీరు అందించడమే కాకుండా అనేక సమస్యలు పరిష్కారం అయ్యేలా, ఎమ్మెల్యే రాము అందించిన సహకారం ఎనలేనిదని సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు ఎమ్మెల్యే రామకు ధన్యవాదాలు చెప్పారు.

అనంతరం ఆక్వా రైతులు విద్యుత్ సబ్సిడీ, తదితర సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. మత్స్య శాఖ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము... ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించామని, మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... గుడివాడ నియోజకవర్గంలో 49 శాతం ఆదాయం అందిస్తున్న ఆక్వా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అలాంటి రైతులు కష్టాల్లో ఉంటే చూస్తూ ఊరుకోననీ, రైతులందరూ ఐక్యంగా కలిసి ముందుకు వస్తే సమస్యలను పరిష్కరించడం పెద్ద విషయం కాదని భరోసా ఇచ్చారు.

ముఖ్యంగా రైతులు కూడా బాధ్యతగా చేయాల్సిన కొన్ని పనులు కూడా అవగాహనతో చేయాలన్నారు. ముఖ్యంగా ఆక్వా డిజిటలైజేషన్ ప్రాజెక్ట్‌లో ప్రతి రైతు నమోదు చేసుకోవాలనీ, ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా నందివాడ మండలంలో మొదలుపెడితే 65% మాత్రమే రిజిస్ట్రేషన్ జరగడం తనను అసంతృప్తికి గురి చేసిందన్నారు. ప్రాజెక్టు నమోదులో రైతులు తెలిపిన సమస్యలను పరిష్కరించామని, అయినా కొందరు అవగాహన లేమితో నమోదు చేసుకోకపోవడంతో సమస్యలపై ప్రభుత్వాన్ని తాను గట్టిగా అడగలేకపోతున్నారన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ జరిగితే, మన హక్కులను, సబ్సిడీలను గట్టిగా అడగవచ్చన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని వెంకటగిరి గుట్ట పుట్టబజార్‌కు చెందిన టింగరికర్ రాము, శ్యాము, రాజేష్ సోదరులు తమ తల్లిదండ్రులు టింగరికర్ మోహన్‌లాల్, విజయలక్ష్మి స్మారకార్థంగా ఆర్టీసీ డిపో సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం చిన్నబాబు రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, నిర్వాహకులను అభినందించారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా గ్రీవెన్స్... అర్జీలు స్వీకరణ



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుండి పెద్ద సంఖ్యలో అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సంప్రదించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మారుతినగర్ ఆర్చి నుండి గ్యాస్ గొడౌన్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు పెరిగి పాదచారులు, వాహనదారులకు ప్రాణాపాయం ఏర్పడుతున్నదని స్థానికులు ఫిర్యాదు చేశారు. అదే ప్రాంతంలో చెత్తను నిర్లక్ష్యంగా రోడ్లపై వేయడం వల్ల తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా 110 కుటుంబాలు నివసించే ప్రాంతంలో గ్యాస్ గొడౌన్ ఉండటం ప్రమాదకరమని, దానిని వేరే ప్రాంతానికి తరలించాలంటూ వినతిపత్రం అందజేశారు. గుంటూరు ఏటి అగ్రహారానికి చెందిన షేక్ ఖాళీసావలి రోడ్డు విస్తరణలో తన ఇల్లు కోల్పోయినప్పటికీ ఇప్పటి వరకు జీఎంసీ నుండి టిడిఆర్ బాండ్లు అందలేదని, తనకు న్యాయం చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 10-15 సంవత్సరాలుగా తక్కువ జీతాలతో పనిచేస్తున్న సుమారు 1633 మంది అవుట్‌సోర్సింగ్ టీచర్లు, లెక్చరర్లు తమ పోస్టులను రెగ్యులర్ చేయాలని లేదా జ‌ఃూ కింద మార్చాలని వినతిపత్రం సమర్పించారు. 21వ వార్డు యతిరాజు కాలనీలో తాగునీటి సరఫరా సక్రమంగా లేక మహిళలు ఫిర్యాదు చేయగా, ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు, ఇళ్ళ స్థలాలు అందజేస్తాం : ఎమ్మెల్యే గద్దె




విజయవాడ (చైతన్యరథం): అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్ల మంజూరు, ఇళ్ళ స్థలాల కేటాయింపు చేస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలోని ఎమ్మెల్యేలందరితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారని, ఈ సమావేశంలో ప్రజాదర్బార్‌లో వచ్చిన ముఖ్యమైన సమస్యలను ఆయనకు తెలియజేస్తానని శాసనసభ్యులు చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖ ఉన్నతాధికారులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారని అందువల్ల ఆ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన సమస్యల్లో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. ఫించన్ల మంజూరు, ఇళ్ళ స్థలాల కేటాయింపుపై ప్రజలు ఎక్కువుగా అడుగుతున్నారని, ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామనని చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎంపీ శివనాథ్ లక్ష్యం

## ● ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టీడీపీ నేత దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా



విజయవాడ (పశ్చిమ): విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్‌లో 19వ ప్రజాదర్బార్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్‌లో ప్రధానంగా వృద్ధాప్య మరియు వితంతు పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మరియు ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు సమర్పించారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ల సమస్యలను, అర్హత ఉన్నా కార్డులు రాని విషయాన్ని బాధితులు నాగుల్ మీరా దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల కష్టాలను ఆలకించిన నాగుల్ మీరా.. పింఛన్లు, రేషన్ కార్డులు మరియు గృహ నిర్మాణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అక్కడికక్కడే సచివాలయ సిబ్బందికి మరియు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎంపీ కేశినేని శివనాథ్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఇటువంటి ప్రజాదర్బార్ల ద్వారా క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

# జూన్ 5 నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ : ఎంపీ సానా సతీష్‌బాబు




మంగళగిరి (చైతన్యరథం): క్రికెట్ అభిమానులకు ప్రత్యేకంగా మంగళగిరిలో రెండు రోజుల పాటు ఫ్యాన్ పార్క్‌ను నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. బీసీసీఐ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి Apiic భవనం దగ్గర్లో ఉన్న ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఫ్యాన్ పార్క్‌లో మొత్తం నాలుగు మ్యాచ్‌లను అభిమానులు ఉచితంగా వీక్షించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. నేడు ఢిల్లీ - పంజాబ్, రాజస్థాన్ - హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌లు ప్రదర్శించబడతాయి. ఎల్లుండి గుజరాత్ - చెన్నై, లఖ్‌నవూ - కోల్‌కతా జట్ల మధ్య మ్యాచ్‌లు ప్రసారం చేయబడతాయని చెప్పారు. స్టేడియంలో ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షిస్తున్న అనుభూతిని ప్రేక్షకులకు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఫ్యాన్ పార్క్ కార్యక్రమాలు స్టార్ స్పోర్ట్స్‌లో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ కార్యక్రమం నిర్వహణ సాధ్యమైందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే, మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో 120 జట్లు పాల్గొనడం విశేషమని చెప్పారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంకా, మంగళగిరి స్టేడియంలో జూన్ 5 నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మంగళగిరిని అన్ని రకాల క్రీడలకు వినూత్న కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ సానా సతీష్ బాబు స్పష్టం చేశారు.

# సంక్షేమాభివృద్ధికి చిరునామా సీఎం చంద్రబాబు

## కోవూరు పర్యటనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ.. కేవలం 22 నెలల పాలనలోనే అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీలోని 17వ, 18వ వార్డుల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తగా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని, ఆ పరిస్థితులను చక్కదిద్దుతూ ప్రతి గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు మరియు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క కోవూరు పంచాయతీలోనే 2 కోట్ల33 లక్షలతో 56 అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని క్లీన్ కోవూరు కార్యక్రమంలో భాగంగా బాపన కాలువ సిల్ట్ క్లియరెన్స్ చేపట్టామని వివరించారు. పీటర్స్ కెనాల్‌పై బ్రిడ్జ్ నిర్మాణంతో దశాబ్దాల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపామని త్వరలోనే మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కానున్న కోవూరులో పట్టణ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తామని ఈ సందర్భాంగా హామీ ఇచ్చారు. గత 30 ఏళ్లుగా నిలిచిపోయిన ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూటమి ప్రభుత్వం కదలిక తెచ్చిందని టాటా వంటి దిగ్గజ కంపెనీలు ఇక్కడ పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్ లాంటి భారీ పరిశ్రమ రానుందని తద్వారా యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు ఇఫ్కో కిసాన్ సెజ్ లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె ప్రకటించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 76 32 వేల ఆర్థిక ప్యాకేజీతో గుమ్మళ్ళ దిబ్బ పాటూరు చేనేత కార్మికుల కోసం మినీ క్లస్టర్ సాధించామని దీనివల్ల 200 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పేదల ఆకలి తీర్చే కోసం అన్నా క్యాంటీన్, నియోజకవర్గంలో 61 మందికి రూ. 73 లక్షల ఆర్థిక సాయం అందించామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నాయకులతో పాటు అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఒంగోలు లోని ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాజా బాబు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి శాసనసభ్యుడు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యుడు బీఎన్ విజయ్ కుమార్, అధికారులు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి అయోమయంలో పడిన బాధితులకు రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అండగా నిలిచారు. నెల్లూరు సిటీ 45 వ డివిజన్ నక్కలోళ్ళ సెంటర్ లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. బొమ్మల దుకాణం అగ్నికి ఆహుతి అయిపోయింది. వ్యాపారంకోసం తెచ్చిపెట్టిన బొమ్మలన్నీ బూడిదైపోయాయి. జీవనాధారం కోల్పోవటంతో వీధిన పడ్డ బాధితులు దిక్కుతోచని అయోమయంలో పడిపోయారు . సమాచారం తెలుసుకొన్న మంత్రి నారాయణ వెంటనే స్పందించారు. టీడీపీ నేతలను సంఘటనా స్థలానికి పంపి బొమ్మలదుకాణం నడుపుతున్న బాధితులకు భరోసా కల్పించారు. తక్షణ సాయం కింద తన సొంత నిధి నుంచి 20 వేల రూపాయలను ప్రకటించారు. మంత్రి నారాయణ సింగపూర్ అధికారిక పర్యటనలో ఉండటంతో మంత్రి తరపున నగదును టీడీపీ నేతలు బాధితులకు అందించారు . ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇతర పరిహారాలకోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సుజన్, శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్ర రోజ్ మేరీ, వీరు తదితరులు పాల్గొన్నారు .

# ప్రజాదర్బార్‌లో సమస్యలకు సత్వర పరిష్కారం

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నామని, పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గుండ్లపాలెం పిఏసిఎస్ సొసైటీ ఛైర్మన్ పముజుల ప్రదీప్, కో క్లస్టర్ ఇంచార్జ్ విష్ణు ప్రియ, 26వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బూడిద పురుషోత్తం యాదవ్, 31వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కూకటి హరి బాబు యాదవ్, టీడీపీ నాయకులు ఓబుల్ రాజు, ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన పలమనేరు శాసన సభ్యుడు అమరనాథ రెడ్డి

# వలస బాధితులకు అండగా ప్రభుత్వం

## జేసీ కల్పనా కుమారితో కలిసి డాక్టర్ లక్ష్మి వెల్లడి



దర్శి (చైతన్యరథం): కురిచేడు మండలం, ఆవులమంద పంచాతీ పరిధిలోని రామాంజనేయ కాలనీ లో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో పాటు దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పర్యటించారు. రామాంజనేయ కాలనీకి చెందిన 29 మంది తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి గ్రామంలో కూలీ నిమిత్తం వెళ్లి అక్కడ చిక్కుకున్నారు. ఎలాంటి ఆసరా లేని ఆ కుటుంబాలకు అండగా ఉంటానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా వారిని ఆదుకునేందుకు శ్రద్ధ కనబరిచిన జాయింట్ కలెక్టర్ కల్పన కుమారికి తెలంగాణలో మారుమూల ప్రాంతం లో ఉన్న వీరిని తిరిగి గుర్తించి స్వగ్రామం ఆవులమంద పంచాయతీ, రామాంజనేయ కాలనీ తీసుకు వచ్చిన దళిత బహుజన సాధికార సంస్థ నాగమణిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభినందించారు. వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వ పరంగా వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. గుర్తింపు లేని నిర్వాహితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీస్ జామ్ సన్, కురిచేడు మండల ఇంచార్జ్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్, కురిచేడు మండల టీడీపీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, ఒంగోలు పార్లమెంట్ కమిటీ సభ్యులు గడ్డం బాలయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, ఆవులమంద పంచాయతీ లోని టిడిపి నాయకులు, కురిచేడు మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



పూతలపట్టులో ప్రజావేదిక నిర్వహించిన ఎమ్మెల్యే మురళీ మోహన్

# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



పుట్టపర్తి. (చైతన్యరథం): ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా వినతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు .ప్రతి అర్జీని ప్రజల వినతిని శ్రద్ధగా విని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించడమే తమ బాధ్యత అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రజలు ఎలాంటి సమస్యనైనా నిర్భయంగా తమ వద్దకు రావాలని, ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు,బుక్క పట్నం,పుట్టపర్తి మండలాల ప్రజలు స్థానిక నాయకులు మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



అనంతపురం క్యాంపు కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గ పరిశీలకులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల స్థాయిలో ఇంకనూ పెండింగ్ లో ఉన్న పార్టీ కమిటీలు పార్టీ అనుబంధ కమిటీలను పూర్తి చేయాలని, నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను మండలాలు గ్రామాల వారీగా ఎంపిక చేయాలని, పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని సూచించారు.

# రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై దృష్టి సారించండి

## అధికారులకు ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచన



ధర్మవరం (చైతన్యరథం): పట్టణంలో డ్రైనేజీలు, రోడ్ల సమస్యలతో ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని.. అధికారులు వాటి వైపు దృష్టి సారించాలని టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. శ్రీరామ్ ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడుతూ వారి సమస్యలు విన్నారు. వీటిలో ఎక్కువగా డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, నూతన రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మీద అర్జీలు వచ్చాయి. కొన్ని సమస్యలపై తక్షణమే స్పందించి.. అధికారులతో మాట్లాడి అవి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పలు కాలనీల్లో కాల్వలు దెబ్బతినడం వలన రోడ్లపై మురుగు నీరు రావడం, సమీపంలోని పాఠశాలలకు ఇబ్బందిగా మారిందని చెప్పారు. వీటిపై మున్సిపల్ ఇతర శాఖల అధికారులు వెంటనే స్పందించేలా చూస్తున్నట్టు శ్రీరామ్ తెలిపారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు ఇస్తారన్నారు. ప్రభుత్వం వీటిపై కసరత్తు చేస్తోందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చిన్న చిన్న సమస్యల్ని స్థానికంగా ఉన్న సచివాలయంలోనే పరిష్కరించుకోవచ్చని.. అక్కడ కూడా అర్జీలు ఇవ్వాలని ప్రజలకు శ్రీరామ్ సూచించారు.

# సమస్యలను సకాలంలో పరిష్కరించండి

## అధికారులకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు సూచన

చిత్తూరు ( ప్రజా సమస్యలను వేగంగా, సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను ఆదేశించారు. చిత్తూరుపార్లమెంట్, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ జరిగింది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడుతో కలిసి ప్రజల నుంచి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి అర్జీలను స్వీకరించారు. ప్రజలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించిన ప్రజలు వివిధ సమస్యలపై వినతులు సమర్పించారు. మొత్తం 38 వినతులు అందాయి. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, సురేంద్ర కుమార్, గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్బానాయుడు, నగర అధ్యక్షుడు నరేష్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ మేయర్

## హనీ ట్రాప్ నిందితులను పోలీసులు వదిలిపెట్టరన్న టీడీపీ నేతలు

అనంతపురం (చైతన్యరథం): హనీ ట్రాప్ కేసులో కీలకంగా వ్యవహరించిన నరేంద్రరెడ్డి వైసీపీ నేత కాకపోతే.. ఆ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదో సమాధానం చెప్పాలని అనంతపురం నగర టీడీపీ అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ అర్బన్ టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా జిల్లాలో సంచలనం రేపుతున్న హనీ ట్రాప్‌లో పట్టుబడిలో రుద్రంపేట మాజీ ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి ఉన్నారన్న వార్తలు వచ్చాయి. నరేంద్రరెడ్డి వైసీపీలో చాలా కీలకంగా వ్యవహరించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే నరేంద్రరెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటికి దగ్గరగా ఉన్నాడంటూ సాక్షి పత్రిక రాయడం, అలాగే వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యల మీద అర్బన్ టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ నరేంద్రరెడ్డి ప్రస్తుతం వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి దగ్గర బంధువని, మామ అని పిలిచేంత చనువు ఉన్న మాట వాస్తవం కాదా అని నిలదీశారు. ఆయన్ని నాలుగేళ్ల క్రితమే పక్కన పెట్టి ఉంటే, మీ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదో చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో కూడా వైసీపీ తరుపున ప్రచారం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ రోజు హనీ ట్రాప్‌లో పట్టుబడ్డాడని తెలియగానే టీడీపీ వ్యక్తి ఎలా అయ్యారన్నారు. మాజీ మేయర్ వసీం పదవి పోయినప్పటి నుంచి మతి భ్రమించి మాట్లాడుతున్నాడన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి తీరు నచ్చక ఎన్నికల సమయంలో,ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి వద్దకు ఎంతో మంది వైసీపీ నేతలు వచ్చారన్నారు. ఆయన చేస్తున్న అభివృద్ధిని కూడా




స్వాగతించారన్నారు. రుద్రంపేట పంచాయతీ అభివృద్ధి విషయంలో సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను నరేంద్ర రెడ్డి కలిశారన్నారు. ఆ సమయంలో ఫోటో దిగితే అతను టీడీపీ మనిషి అవుతాడా అని ప్రశ్నించారు. నరేంద్ర రెడ్డి జగన్ రెడ్డి మొదలుకొని రోజా, మిథున్ రెడ్డితో పాటు అనేక మంది వద్ద దిగిన ఫోటోలు చూపించమంటారా నిలదీశారు. అధికారపార్టీతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి పై ఏదో ఒక అంశంలో బురదజల్లాలని మొదటి నుంచి వైసీపీ బ్యాచ్ ప్రయత్నిస్తోందన్నారు. హనీ ట్రాప్ వ్యవహారంలో పోలీసులు ఎంతో సీరియస్‌గా పని చేస్తూ నిందితుల్ని అరెస్ట్ చేస్తున్నారన్నారు. ఇందులో ఎవరున్నా వదిలే ప్రసక్తి ఉండదన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులు తీసుకుంటున్న చర్యల్ని స్వాగతించాల్సింది పోయి, పార్టీల రంగు పులమడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని టీడీపీ నేతలు హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వన్నురప్ప, పొట్లూరి కేశవ నాయుడు, కదిరప్ప, మధు కుమార్, సుధాకర్, రాము పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో గ్రంథాలయం

## ఏర్పాట్లను పరిశీలించిన జేసీ కల్పన కుమారి, గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): దర్శిలో ఇప్పటివరకు ప్రైవేట్ భవనములో గ్రంథాలయం ఉండగా దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో దర్శి తహసీల్దార్ ఎం. శ్రవణ్ కుమార్ పర్యవేక్షణ లో దర్శి పట్టణంలోని ప్రస్తుత ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న పాత తహసీల్దార్ కార్యాలయంలో గ్రంథాలయం ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కల్పనతో కలిసి పరిశీలించారు. త్వరలో ప్రారంభిస్తామని డాక్టర్ గొట్టిపాటి తెలియజేశారు. అందరికీ అందుబాటులో ఉండే దర్శి క్లాక్ టవర్ సెంటర్‌కు దగ్గరగా ప్రభుత్వ స్థలంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం శుభపరిణామం అని దర్శి ప్రజానీకం గొట్టిపాటి లక్ష్మీకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జామ్ సన్, దర్శి మున్సిపల్ కమిషనర్ కె. అర్జున్ రావు దర్శి, కురిచేడు మండలాల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రవాసాంధ్ర

చైతన్యరథం





# సింగపూర్ అద్భుతం మెరీనా బ్యారేజ్

- సందర్శించిన ఏపీ మంత్రుల బృందం
- జలవనరుల నిర్వహణపై అధ్యయనం
- అమరావతి, కృష్ణా నదీ తీరంలో అమలుపై చర్చ

**సింగపూర్/అమరావతి:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా పర్యావరణ, జలవనరుల నిర్వహణకు మారుపేరైన మెరీనా బ్యారేజీని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, వైద్య-ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం సందర్శించారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించి పర్యావరణ హితమైన నీటి సంరక్షణ విధానాలతో సింగపూర్ సాధించిన పురోగతిని స్వయంగా పరిశీలించారు.

నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్ డైరెక్టర్ ఖూ టెంగ్ చైతో మంత్రుల బృందం సమావేశమైంది. మెరీనా బ్యారేజ్ ప్రాముఖ్యతను, పనితీరును, సింగపూర్ తన నీటి సమస్యలను ఎలా అధిగమించిందో ఆయన మంత్రులకు వివరించారు.

**బహుళార్థక సాధకం:** సింగపూర్ ప్రజలకు తాగునీరు అందించడమే కాకుండా వరద నియంత్రణలోనూ మెరీనా బ్యారేజ్ కీలక పాత్ర పోషిస్తోంది. అదే సమయంలో ఇది ఒక అద్భుతమైన వినోద కేంద్రంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది.

**పర్యాటక ఆకర్షణ:** గ్రీన్ రూఫ్, మెరీనా బే సాండ్స్ వంటి భారీ కట్టడాలను వీక్షించే వ్యూ పాయింట్‌గా ఈ బ్యారేజ్ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పర్యావరణాన్ని కాపాడుతూనే అభివృద్ధి ఎలా సాధించవచ్చో మంత్రులు అధ్యయనం చేశారు.

**అమరావతికి అనుసరణ:** కృష్ణా నదీ తీరం, రాజధాని అమరావతి ప్రాంతంలో ఈ తరహా అభివృద్ధి మోడళ్లను అమలు చేసే అవకాశాలపై మంత్రులు లోతుగా చర్చించారు. ముఖ్యంగా నదీ ముఖద్వారాల వద్ద పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తూనే, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రణాళికలు రూపొందించాలని భావిస్తున్నారు. అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి విజన్‌కు ఈ ప్రాజెక్ట్ ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని మంత్రులు అభిప్రాయపడ్డారు.

## తెలుగు రుచులతో మంత్రులకు విందు

**సింగపూర్:** సింగపూర్‌లోని ప్రముఖ భారతీయ తెలుగు రెస్టారెంట్ సరిగమ గ్రాండ్‌ను మంత్రులు వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్‌యాదవ్ సందర్శించారు. వారికి రెస్టారెంట్ యాజమాన్యం సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికి ప్రత్యేక ఆతిథ్యాన్ని అందించారు. మన తెలుగు రుచులను విదేశీ గడ్డపై కూడా అదే నాణ్యతతో అందిస్తున్న తీరును మంత్రులు ప్రశంసించారు. ఈ సందర్భంగా సరిగమ గ్రాండ్ యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రులు తమ రెస్టారెంట్‌కు రావడం ఆనందదాయక మన్నారు. విదేశాల్లో ఉంటున్నా మన సంస్కృతిని, రుచులను చాటి చెప్తున్నామన్నారు. బిజీ షెడ్యూల్‌లో కూడా సమయాన్ని కేటాయించినందుకు మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### నెబ్రాస్కా తెలుగు సమితి ఆధ్వర్యంలో

## నేడు భారీ సాంస్కృతిక వేడుక

**ఇద్దరికి జీవితకాల సాఫల్య పురస్కారాల ప్రదానం**

**నెబ్రాస్కా:** పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలను నెబ్రాస్కా తెలుగు సమితి ఆధ్వర్యంలో ఈ నెల 25న వెస్ట్‌సైడ్ మిడిల్ స్కూల్‌లో నిర్వహించనున్నారు. ఇది ఈ ప్రాంతంలో అత్యంత భారీ సాంస్కృతిక వేడుకగా నిలవనుంది. దాదాపు 40కి పైగా బృందాలు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తారు. సంగీతం, నృత్యం, సంప్రదాయ ప్రదర్శనలు వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు టీఎస్ఎన్ ఇటీవల నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో సుమారు 200 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, చెస్, పికిల్‌బాల్, క్యారమ్స్‌ల్లో విజేతలకు వేడుకల్లో మెమెంటోలు ఇస్తారు. మరో ప్రత్యేకత ఏమిటంటే తొలిసారిగా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు ఇవ్వనున్నారు. కమ్యూనిటీకి విశేష సేవలందించిన వారిని గుర్తించి ఈ అవార్డులను అందజేస్తారు. లీడర్‌షిప్ కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డును అమల దుగ్గిరాలకు, కమ్యూనిటీకి అంకితభావంతో సేవలందించిన సుందర్ చొక్కరకు జీవితకాల సాఫల్య పురస్కారం ఇస్తున్నారు.

ప్రముఖ గాయనీ, గాయకులు అంజనా సౌమ్య, తరుణ్ దోనిపాటి తమ మధురమైన గీతాలతో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా చంద్రు శ్రీనివాస్ పాల్గొంటారు.

# అమెరికాలో 'అమేయ' ప్రస్థానం

## న్యూయార్క్‌లో ఆర్ట్ స్కూలు ప్రారంభం

**న్యూయార్క్:** అమెరికాలో కళారంగానికి రెండు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్న న్యూయార్క్ వాస్తవ్యులు అశోక్ చింతకుంట, ఆయన సతీమణి మాధవి సోలేటి ప్రాంతీయ, జాతీయ తెలుగు సంఘాల కార్యక్రమాలతో పాటు ఇతర కమ్యూనిటీ ఈవెంట్లలోనూ తమ నాటకాల ద్వారా, వివిధ కార్యక్రమాల ద్వారా ఎంతో మందిని అలరిస్తున్నారు.

అశోక్ చింతకుంట ఇంజనీర్ కాగా మాధవి సోలేటి టీచర్. వీరిద్దరూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటూనే మరోవైపు నాటక కళా రంగంపై మక్కువతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ కలిసి ఇంత వరకు 80కిపైగా కళా ప్రదర్శనలు ఇచ్చారు. దాదాపు 800 మందికి మేకప్, కాస్ట్యూమ్స్ అందించారు. వీరు ప్రదర్శించిన నాటకాల్లో ముఖ్యమైనవి శ్రీకృష్ణ రాయబారం, మాయాజూదం, దక్ష యజం, బాలనాగమ్మ, తెలుగు వైభవం, షిర్డిసాయి మహత్యం, బాలరామాయణం, శ్రీరామ పట్టాభిషేకం, భక్తకన్నప్ప-శ్రీకాళహస్తీశ్వర మహత్యం, శ్రీరామదాసు, న్యూయార్క్ నగర పోతరాజు, భక్తరామదాసు ఉన్నాయి. స్థానిక తెలుగు సంఘాలైన టీఎల్‌సీఏ, నైటా, టిఫాస్, టీఏజీడీవీ, కనెక్టికట్ తెలుగు సంఘాల కార్యక్రమాల్లో, జాతీయ తెలుగు సంఘాలైన తానా, ఆటా, నాటా, నాట్స్, టీటీఏ, మాటా నిర్వహించే కార్యక్రమాల్లో కూడా వారి కార్యక్రమాలు ఎంతో మందిని ఆకట్టుకున్నాయి. గణేష్ టెంపుల్, సాయిబాబా ఆలయాలు, హనుమాన్ టెంపుల్స్ కార్యక్రమాల్లో... వివిధ ప్రభుత్వ కార్యాలయాలైన న్యూయార్క్ మేయర్ కార్యాలయం, లాంగ్ ఐలాండ్, బ్రూక్లిన్ డీఏ కార్యాలయాల్లో వారు ప్రదర్శనలు ఇచ్చారు.

న్యూయార్క్‌లోని ఫ్లషింగ్‌లో జరిగిన టీఎల్‌సీఏ ఉగాది వేడుకల్లో అశోక్ చింతకుంట దంపతులు అమేయ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. టీఎల్‌సీఏ ప్రెసిడెంట్ సుమంత్ రామ్ సెట్టి చేతుల మీదుగా ఈ అమేయ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ప్రారంభమైంది. దీని ద్వారా నాటకాలు, స్క్రిప్ట్ రచన, సాంకేతిక నిర్మాణం, ప్రముఖ వ్యక్తులతో ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేస్తామని అశోక్ చింతకుంట- మాధవి సోలేటి దంపతులు తెలిపారు.



### రేపు వర్చువల్ వేదికగా

## ఫ్లోరిడా సాహిత్య సదస్సు

**ఫ్లోరిడా:** తెలుగు భాషా సౌరభాలను, సాహిత్య మాధుర్యాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఫ్లోరిడాలోని వివిధ తెలుగు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 'ఫ్లోరిడా సాహిత్య సదస్సు' నిర్వహించనున్నారు. ఈ నెల 26వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జూమ్ వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది.

ప్రముఖ సాహిత్యవేత్తలు విశిష్ట ప్రసంగాలు చేస్తారు.

అమరేంద్ర దాసరి: 'ఈనాటి యాత్రా సాహిత్యం' అంశంపై ప్రసంగిస్తారు.

విజయసారథి జీడిగుంట: 'నాన్నకు ప్రేమతో...' అంశంపై విశ్లేషిస్తారు.

రాధిక నోరి, భాస్కర్ పులికల్: వంగూరి ఫౌండేషన్ ఉగాది పోటీ విజేత కథల పరిచయం, విశ్లేషణ చేస్తారు.

అదనంగా, వీక్షకులతో 'సరదా కదంబం' అనే ఇంటరాక్టివ్ కార్యక్రమం కూడా ఉంటుంది.

రచయితలు, విమర్శకులు, పాఠకులందరినీ ఈ వేదికపైకి నిర్వాహకులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. తమకు నచ్చిన కథ, కవిత లేదా పద్యాలను అందరితో పంచుకునేందుకు ఇదొక చక్కని అవకాశమని పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని TAF, TAGO, TTS వంటి వివిధ తెలుగు సంఘాలు సమన్వయంతో ఈ సాహిత్య యజ్ఞాన్ని నిర్వహిస్తున్నాయి.

Zoom Meeting ID: 252 870 1268
Passcode: 835848 (telugu)

# ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతోంది

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల పోలింగ్‌పై జస్టిస్ సూర్యకాంత్




పశ్చిమ బెంగాల్ ఎన్నికల మొదటి దశలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగియడంపై సుప్రీం కోర్టు ప్రశంసలు కురిపించింది. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడం, ప్రజలు పెద్దఎత్తున పోలింగ్ స్టేషన్లకు వచ్చి ఓటేయడం ఆనందంగా ఉందని పేర్కొంది. శుక్రవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కేసు విచారణ సందర్భంగా పోలింగ్ శాతంపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేసింది. భారత పౌరుడిగా బెంగాల్లో ఓటింగ్ శాతాన్ని చూసి చాలా సంతోషించానని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రజలు తమ ఓటుకు ఉన్న శక్తిని తెలుసుకుంటే ఎటువంటి హింసాత్మక ఘటనలకు పాల్పడబోరని పేర్కొన్నారు. బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. పురుషుల ఓటింగ్ శాతం 90.92 నమోదు కాగా మహిళల ఓటింగ్ శాతం 92.69గా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పోలింగ్ 92.88 శాతానికి పైగా నమోదైంది. స్వాతంత్ర్యం తర్వాత రాష్ట్రంలో ఇదే అత్యధికం. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా 84.72శాతం పోలింగ్ నమోదైంది. మెరుగైన ఓటరు సమాచార స్లిప్‌లు ప్రతి పోలింగ్ బూత్లో తక్కువ సంఖ్యలో ఓటర్ల సర్దుబాటు, దివ్యాంగులకు మెరుగైన సదుపాయాల కల్పన వంటి ఏర్పాట్ల వల్లే ఓటింగ్ శాతం పెరిగిందని ఎన్నికల సంఘం పేర్కొంది.

# టీఎంసీకి ఇక బెంగాల్‌లో చోటు లేదు

## టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం



పశ్చిమ బెంగాల్ లోని టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జీకర్ హత్యాచారం కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరించిందని మండిపడ్డారు. మృతురాలి తల్లి ఎంతో కష్టపడి తన కుమార్తెను డాక్టరు ను చేస్తే రాష్ట్రంలోని ఆరాచక ప్రభుత్వం ఆ తల్లికి కూతుర్ని దూరం చేసిందని విమర్శించారు. న్యాయం కోసం వారు చేసిన పోరాటాన్ని కూడా టీఎంసీ అణచివేసిందని దుయ్యబట్టారు. కానీ తాము మృతురాలి తల్లిని పానిహతి స్థానం నుంచి తమ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబెట్టామన్నారు. మహిళలను రక్షించడంలో టీఎంసీ విఫలమైందని.. ఇక ఆ పార్టీకి బెంగాల్లో స్థానం లేదని అన్నారు.. రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా దందమ్లో జరిగిన బహిరంగ సభలో మోది ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభకు ఆర్జీకర్ మృతురాలి తల్లి కూడా హాజరయ్యారు.

పశ్చిమ బెంగాల్ తొలిదశ పోలింగ్లో భారీగా ఓటర్లు పాల్గొనడం.. ప్రజాస్వామ్య విజయంగా మోదీ అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయానికి, దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్ అన్ని ఎన్నికల ఫలితాల తర్వాత బయట పెడతామని హెచ్చరించారు. 'బెంగాల్ ప్రజలకు, భాజపా కార్యకర్తలకు ఒకటే చెబుతున్నా.. ఇది విప్లవాల గడ్డ అని మర్చిపోవద్దు. మే 4న ఎన్నికల ఫలితాలు వచ్చాక.. టీఎంసీ గూండాలకు దాక్కోడానికి రాష్ట్రంలో ఎక్కడా చోటు దొరకదు. వారిని ఎవరూ రక్షించలేరు. మమతా బెనర్జీ ప్రభుత్వం సాగిస్తున్న జంగిల్ రాజ్‌కు ఎండ్ కార్డు పడే సమయం ఆసన్నమైంది. భాజపా అధికారంలోకి వచ్చాక... రాష్ట్ర ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయానికి దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్ అన్నీ బయట పెడతాం. ఇది మోదీ గ్యారెంటీ అని ప్రధాని పేర్కొన్నారు. తొలి దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడాన్ని ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకున్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్నారు. ఈ భారీ పోలింగ్ చూసి టీఎంసీ ఆందోళనకు గురయ్యిందన్నారు. రెండో దశ పోలింగ్లో కూడా విజయపతాకం ఎగురవేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికార పార్టీ మహిళా వ్యతిరేకి అని మోదీ విమర్శించారు. బెంగాల్ లో మహిళలకు గౌరవం, భద్రత, సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ఇక సహించేది లేదంటూ.. అధికార ప్రభుత్వాన్ని గద్దె దించాలని రాష్ట్రంలోని మహిళలు నిశ్చయించుకున్నారన్నారు.



# వచ్చేనెల 15 నుంచి సీబీఎస్ఈ పదో తరగతి రెండో విడత పరీక్షలు

## జూన్ నెలాఖరు నాటికి ఫలితాలు విడుదల

సీబీఎస్ఈ పదో తరగతి రెండో విడత పరీక్షలకు షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. మే 15 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షలకు మొత్తంగా 6,68,854 మంది దరఖాస్తు చేసుకున్నట్లు బోర్డు అధికారులు వెల్లడించారు. రెండో విడతలో మార్కుల బెటర్ మెంటుకోసం దరఖాస్తు చేసుకున్నవారిలో 4,74,491 మంది ఒక్క సైన్స్ సబ్జెక్టునే ఎంచుకోవడం గమనార్హం. అలాగే, మొత్తంగా మార్కుల మెరుగుకోసం 5,26,655 మంది దరఖాస్తు చేసుకోగా.. 85,285మంది కంపార్టుమెంట్ పరీక్షలకు, 57,914మంది విద్యార్థులు కంపార్ట్మెంట్, బెటర్‌మెంటు కలిపి దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఏపీ ప్రభుత్వ పరీక్షల విభాగం సీబీఎస్ఈ తొలి విడత పరీక్షలు ఫిబ్రవరి 17నుంచి మార్చి 10వతేదీ వరకు జరగ్గా ఏప్రిల్ 15న ప్రకటించిన ఫలితాల్లో 93.70శాతం ఉత్తీర్ణత నమోదైంది. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించడంలో భాగంగా సైన్స్, మ్యాథమెటిక్స్, సోషల్ సైన్స్, లాంగ్వేజెస్లలో ఏవైనా మూడు సబ్జెక్టుల్లో ఇంప్రూవ్మెంట్ రాసేందుకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ బోర్డు నిర్ణయించింది. ఈ రెండు విడతల్లో విద్యార్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. బెటర్‌మెంటు కంపార్టుమెంట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నవారిలో 4,02,643మంది అబ్బాయిలు కాగా.. 2,66,209మంది బాలికలు ఉన్నట్లు బోర్డు తెలిపింది. ఇంప్రూవ్మెంట్ కోసం 1,92,508 మంది విద్యార్థులు ఒక సబ్జెక్టును ఎంచుకోగా.. 2,79,227 మంది రెండు సబ్జెక్టులు, 1,97,119 మంది మూడు సబ్జెక్టులను ఎంచుకున్నట్లు తెలిపారు. రెండో విడత పదో తరగతి ఫలితాలను జూన్ నెలాఖరు నాటికి విడుదల చేసే అవకాశం ఉంది.

# శాంతి పునరుద్ధరణ అవశ్యం : ఫరూక్ అబ్దుల్లా

మధ్య ప్రాచ్యంలో శాంతి పునరుద్ధరణ అత్యావశ్యకమని కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా న్నారు. ఈ యుద్ధం వీలైనంత త్వరగా ముగుస్తుందని పేర్కొన్నారు. మధ్య ప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఆశాభావం వ్యక్తంచేశారు. అలా జరగక పోతే.. ఈ ప్రపంచానికి సంభవించే విషాదాలు అత్యంత తీవ్రంగా ఉంటాయన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ (ప్రతి దేశం.. ప్రతి నాయకుడు) ఈ యుద్ధం తక్షణమే ముగిసేలా చూసేందుకు తప్పక కృషి చేయాలని ఫరూక్ అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు. అమెరికాను యుద్ధం వైపు నెట్టేందుకు ఇజ్రాయెల్ వ్యవహరించిన తీరు సరిగా లేదని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రహించారని, తక్షణమే ఆయన తగిన చర్యలు తీసుకుంటారని ఫరూక్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు. దేవుడి దయవల్ల వీలైనంత త్వరగా ఈ యుద్ధం ముగిసేలా చైనా, రష్యాలు కూడా చూసుకుంటాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలపై పోరుకు కేంద్రం చేపట్టిన 'నషా ముక్త భారత్ అభియాన్' గురించి స్పందిస్తూ.. ఈ పోరాటం విజయం సాధించాలంటే ప్రజల మద్దతు అత్యంత అవసరమన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకపోతే డ్రగ్స్ ముప్పును అంతం చేయలేమని తెలిపారు.



# ఆమ్ ఆద్మీ పార్టీకి రాఘవ్ చద్దా రాజీనామా

## 7గురు సభ్యులతో రాజ్యసభ చైర్మన్‌కు లేఖ

ఆమ్ ఆద్మీ పార్టీకి రాఘవ్ చద్దా రాజీనామా చేశారు. భాజపాలో చేరనున్నట్లు చెప్పారు. ఇటీవలే ఆయన్ను పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి ఆప్ తొలగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో చద్దా మాట్లాడుతూ, "రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాజ్యసభలో ఆ పార్టీకి చెందిన మూడింట రెండొంతుల మంది సభ్యులమైన మేము భాజపాలో విలీనం కావాలని నిర్ణయించుకున్నాం. 15 ఏళ్లపాటు నా రక్తం, చెమట ధారపోసి ఆప్ ఎదుగుదలకు కృషిచేశా. కానీ, అది ఏ ఉద్దేశాలతో ఏర్పడిందో వాటికి దూరంగా జరిగింది. కొన్నేళ్లుగా ఆ పార్టీ దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. సరైన పార్టీలో ఉన్న భావన నాలో లేదు. అందుకేఆప్‌నకు దూరమై. ప్రజలకు దగ్గరవుతున్నానని ప్రకటిస్తున్నాను". "నేను పార్టీ కార్యకలాపాలకు దూరం జరగడానికి గల కారణం ఇప్పుడు చెబుతున్నాను. నేను వారి నేరాల్లో భాగం కావాలని అనుకోవడం లేదు. భాగం కాలేదు కాబట్టి.. వారి స్నేహాన్ని పొందలేకపోయాను. మా ముందు రెండే దారులు కనిపించాయి. అయితే రాజకీయాల నుంచి దూరం జరగాలి. లేకపోతే మా అనుభవాన్ని ఉపయోగించి సానుకూల రాజకీయాలు చేయాలి. అందుకే భాజపాలో చేరాలని నిర్ణయించుకున్నాం" అని చద్దా అన్నారు. ఆయనతో పాటు స్వాతి మాలీవాల్, హర్భజన్ సింగ్, సందీప్ పాఠక్, అశోక్ మిత్తల్, రాజిందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ భాజపాలో చేరనున్నారు. "రాజ్యసభలో ఆప్ బలం 10. ఏడుగురం కలిసి ఉన్నాం. ఈ ఉదయం సంతకాలు చేసిన లేఖలను రాజ్యసభ చైర్మను కలిసి సమర్పించాం" అని చద్దా వెల్లడించారు.

**చద్దాను ఒక పావుగా వాడి..**

రాఘవ్ చద్దాను ఒక పావుగా వాడి తమ పార్టీలో చీలిక తెచ్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆప్ ఆరోపించింది. ఏడుగురు ఎంపీలను తీసుకువస్తే.. మంత్రిని చేస్తామని చద్దాకు కేంద్రమంత్రి అమిత్ షా చెప్పినట్టుగా తమకు సమాచారం ఉందని వ్యాఖ్యలు చేసింది. అయితే ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని భాజపా తోసిపుచ్చింది.



# సమయం లేదు శత్రువా..

## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు...



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అణ్వాయుధాలు వాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమతో ఒప్పందానికి రావాలని.. సమయం మించిపోతోందని టెహ్రాన్‌కు హెచ్చరికలు చేశారు. వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్‌తో యుద్ధంలో అణ్వాయుధాలు వాడే ప్రణాళిక తనకు లేదని ట్రంప్ పేర్కొన్నారు. 'నేను ఎందుకు అణ్వాయుధాన్ని ఉపయోగిస్తాను? అది లేకుండానే సంప్రదాయ యుద్ధ పద్ధతుల్లో మేము వారిని ఇప్పటికే నాశనం చేశాం. నేను దాన్ని ఉపయోగించను. అణ్వాయుధాన్ని ఉపయోగించడానికి ఎవరినీ, ఎప్పటికీ అనుమతించకూడదు' అని ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా టెహ్రాన్తో ఒప్పందానికి తాను తొందరపడటం లేదని ట్రంప్ పేర్కొన్నారు. త్వరిత పరిష్కారంకంటే స్థిరమైన, దీర్ఘకాలిక ఒప్పందంపైనే దృష్టిసారించినట్లు తెలిపారు. ఇటీవల ముగిసిన రెండు వారాల కాల్పుల విరమణలో ఇరాన్ తన ఆయుధ వ్యవస్థలను పునరుద్ధరించుకొని ఉండవచ్చన్నారు.

**సమయం మించిపోతోంది..**

ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్‌కు సమయం మించిపోతోందని హెచ్చరిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'నాకు చాలా సమయం ఉంది. కానీ ఇరాన్‌కు లేదు. సమయం మించిపోతోంది. ఇరాన్ సైన్యం కుప్పకూలిపోయింది. వారి నాయకులు ఇక మనతో లేరు. దిగ్బంధనం పటిష్టంగా ఉంది. ఇకనుంచి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది' అని ఆయన ట్రూత్‌లో రాసుకొచ్చారు.

**టాప్ సీక్రెట్..**

ఇటీవల ఇరాన్ పతాకం ఉన్న ఓ వాణిజ్య నౌకను అమెరికా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో చైనా నుంచి ఇరాన్‌కు వెళ్తున్న బహుమతి ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఆ బహుమతి ఏంటనే విషయాన్ని వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. అది అత్యంత రహస్యమైనదని పేర్కొన్నారు. ఇరాన్ నౌకలపై విధించిన దిగ్బంధనాన్ని అద్భుతమని కొనియాడారు. గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకోవడం, హార్మూజ్ జలసంధిలో సీ మైన్స్ పెట్టి ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు.

**ఇజ్రాయెల్- లెబనాన్ కాల్పుల విరమణ పొడిగింపు**

ఇజ్రాయెల్- లెబనాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణను మరో మూడు వారాలు పొడిగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ క్రమంలో ఇరుదేశాల నాయకులు త్వరలో వైట్‌హౌస్‌లో సమావేశమయ్యే అవకాశం ఉందని కూడా తెలిపారు.

# మొజ్తాబాకు ప్లాస్టిక్ సర్జరీ?



ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యానికి సంబంధించి తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అమెరికా-ఇజ్రాయెల్ తొలిరోజు జరిపిన దాడుల్లో ఖమేనీ కాలికి గాయం కావడంతో పాటు ఆయన ముఖం కూడా కాలిపోయినట్టు తెలుస్తోంది. దీంతో ఆయనకు ప్లాస్టిక్ సర్జరీ చేసే అవకాశాలున్నట్టు ఇరాన్ సీనియర్ అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఖమేనీ బతికే ఉన్నారు. స్పృహలోనే చురుకుగా ఉన్నారు. అయితే, దాడుల్లో కాలికి గాయం కావడంతో దానికి మూడుసార్లు ఆపరేషన్ జరిగింది. కృత్రిమ కాలు అమర్చే అవకాశాలున్నాయి. ఆయన చేతికి కూడా శస్త్రచికిత్స జరగ్గా.. ఇప్పుడు దాని పరిస్థితి మెరుగుపడింది. దాడుల్లో ఖమేనీ ముఖం, పెదవులు కూడా తీవ్రంగా కాలిపోవడంతో.. ఆయన మాట్లాడటం కూడా కష్టంగా ఉంది. ఈ క్రమంలోనే ఆయనకు ప్లాస్టిక్ సర్జరీ చేసే అవకాశాలు ఉన్నాయి' అని కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఉద్రిక్తతల నేపథ్యంలో ఖమేనీని రహస్య ప్రాంతంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్టు కూడా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆయనకు ఏదైనా సమాచారం చేరవేసేందుకు.. చేతితో రాసిన ఉత్తరాలను మాత్రమే వాడుతున్నారని పేర్కొన్నాయి. ఆ ఉత్తరాలను ఖమేనీ ఉన్న రహస్య ప్రాంతానికి మోటారు సైకిళ్లపై చేరవేస్తున్నట్టు వెల్లడించాయి. ఆయన సమాధానాలు అలాగే తిరిగి వస్తున్నాయని పేర్కొన్నాయి. కాగా.. ఇజ్రాయెల్ నిఘాకు దొరకకుండా ఉండటం కోసం.. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు కూడా ఖమేనీని కలిసేందుకు వెళ్లడం లేదని తెలుస్తోంది.

**బోర్డు సభ్యుల సాయంతో నిర్ణయాలు..**

దేశాన్ని నడిపేందుకు మొజ్తాబా ఓ బోర్డును ఏర్పాటు చేసినట్టు ఇరాన్ మాజీ అధ్యక్షుడు అహ్మదీనెజాద్‌కు సన్నిహితుడైన రాజకీయవేత్త అబ్బుల్లా దవారీ పేర్కొన్నారు. ఈ బోర్డుకి ఖమేనీ డైరెక్టర్‌గా ఉండగా.. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ జనరల్స్ సభ్యులుగా వ్యవహరిస్తున్నట్టు వెల్లడించారు. వారి సలహాలు, మార్గదర్శకాలపైనే ఖమేనీ ఎక్కువగా ఆధారపడుతున్నారని తెలిపారు. యుద్ధం, దౌత్య ప్రయత్నాలు, జాతీయ భద్రత విషయాల్లో వారు సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

## మూడేళ్లపాటు హెచ్1బి నిలిపివేత

**- పరిమితి పాతికవేలకు కుదింపు**




హెచ్-1బీ వీసాల జారీపై అమెరికాలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూడేళ్లపాటు హెచ్-1బీ వీసాల జారీని నిలిపివేయాలంటూ అమెరికా చట్టసభలో కాంగ్రెస్ సభ్యుడు ఎలిజ్రేన్ బుధవారం కొత్త ఇమిగ్రేషన్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది హెచ్-1బీ వీసా భవిష్యత్‌పై మరోసారి సందేహాలను లేవనెత్తింది. ఈ ప్రతిపాదనకు పలువురు హౌస్ రిపబ్లికన్ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ మూడేళ్ల నిషేధంవల్ల ఈ వ్యవస్థ పూర్తిగా పునర్ నిర్మాణమవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. అయితే కార్మికులు, విద్యార్థులు, ప్రతిభావంతులైన విదేశీయులపై ఆధారపడే కంపెనీలపై ఇది తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ కొత్త ప్రతిపాదన ప్రకారం ప్రస్తుతం ఉన్న హెచ్-1బీ వీసాల సంఖ్యను 65 వేలనుంచి 25 వేలకు తగ్గించడమే కాక, ప్రస్తుతమున్న పరిమితులను తొలగిస్తారు. లాటరీ విధానాన్ని వేతన ఆధారిత వ్యవస్థతో భర్తీ చేస్తారు. ఉద్యోగులు అవసరమైన కంపెనీలు తాము ఉద్యోగుల తొలగింపును చేపట్టలేదని, ఆ పోస్టుకు తగిన అర్హత కలిగిన అమెరికన్లు లభించ లేదని నిర్ధారించాలి. హెచ్-1బీకి కనీసం 200000 డాలర్ల వార్షిక వేతనం నిర్ణయించాలి.

## మదురో నిర్బంధంపై బెట్టింగ్

**అమెరికన్ సైనికుడి అరెస్ట్**




వెనెజువెలా నేత నికోలస్ మదురో నిర్బంధంపై పందెంవేసి రూ.3 కోట్లకు పైగా గెలుచుకున్నాడో అమెరికా సైనికుడు. అయితే, ఈ నిర్బంధం సమాచారాన్ని అతడు తన స్వలాభం కోసం వినియోగించుకోవడం గమనార్హం. తాజాగా ఆ సైనికుడి నిర్వాకం బయటపడటంతో అమెరికా పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఈ ఏడాది జనవరిలో వెనెజువెలాపై మెరుపుదాడులు చేసిన అమెరికా సైన్యం.. ఆ దేశాధ్యక్షుడిగా ఉన్న నికోలస్ మదురోను నిర్బంధించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం 'ఆపరేషన్ ఆబ్సల్యూట్ రిజాల్వ్' పేరుతో డిసెంబరు నుంచే అగ్రరాజ్యం అత్యంత రహస్యంగా ప్రణాళిక రూపొందించింది. ఈ ఆపరేషన్‌లో గ్యానన్ కెన్ వాన్ డైక్ అనే సైనికుడు కూడా పాల్గొన్నాడు. దీంతో మదురో నిర్బంధానికి సంబంధించిన కీలక సమాచారాన్ని ముందే తెలుసుకొన్న డైక్.. దాని సాయంతో ప్రిడిక్షన్ మార్కెట్‌లో బెట్టింగులకు పాల్పడ్డాడు. పాలీమార్కెట్ అనే సైట్లో మదురో నిర్బంధంపై పందెం కాశాడు. ఇందులో అతడు 4 లక్షల డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.3కోట్లకు పైమాటే) గెలుపొందాడు. తర్వాత ఆ నిధులను క్రిప్టో కరెన్సీ ద్వారా మళ్లించాడు. ఈ విషయం అధికారులకు తెలియడంతో విచారణ జరిపి అతనిపై పలు నేరాలు మోపారు.



## ఇరాన్ బహిష్కృత యువరాజుపై ద్రావణంతో ఆగంతకుడి దాడి

**- పోలీసుల అదుపులో నిందితుడు**

ఇరాన్ బహిష్కృత యువరాజు (క్రౌన్ ప్రిన్స్) రెజా పహ్లవీపై జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఓ వ్యక్తి ఎరుపు రంగు ద్రావణం చల్లడం కలకలం సృష్టించింది. దాదాపు 50 ఏళ్లుగా స్వదేశం వెలుపలే నివసిస్తున్న పహ్లవీ.. బెర్లిన్‌లోని ఫెడరల్ న్యూస్ కాన్ఫరెన్స్ భవనంలో గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని విమర్శించారు. టెహ్రాన్ ప్రభుత్వ ప్రవర్తన మారుతుందన్న భ్రమతో కాల్పుల విరమణను పొడిగించినట్టు కనిపిస్తోందని, అది సాధ్యమయ్యే పనికాదని పేర్కొన్నారు. అనంతరం ఆయన భవనం వెలుపలకు రాగానే.. ఓ వ్యక్తి ఎరుపు రంగు ద్రావణాన్ని చల్లాడు. అది పహ్లవీ కోటు, మెడభాగంపై పడింది. ఈ ఘటనలో ఆయనకేమీ గాయాలు కాలేదు. ద్రావణం చల్లిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అది టమాటా రసం అయ్యుంటుందని భావిస్తున్నారు. పహ్లవీ వయసు 65 ఏళ్లు. ఇరాన్ మాజీ షా అయిన మహమ్మద్ రెజా పహ్లవీ కుమారుడీయన. 1979 నాటి ఇస్లామిక్ విప్లవంతో ఇరాన్ మహమ్మద్ రెజా పహ్లవీ పదవీచ్యుతుడయ్యారు. తర్వాత ఆయన కుమారుడు పహ్లవీ దేశ బహిష్కారానికి గురయ్యారు. ఇరాన్‌లో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలని పహ్లవీ ప్రయత్నిస్తున్నారు. ఆ దేశంపై అమెరికా-ఇజ్రాయెల్ మిలిటరీ చర్యను సమర్థిస్తున్నారు. పహ్లవీపై ఎరుపు ద్రావణంతో జరిగిన దాడిని నిరసిస్తూ.. ఆయన మద్దతుదారులు వందలమంది జర్మనీ పార్లమెంటు భవనం సమీపంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.

## 'నాలుగు నెలల్లో ఒక్కరికే

**ట్రంప్ గోల్డ్ కార్డ్'**




*అమెరికా పౌరసత్వం కావాలని కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతేడాది 'గోల్డ్ కార్డు' స్కీమ్‌ను ప్రకటించారు. గతేడాది డిసెంబర్‌లోనే దీనిపై ప్రకటన చేయగా.. ఇప్పటివరకు ఒక్కరికి మాత్రమే గోల్డ్ కార్డ్ వీసాకు ఆమోదం లభించింది. ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ప్రకటించారు. ఈ స్కీమ్ ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే 1.3 బిలియన్ డాలర్ల విలువైన వాటిని విక్రయించినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఒక్కరికి మాత్రమే ఆమోదం లభించినప్పటికీ.. వందలాది మంది ఈ వీసా కోసం వరుస కట్టారని, వారి దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. గతేడాది వాణిజ్య మంత్రి మాట్లాడుతూ.. ఈ గోల్డ్‌కార్డ్ వల్ల ఒక ట్రిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుందని అంచనా వేశారు. అది బడ్జెట్‌ను సమతుల్యం చేస్తుందన్నారు. 1990ల్లో విదేశీ పెట్టుబడుల కోసం ఈబీ-5 ప్రోగ్రామును తీసుకొచ్చారు. అయితే, ఈ విధానంలో జరుగుతున్న మోసాలు, అక్రమాలను అరికట్టే లక్ష్యంతో గోల్డ్ కార్డు ప్రకటించినట్టు గతంలో ట్రంప్ చెప్పారు.*

# చితక్కొట్టిన కోహ్లీ, పడిక్కల్

## తిరుగులేని 'రాయల్ ఛాలెంజెర్స్' - గుజరాత్‌కు తప్పని ఓటమి




చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమకు తిరుగులేదని నిరూపించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 209 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ ఉఫ్‌మనిపించింది. పవర్ ప్లేలోనే గుజరాత్ బౌలర్లకు దడ పుట్టించిన విరాట్ కోహ్లీ(81), దేవ్‌దత్ పడిక్కల్ (55) అర్ధ శతకాలతో విజయానికి బాటలు వేయగా.. ఆఖర్లో రషీద్ ఖాన్(2-49) విజృంభణతో గుజరాత్ పోటీలోకి వచ్చింది. కానీ కృనాల్ పాండ్యా (23 నాటౌట్) మెరుపులతో గుజరాత్‌కు ఓటమి తప్పలేదు. ఐదో విజయంతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

భారీ ఛేదనలో సిరాజ్ ఆదిలోనే ఆర్సీబీకి షాకిచ్చాడు. విరాట్ కోహ్లీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను సుందర్ నేలపాలు చేశాడు. అయినా షారుక్ ఖాన్ క్యాచ్‌తో 24 పరుగులకే ఆర్సీబీ తొలి వికెట్ పడింది. జాకబ్ బెథెల్ (14) సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. బెథెల్ వికెట్ పడినా దేవ్‌దత్ పడిక్కల్, విరాట్ కోహ్లీ దూకుడుగా ఆడి పవర్ ప్లేలో 50 స్కోర్ దాటించారు. ఇద్దరూ అర్ధ శతకాలతో ఆర్సీబీ విజయానికి బాటలు వేశారు. వీరిద్దరి జోరు చూస్తే అజేయంగా గెలిపిస్తారనిపించింది. కానీ రషీద్ ఖాన్ 13వ ఓవర్లో పడిక్కల్ ఔటవ్వగా.. హోల్డర్ బౌలింగ్‌లో వరసగా రెండు సిక్సర్లతో బెంగళూరు స్కోర్ 150 దాటించిన కోహ్లీ ఆ తర్వాత బంతికే వెనుదిరిగాడు.

రషీద్ తన తర్వాతి ఓవర్లో జితేశ్ శర్మ(10)ను ఔట్ చేయగా.. డేంజరస్ రజత్ పాటిదార్(8)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. అంతే.. అప్పటిదాకా ఆర్సీబీ గెలుపు ఖాయమైన మ్యాచ్‌లో ఉత్కంఠ మొదలైంది. అయినా టిమ్ డేవిడ్ (10 నాటౌట్) క్రీజులో ఉండడంతో ఆర్సీబీ అభిమానులు నిశ్చింతగా ఉన్నారు. రబడ ఓవర్లో డేవిడ్ సిక్సర్ కొట్టగా.. మానవ్ బౌలింగ్‌లో కృనాల్ పాండ్యా (23 నాటౌట్) రెండు ఫోర్లు, సిక్సర్‌తో చెలరేగాడు. 19వ ఓవర్లో పాండ్యా ఫోర్, సింగిల్ తీయగా ఐదు వికెట్ల తేడాతో గుజరాత్‌పై ఆర్సీబీ జయభేరి మోగించింది.

# తండ్రికి బర్త్‌డే విషెస్

## - కేక్ రుచి చూడని అర్జున్ టెండూల్కర్



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇవాళ 53వ ఏడాదిలోకి అడుగుపెట్టారు. ఆయనకు ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులు, ప్రముఖులు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. ముంబయిలోని సచిన్ నివాసం వద్ద జరిగిన వేడుకలకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారి సమక్షంలో సచిన్ కేక్ కట్ చేశారు. అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ సరదాగా గడిపారు. సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ కూడా బర్త్ డే విషెస్ చెప్పాడు. ప్రస్తుతం అర్జున్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఉన్నాడు. ఆన్‌లైన్‌లోనే తండ్రికి శుభాకాంక్షలు చెప్పిన అర్జున్ కేక్ మాత్రం తినలేదు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతనలా తినకపోవడానికి ఓ కారణముంది. అర్జున్ ప్రస్తుతం 'ఆఫ్ షుగర్ డైట్'లో ఉన్నాడు. దీంతో కేక్ రుచి చూడలేదు.

**స్పోర్ట్స్ ఐకాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు**

"మా స్పోర్ట్స్ ఐకాన్ సచిన్ టెండూల్కర్‌కు బర్త్ డే విషెస్. ప్రపంచ క్రికెట్‌కు మీరు అందించిన భాగస్వామ్యం అద్భుతం. ఎన్నో తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. మీ అద్భుత ఆటను చూడటం మా అదృష్టం. మీ సానుభూతి క్యారెక్టర్, మానవత్వం అనిర్వచనీయం. సమాజంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందనడంలో సందేహం లేదు" అని ఐసీసీ చైర్మన్ జై షా పోస్ట్ చేశారు.

"అంతర్జాతీయంగా 664 మ్యాచ్‌లు. మొత్తం 34,357 పరుగులు. వంద సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్. ఐసీసీ వన్డే ప్రపంచ కప్ విజేత జట్టులో సభ్యుడు. లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు" – బీసీసీఐ

# బుమ్రా సేవలు తప్పనిసరి

## రెడ్‌బాల్ క్రికెట్‌పై బీసీసీఐ ఫోకస్!




*టీమ్ ఇండియా ప్రీమియర్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ప్రస్తుత సైకిల్‌లో మిగిలి ఉన్న అన్ని కీలక టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ బుమ్రా ఆడాలని బోర్డు కోరుతోంది.రాబోయే ముఖ్యమైన సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని టీమ్ ఇండియా ఆటగాళ్లంతా వైట్ బాల్ క్రికెట్ నుంచి తిరిగి రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి సారించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఇది తదుపరి ప్రధాన లక్ష్యంగా మారింది.*

*డబ్ల్యూటీసీ ఫైనలే లక్ష్యం: పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతూ ఫైనల్‌కు చేరడమే లక్ష్యంగా భారత జట్టు ప్రణాళికలు రచిస్తోంది.*

*బుమ్రా ప్రాధాన్యత: బుమ్రా వంటి కీలక బౌలర్ అందుబాటులో ఉంటేనే విదేశీ పర్యటనల్లో... ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి జట్లతో తలపడేటప్పుడు భారత్‌కు విజయవకాశాలు ఎక్కువగా ఉంటాయని బోర్డు భావిస్తోంది.*

*గంభీర్ నిర్ణయం: వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పేరుతో బుమ్రాకు తరచూ విశ్రాంతి ఇస్తున్నప్పటికీ టెస్ట్ క్రికెట్ ప్రాధాన్యత దృష్ట్యా అతడిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని గంభీర్ అండ్ కో నిర్ణయించింది.*

*భవిష్యత్తు ప్రణాళిక: రాబోయే 9 టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ బుమ్రా ఆడాలని బోర్డు కోరుతోంది. దీనికోసం అవసరమైతే కొన్ని వన్డే సిరీస్‌ల నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉంది. కోచ్ గౌతమ్ గంభీర్ ప్రధానంగా టెస్ట్ ఫార్మాట్‌లో జట్టును మళ్లీ గాడిలో పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు క్రికెట్ వర్గాలు అంటున్నాయి.*

*కేవలం బౌలింగ్ విభాగమే కాకుండా బ్యాటర్లు కూడా సుదీర్ఘ ఫార్మాట్‌కు అలవాటు పడేలా దేశవాళీ క్రికెట్ లేదా ప్రత్యేక క్యాంప్‌ల ద్వారా సన్నద్ధం కావాలని సూచనలు వెలువడ్డాయి. స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే 5 టెస్టుల సిరీస్ టీమ్ ఇండియా భవిష్యత్తును నిర్ణయించనుంది.*

# కళ్లు చెదిరేలా...

## ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ టికెట్ ధర రూ.21 కోట్లు!

న్యూజెర్సీ: ఫుట్‌బాల్ ప్రేమికులకు ప్రపంచకప్ అంటే పూనకం. వచ్చే ఏడాది అమెరికా, కెనడా, మెక్సికో దేశాల్లో జరగనున్న ఫిఫా వరల్డ్ కప్ కోసం అప్పుడే టికెట్ల వేట మొదలైంది. అయితే ఫైనల్ మ్యాచ్ టికెట్ల ధరలు వింటే సామాన్యులే కాదు కోటీశ్వరులు కూడా షాక్ అవ్వాల్సిందే.

రీసేల్ మార్కెట్‌లో ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించిన నాలుగు ప్రత్యేక సీట్ల ధర ఒక్కొక్కటి 2.3 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 21 కోట్లు)గా నిర్ణయించారు.

క్రేజీ సీట్లు: జూలై 19న న్యూజెర్సీలో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో.. గోల్ పోస్ట్ వెనుక ఉండే లోయర్ డెక్ (బ్లాక్-124) సీట్లకు ఇంత డిమాండ్ నెలకొంది.

భారీ డిమాండ్: ఈ మెగా టోర్నీ చూడ్డానికి ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 50 కోట్లకు పైగా అభ్యర్థనలు వచ్చాయని ఫిఫా ప్రకటించింది. కాగా ప్రపంచకప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఫిఫాలోని 211 సభ్య దేశాల్లో క్రీడాభివృద్ధికి పెట్టుబడిగా పెడతామని నిర్వాహకులు తెలిపారు.

టోర్నీ షెడ్యూల్: ఫిఫా ప్రపంచ కప్ జూన్ 11న మొదలై జూలై 19 వరకు మొత్తం 39 రోజులు జరుగుతుంది. గతంలో 32 దేశాలు పాల్గొనగా ఈసారి 48 దేశాలు పోటీ పడబోతున్నాయి. కెనడా, మెక్సికో, యూఎస్ఏలలోని 16




వేదికల్లో మొత్తం 104 మ్యాచ్‌లు నిర్వహిస్తారు.

సాధారణ టికెట్ ధరలు: ఫైనల్ మ్యాచ్ క్రేజ్ దృష్ట్యా టాప్ కేటగిరీ టికెట్ల ధరలను కూడా భారీగా పెంచారు. ఒక్కో టాప్ కేటగిరీ టికెట్ ధర సుమారు 10,990 డాలర్లు (సుమారు రూ. 10.19 లక్షలు)గా ఉంది.

# అహాన్ని హోటల్ గదిలోనే వదిలేస్తా

**రవీంద్ర జడేజా**

దిల్లీ: ఈ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్న ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు కొన్నిసార్లు పూర్తి కోటా ఓవర్లు పూర్తి చేసే అవకాశం రావట్లేదు. అతడు అందుకు అసంతృప్తి చెందట్లేదు. "నేను అహాన్ని హోటల్ గదిలోనే వదిలిపెట్టి మైదానంలోకి వస్తా. జట్టు కోరుకున్న పాత్రను పోషించడం గురించి ఆలోచిస్తా" అని జడేజా అన్నాడు. ఇటీవల లక్నోపై రాజస్థాన్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. 29 బంతుల్లో అజేయంగా 43 పరుగులు చేసిన అతడు.. ఆ తర్వాత 29 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. అతడికే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. తాను ఆఖరి వరకు బ్యాటింగ్ చేయాలనుకున్నానని, 17 లేదా 18వ ఓవర్లో పేలవ షాట్ ఆడి తాను ఔటై ఉంటే రాజస్థాన్ 159 పరుగులకు చేరుకోగలిగేది కాదని... 20-25 పరుగులు తక్కువ చేసేదని జడేజా అన్నాడు.



చైతన్య రథం
సినిమా
శనివారం 25 ఏప్రిల్ 2026 X

## మోహన్‌లాల్ సినిమాపై
# రూ.100 కోట్లు?



సస్పెన్స్ థ్రిల్లర్స్ అంటే ఇష్టపడే ప్రేక్షకులకు 'దృశ్యం' ఫ్రాంచైజీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జార్జ్‌కుట్టి పాత్రలో మోహన్‌లాల్ చేసిన మ్యాజిక్ అంతా ఇంతా కాదు. ఇప్పుడు ఈ సూపర్ హిట్ సిరీస్‌లో ముచ్చటగా మూడోభాగం రాబోతోంది. 'దృశ్యం-3'కి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరి పోయే అప్‌డేట్ ఇచ్చారు. చాలా రోజులుగా ఈ ప్రాజెక్ట్‌గురించి రకరకాల వార్తలు వస్తుండగా, ఎట్టకేలకు అధికారిక ప్రకటనతో ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో దానికి జరిగిన బిజినెస్ డీల్ చూస్తేనే మనకు అర్థమవుతోంది. మలయాళ సినిమా మార్కెట్ స్థాయిని అమాంతం పెంచుతూ, ఈ చిత్రం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ ఏకంగా రూ.100కోట్ల పెట్టుబడి పెడుతోంది. పనోరమా స్టూడియోస్ ద్వారా ఆశీర్వాద్ సినిమాస్‌లో ఈ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నారు. ఒక మలయాళ సినిమాకు ఈ స్థాయిలో బడ్జెట్ కేటాయించడం, విడుదలకు ముందే ఇంత పెద్ద మొత్తంలో డీల్ క్లోజ్ కావడం ఇండస్ట్రీ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.దర్శకుడు జీతూ జోసెఫ్ మరోసారి తన మార్క్ స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే మొదటి రెండు భాగాలు దేశవ్యాప్తంగా పలు భాషల్లో రీమేక్ అయ్యి బ్లాక్ బస్టర్స్‌గా నిలిచాయి. దాంతో ఈ మూడో భాగంపై మలయాళంలోనేకాకుండా పాన్ ఇండియాస్థాయిలో విపరీతమైన క్యూరియాసిటీ నెలకొంది. అన్ని కార్యక్రమాలు పక్కాగా ప్లాన్ చేసి మే 21న సినిమాను థియేటర్ల లోకి తీసుకురానున్నారు. అసలు ఈసారి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి జార్జ్‌కుట్టి ఎలాంటి మైండ్ గేమ్ ఆడుతాడన్నది బిగ్ స్క్రీన్‌పైనే చూడాలి.

## మళ్లీ వెనక్కెళ్లిన లెనిన్?

అక్కినేని అభిమానులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న కొత్త చిత్రాల్లో అఖిల్ అక్కినేని హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న గ్రామీణ నేపథ్య మాస్ చిత్రం 'లెనిన్' ఒకటి. ఎపుడో షూట్ మొదలు పెట్టుకున్న ఈ సినిమా పలు వాయిదాలు పడుతూ వస్తుంది. రీసెంట్‌గానే మే 1 నుంచి జూన్‌కి వాయిదా అని కన్ఫర్మ్ చేశారు. కానీ ఇప్పుడు జూన్‌నుంచి కూడా సినిమా మళ్లీ వెనక్కి వెళుతున్నట్టు గట్టి బజ్ వినిపిస్తుంది. ఇక కొత్త డేట్, రిలీజ్ ప్లాన్స్ ఏంటి? అనేవి చూస్తే ఈసారి సినిమా జూన్ నుంచి జూలై లేదా ఆగస్ట్ విడుదలకి చూస్తున్నట్టు తెలుస్తుంది. ఓ ఇంకో నెల లేదా నెలన్నర గ్యాప్ సినిమా తీసుకోనుందని చెప్పాలి. ఇక దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా బయటకి రావాల్సి ఉంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.






# ఓటీటీకి కేరళ స్టోరీ-2 రెడీ

బాలీవుడ్‌నుంచి కొన్నాళ్ల కితం వచ్చిన కాంట్రవర్సియల్ హిట్ చిత్రాల్లో ది కేరళ స్టోరీ ఒకటి. ఆదా శర్మ, సిద్ది ఇద్నాని ప్రధాన పాత్రల్లో దర్శకుడు సుదీప్తో సేన్ తెరకెక్కించిన ఈ సినిమా సంచలనం సెట్ చేసింది. అయితే దీనికి కొనసాగింపుగా వచ్చిన పార్ట్-2 దాని రేంజ్‌లో వసూళ్లు రాబట్టలేదు కానీ దీనికి కూడా మంచి రీచ్ అందుకుంది. ఇక ఈ సినిమాని కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా ఈ చిత్రం ఎట్టకేలకి ఓటిటి రిలీజ్‌కి సిద్ధమైంది. ఈ సినిమాని కూడా పార్ట్-1 సొంతం చేసుకున్న జీ-5 సొంతం చేసుకుంది. ఇక ఇందులో మే 8నుంచి స్ట్రీమింగ్‌కి రానున్నట్టు కన్ఫర్మ్ చేశారు. ఒరిజినల్ హిందీ వెర్షన్‌తో పాటుగా డబ్బింగ్ తెలుగు ఇతర దక్షిణాది భాషల్లో సినిమా విడుదల కానుంది. లవ్ జిహాద్ నేపథ్యంలో పలు నిజ జీవిత సంఘటనలు ఆధారంగా తెరకెక్కించిన సినిమాలో అదితి భార్య, ఉల్కా గుప్తా అలాగే ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించారు.

# ఎక్కడా తగ్గట్లేదు!



షారుక్ ఖాన్- సిద్ధార్థ్ ఆనంద్ కాంబోలో రూపొందుతున్న మూవీ 'కింగ్'. ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా జరుగుతోన్న షూటింగ్ షెడ్యూల్‌లో ఆమెపై యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. రెండోసారి తల్లి కానున్నట్టు దీపిక ఇటీవల ప్రకటించారు. దీంతో ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను తగ్గిస్తారని అంతా అనుకున్నారు. దానికి భిన్నంగా ఏప్రిల్ 21, 22 తేదీల్లో దీపిక భారీ యాక్షన్ సీన్స్ చేశారట. ప్రత్యేకంగా వేసిన సెట్లో ఈ పోరాట సన్నివేశాలు రూపొందించినట్టు సమాచారం. త్వరలోనే 8మందితో కూడిన ఫైట్ సన్నివేశాన్ని కూడా సిద్ధార్థ్ ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఇసుకలో ఈ ఫైట్ తీయనున్నారట. షారుక్, దీపిక ఇద్దరూ కలిసి ఈ ఫైట్ చేయనున్నట్టు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మరోవైపు ఈ సినిమా విడుదలను డిసెంబర్ 24కే ఖరారు చేస్తూ టీమ్ తాజాగా కొత్త వీడియోను పంచుకుంది. దీంతో అనుకున్న సమయానికి సినిమా వస్తుందా? రాదా? అనే వార్తలకు చెక్ పడింది. క్రిస్మస్‌కు కింగ్ సందడి షురూ అంటూ అభిమానులు ఆ వీడియోను పంచుకుంటున్నారు.


# బిష్ణోయ్ డాక్యుమెంటరీపై బ్యాన్



ఇండియా మోస్ట్‌వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జీవితం ఆధారంగా రూపొందిన 'లారెన్స్ ఆఫ్ పంజాబ్' డాక్యుమెంటరీ సిరీస్ విడుదలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ సిరీస్‌ను స్ట్రీమింగ్ చేయవద్దని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ-5ని ఆదేశించింది.

వ్యవస్థీకృత నేరాలను గ్లామరైజ్ చేసేలా ఉన్న ఈ కంటెంట్ యువతపై ప్రతికూల ప్రభావం చూపు తుందని, ముఖ్యంగా సిద్ధూ మూసేవాలా హత్యవంటి సున్నితమైన అంశాలు పంజాబ్‌లో అశాంతికి దారితీస్తాయని పోలీసులు మరియు రాజకీయవర్గాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ సిరీస్‌ను నిషేధించాలని కోరుతూ పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ రాజా వారింగ్ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఐటీ చట్టం సెక్షన్ 69ఏ(1) కింద దీనిని నిలిపివేయాలని సైబర్ క్రైమ్ విభాగం కోరింది. ఏప్రిల్ 27న విడుదల కావా ల్సిన ఈ డాక్యుమెంటరీ హింసను ప్రేరే పించేలా ఉందని కేంద్రం అభిప్రాయపడింది. మరోవైపు, తమ అనుమతి లేకుండా ఈ సిరీస్ నిర్మించారని లారెన్స్ బిష్ణోయ్ కుటుంబీకులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ట్రైలర్‌ను తొలగించడంతోపాటు సిరీస్ విడుదలను నిలిపి వేయాలని ప్రభుత్వం జీ-5కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## 'పెద్ది'.. కొత్త రిలీజ్ డేట్?



రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సినిమా "పెద్ది". దర్శకుడు బుచ్చిబాబు సానా. ఈ సినిమా ఒక మల్టీ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతుంది. షూటింగ్ దాదాపు పూర్తి కావచ్చింది. ఒక్క పాట వినా మిగతా సినిమా అంతా పూర్తైనట్టు మేకర్స్ తెలిపారు. ఈ సాంగ్ చిత్రీకరణ కూడా కొనసాగుతుండగా సినిమా విడుదల విషయంలో కూడా మేకర్స్ జూన్ అని ఖరారుచేశారు.కానీ జూన్‌లో ఏ డేట్ అనేది ఇప్పుడు లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. ఇప్పటికి ఇంకా పూర్తి కావాల్సి ఉన్న పనులరీత్యా పెద్ది జూన్ 4న వచ్చే సమస్య లేదట. సో దీంతో పెద్ది జూన్ 25నుంచి థియేటర్స్‌లో సందడి చేస్తుందని తెలుస్తుంది. అలానే 24 రాత్రినుంచే ప్రీమియర్స్ కూడా పడే అవకాశం ఉందట. సో పెద్ది విడుదలఅప్పటికే అనుకోవచ్చు.అలానే ఈ డేట్‌పై మేకర్స్ అధికారిక క్లారిటీ కూడా త్వరలోనే ప్రకటించనున్నారట.

## అలాంటి పాత్రలంటే ఇష్టం



ఇండియన్ సినిమా నుంచి రానున్న భారీ సినిమాల్లో పాన్ వరల్డ్‌గా ప్రెజెంట్ చేస్తున్న ప్రాజెక్టు "రామాయణ". రణబీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా, రావణ పాత్రలో కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో యష్ నటించడమే కాకుండా నిర్మాతగానూ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రామాయణ సినిమాకి తాను రావణ్ పాత్రలోనే ఎందుకు నటించారనే ప్రశ్నకి ఆసక్తికర సమాధానమివ్వడం వైరల్‌గా మారింది. ఇలాంటి భారీ సినిమాల్లో ఇండియన్ సినిమా ప్రతీ ముఖ్య నటుడూ నటించాల్సిన ఆవశ్యకత ఉంటుందని, అలానే తనవంతుగా ఈ సినిమాలో భాగమైనట్టు తెలిపారు. అంతే కాకుండా తనకి ఈతరహా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు డార్క్ రోల్స్, ఎక్కువ సంక్లిష్టతతో కూడిన పాత్రలు పర్సనల్‌గా ఇష్టమని, అందుకే రామాయణలో రావణుని పాత్ర చేస్తున్నట్టు అసలు విషయం రివీల్‌చేశారు. దీంతో ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి.